VISALANDHRA VIJAYAWADA PHONE No 376

701629

6 పేజీలు 7 నయాపైసలు రిజిష్టర్డు నెం M.208

విశాలాంధ్ర

విజయవాడ] 22-1-1964 • బుధవారం [సంపుటి 13 సంచిక 295

'విశాలాంధ్ర'
చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	28 00	30 00
ఆరు మాసాలు	14 00	15 00
మూడు మాసాలు	7 00	7 75
ఒక మాసం	2 40	2 60

మా స్టాకిస్టుబుగా వుండుట మీ కిష్టమేనా ?

సంప్రతింపులకై ఢాకా వెళ్లేందుకు హోం మంత్రి నందా సంసిద్ధత

కాని ఇంతవరకు రాష్ట్రపతి, నందాగారల లేఖలకు పాకిస్తాన్ నుండి సమాధానంరాని పరిస్థితి

పశ్చిమ బెంగాల్లో ప్రశాంతంగా వున్నట్లు శ్రీ పి. సి. సేన్ ప్రకటన

న్యూఢిల్లీ జనవరి 20

కానుసూచించినట్లు సంప్రతింపులకుతూర్పుపాకిస్తాన్ అధికారులు అంగీకరించినట్లయితే ఇప్పటికైనా తాను ఢాకా వెళ్ళేందుకు సిద్ధంగా వున్నానని హోం మంత్రి శ్రీ నందా నే డిక్కడ పత్రికావిలేకరులతో అన్నారు ఢాకా వెళ్లేందుకు తయారుగా వుండేందుకై శ్రీ నందా తన కార్యక్రమాలను అన్నింటినీ రద్దుచేసుకొని పాకిస్తాన్ నుండి సమాధానంకోసం వేచి వున్నారు.

ఉభయదేశాల్లో మత సామరస్యం కోసం సంయుక్త ప్రకటన చేద్దామని రాష్ట్రపతి రాధాకృష్ణ పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌కు చేసిన మాటనకు యింతవరకూ అయనవద్దనుండి జవాబురాలేదని తెలియవస్తోంది.

ఉభయదేశాల్లో మత సామరస్యాన్ని నెలకొల్పడానికి తూర్పుపాకిస్తాన్ గవర్నరుతోనూ, ఇతర అధికారులతోనూ సంప్రతింపులు జరిపేందుకు తాను ఢాకాకు వెళ్ళబోతున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ పి.సి. సేన్‌తో తెలనిరాగలనని దేశ వ్యవహారాలమంత్రి శ్రీ నందా వ్రాసిన లేఖకు కూడా పాకిస్తాన్‌నుండి సమాధానంలేదు.

తూర్పు పాకిస్తాన్‌లోనూ, పశ్చిమ బెంగాల్‌లోనూ ఇటీవల జరిగిన అల్లర్ల దృష్ట్యా శ్రీ నందా ఉభయుల మధ్య సంప్రతింపులు జరగాలని సూచన చేశారు.

తూర్పు పాకిస్తాన్‌లోని పరిస్థితులు స్వయంగా చూడటానికి పాకిస్తాన్ నుండి తనకు ఆహ్వానం రాలేదని కలకత్తానుండి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ తెలుపుతున్నారు.

పశ్చిమబెంగాల్‌లో పరిస్థితులు ప్రశాంతంగా వున్నాయనీ, నగరంలో గాని, జిల్లాల్లోగాని గత మూడు రోజులుగా ఏలాంటి ఘటనలు జరగలేదని ఆయన తెలిపారు.

కొన్ని జిల్లాల్లో జరిగిన అల్లర్ల వందరృంలో 138 మంది ప్రాణాలను కోల్పోయారనీ, అందులో 12 మంది పోలీసు కాల్పుల వలన చనిపోయారని శ్రీ సేన్ చెప్పారు.

పోలీసులు మొత్తం రాష్ట్రంలో 9272 మందిని అరెస్టుచేశారు. అందులో 4499 మంది బచ్చితమైన ఆరోపణలపైనూ, 3837 మందిని ముందుజాగ్రత్త కోసమూ, 1136మందినికర్ఫ్యూ ఉత్తర్వులను ధిక్కరించినందుకు అరెస్టు చేశారని అయన వివరించారు.

పోలీసులు లూటీ చేయబడిన 40 వేల రూపాయల విలువగలిగిన ఆస్తిని నేడుస్వాధీనం చేసుకొన్నారు. 20 మందికి పైగా అరెస్టు చేశారు.

తూర్పు పాకిస్తాన్‌నుండి 1580 హిందువులు భారత దేశంలోకి జనవరి 4. జనవరి [illegible] ప్రవేశపెట్టారని తెలియజేశారు. ఇదే కాలంలో 37 హిందూ కుటుంబాలకు చెందిన 182 మంది కూడా తగిన అనుమతి పత్రాలు లేకుండా తూర్పు పాకిస్తాన్‌నుండి వచ్చారని ముఖ్యమంత్రి వివరించారు.

ఇండిపెండెంట్, ప్రజాతంత్రపార్టీల విలీనం

పంజాబ్ శాసనసభలో

చండీఘర్, జనవరి 20

పంజాబ్ శాసనసభలో దేవీలాల్ నాయకత్వానఉన్న ప్రోగ్రెసివ్ ఇండిపెండెంట్ గ్రూపు శాసన సభ్యులు 11 మంది, కాంగ్రెసు తిరుగుబాటుదారులకు చెందిన 14మంది శాసనసభ్యులు గల ప్రజాతంత్ర పార్టీలో విలీనమైనారు. వీరు ఉభయులూ కలిసి, శాసనసభలో ఒకే నాయకత్వం క్రింద, ఒక పార్టీగా వ్యవహరిస్తారు. ఈ కొత్తపార్టీ ప్రజాతంత్రపార్టీ అని వ్యవహరించబడుతుంది.

ఢిల్లీలో ఈమధ్య జరిగిన ఈఇరువయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రజాతంత్ర పార్టీ నాయకుడు హర్ద్వారీలాల్ నేడిక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

వచ్చే బడ్జెట్ సమావేశం ప్రారంభించేలోపల ఈ కొత్తపార్టీకి నాయకుని ఎన్నిక జరుగుతుందని అయన చెప్పారు. రాష్ట్రంలోని అవినీతి ఎరిపాలవకు వ్యతిరేకంగా పోరాడడానికి, తమపార్టీ కమ్యూనిస్టుపార్టీతోసహా, అన్ని ప్రతిపక్ష పార్టీలతోనూ చేతులుకలుపుతుందని అయన అన్నారు.

రిపబ్లిక్ డే ఉత్సవాల్లో ప్రధాని నెహ్రూ పాల్గొనే విషయమై వైద్యుల సలహాపై నిర్ణయం

న్యూఢిల్లీ జనవరి 20

ప్రధాని నెహ్రూ రిపబ్లిక్ డే ఉత్సవాల్లో పాల్గొనే విషయం వైద్యుల సలహాపై ఆధారపడి ఉంటుందని కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ జి. ఎల్. నందా తెలియజేశారు.

శ్రీ నందా నేడు ప్రధానిని కలుసుకొని కాశ్మీరు నాయకులతో తాను జరిపిన సంప్రతింపుల వివరాలను తెలియజేశారు.

ప్రధాని నెహ్రూ చాలా ఉల్లాసంగా ఉన్నారనికూడా శ్రీ నందా తెలియజేశారు.

శ్రీ దాసప్ప నేడు ప్రధానిని కలుసుకుంటారు.

శ్రీశైలం ప్రాజెక్టుకు సాంకేతిక అనుమతి మంజూరు: ఢిల్లీనుండి తిరిగివచ్చిన ఎ. సి. సుబ్బారెడ్డి వెల్లడి

(విశాలాంధ్ర విశేషము)

హైదరాబాద్, జనవరి 21

శ్రీశైలం ప్రాజెక్టుకు సాంకేతిక అనుమతి యివ్వబడిందని నేడు ఢిల్లీనుండి తిరిగి వచ్చిన పి. దబ్ల్యు. శాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నే డిక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

వరదల నివారణకు సంబంధించిన ఇరిగేషన్ మంత్రుల సమావేశంలో పాల్గొనడానికి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఢిల్లీకి వెళ్లారు.

ఈ పారిశేకర అనుమతిని ఇరిగేషన్ మంత్రులు సిఫార్సుచేశారని అయన చెప్పారు. లాంఛనప్రాయంగా ఈ విషయమై మనకు వర్తమానం త్వరలోనే అందగల దన్నారు.

కృష్ణా-గోదావరి నదీ జలాల వంపిణీ సమస్యను పరిష్కరించేందుకు త్వరలోనే ఆంధ్ర, మైసూరు, మహారాష్ట్ర ముఖ్యమంత్రులు సమావేశం కాగలరని కూడా శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

కొయినా పెద్దుక్ ప్రాజెక్టు కోసం కృష్ణా నదీజలాలను మళ్లించాలని మహారాష్ట్ర ప్రభుత్వం వొత్తిడి చేయడనే ప్రాతిపదికపైననే ముఖ్యమంత్రుల చర్చలు జరుగుతాయన్నారు.

నాగార్జున సాగర్‌తో సహా దేశంలో వివిధ రాష్ట్రాల ప్రధాన ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వాల నుండి కేంద్ర ప్రభుత్వం తీసుకోగలదనే అభిప్రాయం తనకు చాలా హెచ్చుగా వుందనీ, అందుకు ప్లానింగు కమీషన్ ఆమోదించగలదని అయన తెలిపారు

సోవియట్ నిపుణులు తనను ఢిల్లీలో కలుసుకొని శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంపట్ల తమ ఆసక్తి వెల్లడించారనీ ప్రాజెక్టును నిర్మించడానికి వారు తమ సంసిద్ధతను వెల్లడించారన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణానికి విశేష హామీయాన్ని సంపాదించడానికి ఆంధ్ర ప్రభుత్వం ప్రయత్నించుతున్నదని మీరన ప్రాయంగా శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

వరదల నివారణ ఎత్తుకాలను గురించి అయన ప్రస్తావించి ఇప్పటివరకూ వరదల నివారణకు చేరన పనేమిటో తెలుసుకోవడానికి సమావేశంలో ఒక కమిటీని నియమించారని చెప్పారు. ఆ కమిటీ అన్ని రాష్ట్రాల్లో పర్యటించుతుంది. ఈ కమిటీలో ఆంధ్రా, అస్సామ్, బెంగాల్, పంజాబు, మహారాష్ట్ర, కేరళ ఇరిగేషన్‌మంత్రులు, ఇరిగేషన్, ప్లానింగ్‌కమిషన్, వ్యవసాయ డిప్యూటీమంత్రులకు చెందిన ఒక్కొక్క ఆఫీసరుపుంటారు.

ఈ కమిటీ తన నివేదికను ఒక ఏడాదిలో యిస్తుందన్నారు.

పదిలక్షల రూపాయల ఖర్చుకలోపుగా వున్న ప్రతిఒక్క వరదనివారణ పథకాన్ని ఆమోదించి, అమలు జరపడానికి ఇప్పుడు నిర్ణయించబడిందనీ, ఇంతకు ముందు కొన్నివేల రూపాయల ఖర్చుగల పథకమైనా కేంద్రం అనుమతి కావలసి వచ్చేదని అయన వివరించారు.

హైద్రాబాద్‌లో విద్యార్థుల పదర్శన

హైదరాబాద్, జనవరి 21

బదిలీచేస్తూ జారీ చేసిన ఉత్తరువులను ఉపసంహరించుకొని సీనియర్ లెక్చరర్స్‌ను తిరిగి కళాశాలలో చేర్చుకోవలసిందిగా పీటీ కాలేజీవిద్యార్థులు విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట నేడు ప్రదర్శన జరిపారు.

జకార్తాకు సోకర్నో రాక

జకార్తా, జనవరి 21

అమెరికా అటార్నీ జనరల్ రాబర్టు కెన్నెడీతో సంభాషణలు పూర్తిచేసుకొన్నపిమ్మట ఇండోనేషియా అధ్యక్షుడు సోకర్నో టోకియో నుండి నే డిక్కడకు వచ్చారు.

కలకత్తా సమీపంలో జరిగిన రెండు వేరువేరు ప్రమాదాల్లో 50 మంది మరణించారు.

ఎక్కడి వాడక్కడే



ప్ర. సో. పార్టీ నుండి అశోక్ మెహతా రాజీనామా ఇవ్వాలని, అక్కరలేదని వాదోపవాదాలు
(నేషనల్ హెరాల్డ్ సౌజన్యంతో)

'కాశ్మీర్ పై భద్రతాసంఘ సమావేశం అనవసరం'

బరాసలో భారత ప్రతినిధి చక్రవర్తి ఉద్ఘాటన

బరాసా, జనవరి 20

భద్రతాసంఘాన్ని వెంటనే సమావేశపరచాలని పాకిస్తాన్ కోరడానికి అవసరమైన ఎమెయార్జెన్సీ కాశ్మీర్‌లో జరగలేదని బరాసలో భారత ప్రధాన ప్రతినిధి శ్రీ పి. యన్. చక్రవర్తి నేడిక్కడన్నారు.

ఇలాంటి సమావేశం జరగడంవలన మంచి ఏమీ జరగకపోగా మరింతగా ఉద్రేకాలు పెరిగి మరికొంతమందిని దుంపివేయకోవలమే ఫలితం కాగలదని శ్రీ చక్రవర్తి నేడిక్కడ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ హెచ్చరిక చేశారు.

పాకిస్తాన్ ప్రధాన ప్రతినిధి సుహమ్మద్ జఫ్రుల్లాఖాన్ భద్రతా సంఘ సమావేశం జరపాలని కోరిన కొద్దిసేపటికే శ్రీ చక్రవర్తి ఈ పత్రికాగోష్ఠి జరిపారు.

కాశ్మీర్‌లో పరిస్థితి సీరియస్‌గా ఉన్నందున దానిని మరింతగా రెచ్చగొట్టడానికి అవకాశాలను కలుగ జేయడం మంచిదికాదని కూడా శ్రీ చక్రవర్తి అన్నారు.

శ్రీనగర్‌లో మహమ్మద్ ప్రవక్త శిరోజం దొంగిలించబడిన తరువాత పాకిస్తాన్ ఎత్రిల్లో ప్రజల్లో ఉద్రేకాన్ని రెచ్చగొట్టే విధంగా పాకిస్తాన్ మంత్రు లనేకమంది ప్రకటనలు చేశారు. ఇది కలకత్తాకు 40 మైళ్ళదూరంలో మాత్రమే వున్న తూర్పుపాకిస్తానులో కొట్లాటలకు కారణమైనాయి.

కాందీకీకులు భారతదేశానికివచ్చి తమ కన్నీటి గాథలను తెలపడంతో కలకత్తాలో ముస్లిం మైనారిటీలపై దాడులుజరిగాయి. ఇలా దాడులు జరగడం తప్పు. అందువల్లనే వాటిని నిర్దాక్షిణ్యంగా అణచివేశాం అని చక్రవర్తి వివరించారు.

ఇంత ముందు ఉభయదేశాల్లో మతకలహాలు జరగకుండా వుండేటట్లు ప్రజలంతా ప్రశాంతంగా వుండాలని కోరుతూసంయుక్త విజ్ఞప్తి చేద్దామని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ పాకిస్తాన్ అధ్యక్షుడు అయుబ్‌ఖాన్‌ను కోరారు.

ఈ సమయంలో భద్రతా సంఘ సమావేశాన్ని పాకిస్తాన్ ఎందుకు కోరుచున్నదో కూడా తెలియడం లేదు అని చక్రవర్తి ఆశ్చర్య వెలిబుచ్చారు.

అమెరికా భారత దేశానికి సైనిక సహాయంచేయరాదని చెప్పడానికే భద్రతాసంఘసమావేశాన్ని పాకిస్తాన్ ఏర్పరుస్తున్నదని దనిపిమమతున్నది. కైనా ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు సాయంచేస్తే కాశ్మీర్ సమస్యపై భారతదేశం మరింత దృఢంగా వుండగలదనేది వారి వాదన నిజానికి చైనా ప్రమాదంపట్ల కాశ్మీర్ విషయంలో భారతదేశం బలహీనంగానే వ్యవహరించుతున్నది

త్వరలోనే పాకిస్తాన్‌కు చైనా ప్రధాన మంత్రి చౌఎన్ లై రానున్నదృష్ట్యాకూడా బహుశా ఈ భద్రతాసంఘ సమావేశాన్ని వారు కోరుతున్నారని అనుమానించవలసి వచ్చన్నది.

కాశ్మీరును భారతదేశంలో పూర్తిగా విలీనంచేయడానికి అవసరమైన చర్యలను తీసుకొంటున్నామని భారత ప్రభుత్వమూ కాశ్మీరు ప్రధాన మంత్రి చేసిన ప్రకటనల దృష్ట్యా పాకిస్తాన్ ప్రతినిధి భద్రతా సంఘం సమావేశాన్ని కోరారని తెలియజేయగా శ్రీ చక్రవర్తి కాశ్మీరు భారతదేశంలోని ఒక భాగమనీ ఇప్పుడు భారత పార్లమెంటులోవున్న అరుగురు కాశ్మీరు ప్రతినిధులను సరాసరి ఎన్నుకోవడం జరుగుతుందని. ఇది నామమాత్రమైన మార్పేనని చెప్పారు.

భద్రాతసంఘ సమావేశం

కాశ్మీర్ సమస్యను చర్చించేందుకు వచ్చే శుక్రవారంనాడు భద్రతాసంఘ సమావేశం జరిపే విషయమై సభ్యులు సంప్రతించుకొంటున్నట్లు నేటి రాత్రి యిక్కడి దౌత్య వర్గాల్లో అనుకొంటున్నారు.

ఆహార వస్తువుల ధరలలో హెచ్చు తగ్గులు

పూర్తిపరిశీలన జరపాలని ఉన్నతాధికారబోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 20

వ్యవసాయ ఉత్పత్తి సరుకుల ధరల హెచ్చుతగ్గుల సమస్యపై పూర్తి పరిశీలన జరపాలని నేడిచ్చట జరిగిన సమావేశంలో ఉన్నతాధికార వ్యవసాయ ఉత్పత్తుల బోర్డు వారు శాఖా కార్యదర్శుల కమిటీని కోరారు.

ఈ కమిటీలో ఆహార, వ్యవసాయ, సాంఘిక సంక్షేమ, ఆర్థిక వ్యవహారాల, ప్రణాళికాసంఘాల కార్యదర్శులు వున్నారు. ఈ కమిటీ సమర్పించే నివేదికను ఫిబ్రవరి 19 వ తేదీన జరిగే బోర్డు సమావేశంలో సమర్పిస్తారు.

ధరలనుగురించి, వ్యవసాయ పశుకాలను కేంద్రం చేసే సహాయం గురించి బోర్డు నేడు చర్చించింది. ఈ సమావేశానికి కేంద్ర ఆహార వ్యవసాయ శాఖమంత్రి శ్రీ స్వర్ణసింగ్ అధ్యక్షత వహించారు. వ్యవసాయఉత్పత్తి సరకుల ధరలలో విపరీతం హెచ్చుతగ్గులు రాకుండా అరికట్టడానికి ధరల విధానాన్ని నిర్ణయించవలసిన అవసరాన్ని నొక్కిచెప్పినట్లు తెలుస్తోంది.

మలేషియా సమస్యపై శిఖరాగ్రసభ

పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని, ఇండోనేషియా ప్రతినిధి ప్రకటన

టోకియో, జనవరి 20

ఇండోనేషియా మలేషియా మధ్య కొనసాగుతున్న వ్యతిరేక విధానాన్ని పరిష్కరించుటనేందుకు శిఖరాగ్ర సమావేశం జరపడానికి పరిస్థితులు తక్కువగాయని ఇండోనేషియా ప్రతినిధివర్గ సభ్యు లొకరు నేటిరాత్రి చెప్పారు.

మలేషియా సమస్యపై అమెరికా అటార్నీ జనరల్ రాబర్టు కెన్నెడీతో సంభాషణలుజరిగిన తరువాత ఇండోనేషియా అధ్యక్షుడు సోకర్నో నేడిక్కడనుండి జకార్తాకు బయలుదేరి వెళ్ళారు.

కెన్నెడీ నేటి రాత్రి మనీలానుండి బయలుదేరి కౌలాలంపూర్ వెళ్ళి మలేషియా ప్రధాన మంత్రి టుంకూ అబ్దుల్ రెహమాన్‌ను కలుసుకుంటారు. తరువాత ఇండోనేషియా అధ్యక్షుడు సుకర్నోతో సంభాషణలు కొనసాగించడానికి జకార్తా వెళతారు.

మనీలా విడచి వెళ్ళేముందు రాబర్ట్ కెన్నెడీ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, తమ సమస్యల పరిష్కారానికి మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పీన్సులను ఒకతోటికి చేర్చేందుకు తన సంభాషణలు ఉపకరిస్తాయని తెప్పారు.

ఈ సమస్యల పరిష్కారం ఎలా జరుగుతుంది లేక వీటిని ఎవరెవరు చర్చిస్తారని అన్న విషయం తానేమీ చెప్పలేనని అయన అన్నారు.

తన పర్యటన అనంతరం తాను లండన్ వెళ్ళి బ్రిటిష్ నాయకులతో కలుసుకోనున్నట్లు అయన చెప్పారు.

సరిహద్దు ప్రాంతంలో ఉద్రిక్తతను సడలించుటకు చైనా ప్రధాని టాంగ్ సమీపంలో ఉన్న అణు పరిశోధనా సంస్థకు చేరారని టాస్ వార్తాసంస్థ నే డిక్కడ తెలియజేసింది.

ఎక్కువ సంఖ్యలో ఉన్న విదేశీ పరిశోధకుల చేస్తున్న సైద్ధాంతిక పరిశోధనలను చైనా వారు అందుకున్నారని ఈ వార్తాసంస్థ తెలియజేసింది.

దొంగతనంగా రవాణా అవుతున్న నాలుగు వేల గడియారాలను కొందాయిలో ఈ నెల 20వ తేదీ కస్టమ్స్ అధికారులు స్వాధీనపరుచుకున్నారు నేటి నిలువ నాల్గులక్షల టుంటుంది.

ఇండోనేషియాకు బ్రిటన్ నిరసన

తమ వ్యాపార సంస్థలను స్వాధీనం చేసుకున్నందుకు

లండన్, జనవరి 20

ఇండోనేషియాలోని బ్రిటిష్ వ్యాపార సంస్థలను ఇండోనేషియా ప్రభుత్వం స్వాధీనం చేసుకొనడంపట్ల బ్రిటిష్ ప్రభుత్వం ఇండోనేషియాకు తన తీవ్రనిరసనను తెలియజేసిందని, ఈ చర్యను విరమింపవలసిందిగా కోరిందని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం మంది నేటి రాత్రి ఒక ప్రకటనచేశారు.

బ్రిటన్‌లోని ఇండోనేషియా ప్రతినిధికి ఈ నిరసనపత్రం అందచేశారని ఈ కార్యాలయ ప్రకటించింది.

నెహ్రూతో కామరాజ్ భేటి

మంత్రివర్గ విస్తరణపై సమాలోచన

న్యూఢిల్లీ, జనవరి 21

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్‌నాడార్ నేడు ఉదయం ప్రధాని నెహ్రూను ఆయన భవనంలో కల్సుకొని ముప్పావు గంటసేపు ఆయనతో గడిపారు.

అతడుపరి తనను కలుసుకొన్న పాత్రికేయులతో సంభాషిస్తూ శ్రీ కామరాజ్ తాను ప్రధానితో కేంద్ర మంత్రివర్గ విస్తరణకు సంబంధించిన సమస్యలు చర్చించినట్లుచెప్పారు.

మాజీ హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి మంత్రివర్గంలో చేరేదీలేనిదీ వ్యాఖ్యానించడానికి అయన నిరాకరించారు. మంత్రివర్గంలో మార్పులు ఎప్పటివరకు జరిగేది కూడా అయన చెప్పలేదు.

ప్రధాన మంత్రి ఆరోగ్యంగా కనిపించారని మాత్రం శ్రీ కామరాజ్ చెప్పారు.

అతడువాత ఎ. ఐ. సి. సి. ఆఫీసు వద్ద పత్రికా ప్రతినిధులు శ్రీ కామరాజ్‌ను కలుసుకొని కాంగ్రెసు కార్యకర్తలకు ఏదైనా సందేశం యివ్వవలసిందిగా కోరగా "మేమంతా ఐక్యంగా వుండి సంస్థను పటిష్టం చేసుకొనేందుకు కృషిచేస్తాం" అని అన్నారు.

దేశంలోని సోషలిస్టుశక్తు లన్నింటి ఐక్యం చేయాలనే అయన విజ్ఞప్తి ఎంతవరకు ఫలించినదని ప్రశ్నించగా శ్రీ కామరాజ్ సోషలిస్టు సిద్ధాంతాన్ని విశ్వసించే యితరుల అభిప్రాయంపై అది ఆధారపడి ఉంటుందన్నారు. ఏదైనా పార్టీగాని, లేదా వ్యక్తులుగాని ఈ సమస్యపై తనతో చర్చలు జరపాలని కోరితే అందుకు తాను సంసిద్ధమేనని శ్రీ కామరాజ్ అన్నారు.

రాబర్ట్ సింగపూర్ రాక

సింగపూర్, జనవరి 21

అమెరికా అటార్నీ జనరల్ మనీలానుండి నేటి ఉదయం యిక్కడకు చేరుకున్నారు. తరువాత మలేషియా ప్రధాని టుంకూతో చర్చలు జరపడానికి కౌలాలంపూర్ బయలుదేరి వెళ్ళారు.

అదనపుశిస్తు చట్టంపై రిట్ పిటిషన్ దాఖలు

విచారణకు హైకోర్టు ఆమోదం. తాత్కాలికంగా శిస్తు వసూళ్ల ఆపదల

(విశాలాంధ్ర విశేషము)

హైదరాబాద్, జనవరి 21

ఆంధ్రప్రదేశ్ అదనపు శిస్తు చట్టం చెల్లనేరదంటూ పవాలు చేస్తూ హైద్రాబాద్ జిల్లాలోని మేడిపల్లి గ్రామస్థుల తరఫున దాఖలు చేయబడిన రిట్ పిటిషన్‌ను నేడు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటే అడ్మిట్ చేసుకొన్నారు.

పిటిషనర్ల తరఫున శ్రీ సి. ఎ. చౌదరి వాదించారు.

రష్యాలో శిక్షణకు చైనా ప్రవీణులు

మాస్కో, జనవరి 20

అణు విజ్ఞాన శాస్త్రంలో పరిశోధనలు జరిపేందుకు చైనా ప్రవీణులు మాస్కో సమీపంలో ఉన్న అణు పరిశోధనా సంస్థకు చేరారని టాస్ వార్తాసంస్థ నే డిక్కడ తెలియజేసింది.

ఫ్రెంచి అణ్వస్త్రాలపై అధ్యక్షునికే అన్ని అధికారాలు

ప్రభుత్వ ప్రకటన

పారిస్, జనవరి 21

ఫ్రాన్స్ స్వంత అణ్వస్త్ర బలాన్ని అవసరమైనప్పుడు వినియోగించడానికి పూర్తిస్థాయి జారీ చేసే అధికారం అధ్యక్షుడు డిగాల్‌కు అప్పగిస్తూ, నిన్న యిక్కడ అధికార ప్రకటన వెలువడింది.

1963 సంవత్సరంలో పన్నుల భారం

భారతదేశ చరిత్రలోనే అపూర్వమని శ్రీ వి కె ఆర్ వి. రావ్ వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 20

భారతదేశ చరిత్రలో 1963 సంవత్సరంలో పన్నులభారం పెరిగినంతగా మరెప్పుడూ పెరగలేదని ప్రణాళికాసంఘ సభ్యులు శ్రీ వి. కె. ఆర్ వి. రావు నేడిచ్చట జరిగిన గోష్ఠిలో మాట్లాడుతూ ఉద్ఘాటించారు.

పన్నుల మూలంగా 350 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందని అంచనా వేశారని కూడా చెప్పారు.

దివాన్‌చంద్ సంస్థ దేశీయ వ్యవహారాల శాఖ ఆధ్వర్యాన 1963 నమీత" అను అంశంపై గోష్ఠి ఏర్పాటుచేశారు. ఈ గోష్ఠికి వైశ్యశాఖ మంత్రి శ్రీ హెచ్. సి. దాఎవ్ అధ్యక్షత వహించారు.

శ్రీ రావ్ ప్రసంగిస్తూ, తక్కువ ఆదాయం వచ్చే వారిపై నిర్బంధ పొదుపు పథకం వంటి ప్రత్యక్షపన్ను విధించటం కూడా దేశంలో యిదే మొదటిసారనీ ఐతే ప్రజలనుండి, కొన్ని రాష్ట్రప్రభుత్వాలనుండి తీవ్ర వ్యతిరేకత రావటంతో ఆ ఎత్తుకొత్తి దాదాపు విరమించుకున్నారనీ తెలియజేశారు.

అదనపు లాభాల పన్నువలన ఉన్న తరహా వ్యాపారవర్గాలలో విరుద్ధాహ వాతావరణం నిర్మరించిందనీ, అధికపన్నులు, వ్యవసాయ ఉత్పత్తుల తగుగుదల, మరికొన్ని కారణాల

(మిగతా 6వ పేజీలో)

భద్రతాసంఘ సమావేశం అనవసరం

బరాసలో భారత ప్రతినిధి చక్రవర్తి ఉద్ఘాటన

బరాసా, జనవరి 20

భద్రతాసంఘాన్ని వెంటనే సమావేశపరచాలని పాకిస్తాన్ కోరడానికి అవసరమైన ఎమెయార్జెన్సీ కాశ్మీర్‌లో జరగలేదని బరాసలో భారత ప్రధాన ప్రతినిధి శ్రీ పి. యన్. చక్రవర్తి నేడిక్కడన్నారు.

ఇలాంటి సమావేశం జరగడంవలన మంచి ఏమీ జరగకపోగా మరింతగా ఉద్రేకాలు పెరిగి మరికొంతమందిని దుంపివేయకోవలమే ఫలితం కాగలదని శ్రీ చక్రవర్తి నేడిక్కడ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ హెచ్చరిక చేశారు.

పాకిస్తాన్ ప్రధాన ప్రతినిధి సుహమ్మద్ జఫ్రుల్లాఖాన్ భద్రతా సంఘ సమావేశం జరపాలని కోరిన కొద్దిసేపటికే శ్రీ చక్రవర్తి ఈ పత్రికాగోష్ఠి జరిపారు.

కాశ్మీర్‌లో పరిస్థితి సీరియస్‌గా ఉన్నందున దానిని మరింతగా రెచ్చగొట్టడానికి అవకాశాలను కలుగ జేయడం మంచిదికాదని కూడా శ్రీ చక్రవర్తి అన్నారు.

శ్రీనగర్‌లో మహమ్మద్ ప్రవక్త శిరోజం దొంగిలించబడిన తరువాత పాకిస్తాన్ ఎత్రిల్లో ప్రజల్లో ఉద్రేకాన్ని రెచ్చగొట్టే విధంగా పాకిస్తాన్ మంత్రు లనేకమంది ప్రకటనలు చేశారు. ఇది కలకత్తాకు 40 మైళ్ళదూరంలో మాత్రమే వున్న తూర్పుపాకిస్తానులో కొట్లాటలకు కారణమైనాయి.

కాందీకీకులు భారతదేశానికివచ్చి తమ కన్నీటి గాథలను తెలపడంతో కలకత్తాలో ముస్లిం మైనారిటీలపై దాడులుజరిగాయి. ఇలా దాడులు జరగడం తప్పు. అందువల్లనే వాటిని నిర్దాక్షిణ్యంగా అణచివేశాం అని చక్రవర్తి వివరించారు.

ఇంత ముందు ఉభయదేశాల్లో మతకలహాలు జరగకుండా వుండేటట్లు ప్రజలంతా ప్రశాంతంగా వుండాలని కోరుతూసంయుక్త విజ్ఞప్తి చేద్దామని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ పాకిస్తాన్ అధ్యక్షుడు అయుబ్‌ఖాన్‌ను కోరారు.

ఈ సమయంలో భద్రతా సంఘ సమావేశాన్ని పాకిస్తాన్ ఎందుకు కోరుచున్నదో కూడా తెలియడం లేదు అని చక్రవర్తి ఆశ్చర్య వెలిబుచ్చారు.

అమెరికా భారత దేశానికి సైనిక సహాయంచేయరాదని చెప్పడానికే భద్రతాసంఘసమావేశాన్ని పాకిస్తాన్ ఏర్పరుస్తున్నదని దనిపిమమతున్నది. కైనా ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు సాయంచేస్తే కాశ్మీర్ సమస్యపై భారతదేశం మరింత దృఢంగా వుండగలదనేది వారి వాదన నిజానికి చైనా ప్రమాదంపట్ల కాశ్మీర్ విషయంలో భారతదేశం బలహీనంగానే వ్యవహరించుతున్నది

త్వరలోనే పాకిస్తాన్‌కు చైనా ప్రధాన మంత్రి చౌఎన్ లై రానున్నదృష్ట్యాకూడా బహుశా ఈ భద్రతాసంఘ సమావేశాన్ని వారు కోరుతున్నారని అనుమానించవలసి వచ్చన్నది.

కాశ్మీరును భారతదేశంలో పూర్తిగా విలీనంచేయడానికి అవసరమైన చర్యలను తీసుకొంటున్నామని భారత ప్రభుత్వమూ కాశ్మీరు ప్రధాన మంత్రి చేసిన ప్రకటనల దృష్ట్యా పాకిస్తాన్ ప్రతినిధి భద్రతా సంఘం సమావేశాన్ని కోరారని తెలియజేయగా శ్రీ చక్రవర్తి కాశ్మీరు భారతదేశంలోని ఒక భాగమనీ ఇప్పుడు భారత పార్లమెంటులోవున్న అరుగురు కాశ్మీరు ప్రతినిధులను సరాసరి ఎన్నుకోవడం జరుగుతుందని. ఇది నామమాత్రమైన మార్పేనని చెప్పారు.

భద్రాతసంఘ సమావేశం

కాశ్మీర్ సమస్యను చర్చించేందుకు వచ్చే శుక్రవారంనాడు భద్రతాసంఘ సమావేశం జరిపే విషయమై సభ్యులు సంప్రతించుకొంటున్నట్లు నేటి రాత్రి యిక్కడి దౌత్య వర్గాల్లో అనుకొంటున్నారు.

విచారణకు హైకోర్టు ఆమోదం. తాత్కాలికంగా శిస్తు వసూళ్ల ఆపదల

(విశాలాంధ్ర విశేషము)

హైదరాబాద్, జనవరి 21

ఆంధ్రప్రదేశ్ అదనపు శిస్తు చట్టం చెల్లనేరదంటూ పవాలు చేస్తూ హైద్రాబాద్ జిల్లాలోని మేడిపల్లి గ్రామస్థుల తరఫున దాఖలు చేయబడిన రిట్ పిటిషన్‌ను నేడు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటే అడ్మిట్ చేసుకొన్నారు.

పిటిషనర్ల తరఫున శ్రీ సి. ఎ. చౌదరి వాదించారు.

నిరాయుధీకరణకు ఆశావహమైన భవిష్యత్తు

17 రాజ్యాల మహాసభకు యూథాంట్ సందేశం

జెనీవా, జనవరి 21

ప్రాక్ పశ్చిమ సంబంధాలలో ఉద్రిక్తత తగ్గుకూవుండడం, నిరాయుధీకరణకు గత సంవత్సరంలో తీసుకున్న ప్రథమ చర్యలు ముందు ముందు నిరాయుధీకరణ ఒప్పందాలు జరుగగలవన్న ఆశాభావాన్ని పెంపొందిస్తున్నాయని యిక్కడ జరుగనున్న 17 రా

నిశాలాంధ్ర

అమెరికా వైఖరి

ప్రాదేశిక వివాదాలను దురాక్రమణద్వారా పరిష్కరించుకోబోమని అగ్రరాజ్యాలు ప్రకటన చేయాలంటూ 'కృశ్చేవ్‌చేసిన ప్రతిపాదనకు, అమెరికా అధ్యక్షుడు జాన్సన్ యిచ్చిన సమాధానం, సామ్రాజ్యవాదుల పేచీకోరు ధోరణికనుగుణంగా ఉన్నదేకాని మరొకటి కాదు

తిరుగుబాట్లు ప్రోత్సహించటం, ఆయుధాల సరఫరా వగైరా పద్ధతులన్నింటినీ, అన్ని ప్రభుత్వాలు విసర్జించాలని జాన్సన్ తన సమాధానంలో చెప్పారు.

సోవియట్ ప్రభుత్వం, ఇతర దేశాలలో తిరుగుబాటును ప్రోత్సహిస్తున్నదని, అందుకుగాను ఆయుధాలను ఎగుమతిచేస్తున్నదని ఆరోపించటమే అమెరికా ఉద్దేశం.

ఈ ఆరోపణ కేవలం నిరాధారమూ, దురుద్దేశపూరితమూ.

అంతర్జాతీయ వ్యవహారాలలో సహజీవన సూత్రాన్ని అచ్చితంగా పాటించటం సోవియట్ విధానం. ఏ దేశ భవిష్యత్తు ఆ దేశ ప్రజలే నిర్ణయించుకోవాలిగాని ఇతర దేశాల జోక్యంవలన కాదనేది సహజీవన సూత్రంలోని మూలసిద్ధాంతం. ప్రతి దేశ ప్రజలకు తమ ప్రభుత్వాలపై తిరుగుబాటుచేసి, తమ కిష్టమైన ప్రభుత్వాన్ని స్థాపించుకునే హక్కున్నది. అది వారి ఆంతరంగిక వ్యవహారం.

కాగా వేర్వేరు దేశాల మధ్య ఏర్పడే ప్రాదేశిక వివాదాలలో బలప్రయోగం ప్రారంభమైతే, మొత్తం అదొక ప్రపంచయుద్ధంగా మారి, ప్రపంచ శాంతికే ప్రమాదం ఏర్పడే అవకాశ మున్నది.

కనుకనే సోవియట్ ప్రధాని కృశ్చేవ్, అట్టి బలప్రయోగం కూడదంటూ ప్రతిపాదించారు.

ఈ తరుణ సమస్యకు ఎట్టి నిర్దిష్ట సమాధానం ఇవ్వక, ఏవో ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను చేయటమంటే, సమస్యను దాటవేయటానికే అమెరికా ప్రయత్నిస్తున్నదని మన్నస్థిష్టం.

ఇతరదేశాల ఆంతరంగిక వ్యవహారాలలో అనవసర జోక్యం కలిగించుకుని, తన కీలుబొమ్మ ప్రభుత్వాలను స్థాపించాలని దుష్ట ప్రయత్నాలు చేస్తున్నది అమెరికా సామ్రాజ్యవాదంతప్ప మరొకటి కాదు

తైవాన్‌లో, దక్షిణవియత్నాంలో, దక్షిణకొరియాలో అమెరికా తన కీలుబొమ్మ ప్రభుత్వాలను ఏర్పరచి, వాటి రక్షణకై అపారమైన సైనిక బలగాలను సమకూర్చి, ఆ ప్రాంతాలలో శాంతికి భంగకరంగా ప్రవర్తిస్తున్నది జాతీయ విముక్తి ఉద్యమాలను అణచివేయటానికి ప్రయత్నిస్తున్నది.

దక్షిణ వియత్నాంలో అమెరికన్ సైనికులు సాగిస్తున్న దారుణ అత్యాచారాలు అనునిత్యమూ వెల్లడవుతూనే ఉన్నాయి.

జాంజిబార్ దీవిలో జరిగిన విప్లవంలో సైతం, తగుదునమ్మా అంటూ అమెరికన్ అధికారులు తలదూర్చిన ఫలితంగానే ఆ ప్రభుత్వం వారిని గృహనిర్బంధంలో ఉంచవలసి వచ్చింది.

సప్తమ నౌకాదళాన్ని హిందూ మహాసముద్రంలోకి పంపాలని అమెరికా నిర్ణయించటం, అమెరికా యుద్ధోన్మాద చర్యలలో మరొకటి.

ఇండోనీషియా, సింహళం వంటి దేశాలు వ్యతిరేకించినా ఖాతరు చేయక, అమెరికా ఈ దుస్సాహసిక చర్యకు తలపడుతున్నది.

ఇట్టి ఒక నౌక 'గ్రీన్ విచ్ బే' అను పేరుగలది, సింహళ సముద్ర జలాలలోకి రానే వచ్చింది. ఆ నౌకలో అణ్వాయుధాలున్నదీలేనిదీ తెలియజేస్తేనేగాని, తమ రేవుల్లోకి ఆ నౌకను రానివ్వబోమని సింహళ ప్రభుత్వం అత్యంతరం చెప్పింది

జపాన్‌పట్లకూడా అమెరికా ఇదే విధానాన్ని అవలంబిస్తున్నది జపాన్‌లోని ఒక విమాన స్థావరానికి అణుబాంబులుకల్గిన యుద్ధ విమానాలను తీసుకు రావటానికి అమెరికా ఒక పథకం తయారు చేసింది. ఈ చర్యకు నిరసనగా జపాన్ విద్యార్థులు, ప్రజలు పెద్ద ప్రదర్శనలు సాగిస్తున్నారు.

ఇతర దేశాల ఆంతరంగిక వ్యవహారాలలో, ఈ విధంగా అనవసరజోక్యం కలిగించుకుంటూ, బలప్రయోగంద్వారా బెదిరించే విధానాన్ని అవలంబిస్తూ, అమెరికన్ సామ్రాజ్యవాదులు సోవియట్‌కు ఏవో నీతి సూత్రాలు బోధించ చూడటం హాస్యాస్పదం.

17 రాజ్యాల నిరాయుధీకరణ సభ జెనీవాలో నేడు ప్రారంభం కానున్నది ఈ సమావేశంలో నిరాయుధీకరణకు తోడ్పడే మరికొన్ని ప్రతిపాదనలను, అణ్వాయుధాల వ్యాప్తిని నిషేధించే సూచనలను, పశ్చిమ రాజ్యాలు చేయనున్నట్లు ఆ వర్గాలవారే వార్తలు ప్రచారంచేస్తున్నారు.

కృశ్చేవ్ ప్రతిపాదనలకు జాన్సన్ ఇచ్చిన సమాధానం గమనించినట్లయితే, పై ప్రతిపాదనలన్నీ కేవలం ప్రచారపు ఎత్తుగడలుగా పాశ్చాత్య రాజ్యాలు భావిస్తున్నారేగాని నిరాయుధీకరణ సమస్యపై నిర్దిష్ట ఒప్పందం సాధించాలనే ఉద్దేశం మాత్రం పాశ్చాత్యరాజ్యాలకు లేదని బోధపడుతున్నది.

ఈ పేచీకోరు ధోరణినిమాన్పించి, నిర్దిష్టమైన మరికొన్ని చర్యలకు సామ్రాజ్యవాదులను, ప్రపంచ శాంతి శక్తులు ఒప్పించగలిగితేతప్ప, జెనీవా చర్చలవల్ల ఎట్టి సత్ఫలితాలు తలగబోవు.

ప్రపంచ శాంతి శక్తులు, తటస్థ దేశాలు, అట్టి చొరవను ప్రదర్శించ గలవనే ఆశించుదాము.

'సత్యాగ్రహం వినా మరో మార్గం లేని పరిస్థితి ప్రభుత్వమే కల్పిస్తున్నది'

ముఖ్యమంత్రికి అఖిలపక్ష కార్యాచరణ సమితి లేఖ

హైద్రాబాద్, జనవరి 17

"అదనపు భూమి శిస్తు చట్టాన్ని రద్దు చేయవలసిందిగా మేము చేసిన అభ్యర్థనలు, విన్నపాలు వృథా ఐపోయినవి. రైతులపై పన్ను భారం పెరుగుతూన్న కొద్దీ, ప్రభుత్వం వైఖరి మరింత మొండి కెత్తుతున్నది. కనుక నోరులేని, లక్షలాది బాధిత రైతాంగానికి, వ్యవసాయ కార్మిక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మేము, శాంతియుతమైన ప్రత్యక్ష చర్యలకు పూనుకోక తప్పని పరిస్థితి లేర్పడ్డాయి. కనుక జనవరి 31 లోగా అదనపు భూమి శిస్తు చట్టం రద్దునూ, బంజర్ల పంపకానికి ఒక పథకాన్ని ప్రభుత్వం ప్రకటించని పక్షంలో ఫిబ్రవరి 3 నుండి మేము సత్యాగ్రహం ప్రారంభించనున్నాము" అని అఖిల పక్ష కార్యాచరణ సంఘం ముఖ్యమంత్రి కిచ్చిన నోటీసులో తెలియ జేసింది.

(ఈ వార్త సుక్లుప్తంగా ఇది వరకే ఇచ్చాము ఆ నోటీసు పూర్తిపాఠాన్ని దిగువ ఇస్తున్నాము—సం)

ప్రియమైన ముఖ్యమంత్రిగారూ,

1962 సంవత్సరపు అదనపు భూమిశిస్తు విధింపు ఫలితంగా మన రాష్ట్ర రైతాంగంపై పెరుగుతున్న భారాలను, వారి యిబ్బందులను తిరిగి మీ దృష్టికి తేగోరుతున్నాం, వినూత్న, బహుముఖ ప్రారంభం కావడంతో యీ విధింపు భారం ఎంత తీవ్రంగా వుందో యిటీవల వెల్లడి కానారంభించింది.

ఇంచుమించుగా అన్ని సందర్భాలలోనూ, అన్ని తరాల భూములపైనా యీ అదనపు విధింపు వంద మొదలు నాలుగు వందల శాతం వరకు పెరిగింది. మొదటితరం భూములపై మాత్రమే, కొన్ని ప్రాంతాలలో మాత్రమే యీ పెంపుదల తండ్రాతానికి కొంచెం తక్కువగా జరిగింది. మొత్తం మాగాణి ప్రాంతంపై చూస్తే యితరం భూముల శాతం అతి స్వల్పం. ప్రభుత్వ ప్రాజెక్టులక్రింద నీటి పారుదల సౌకర్యాలున్న 81 లక్షల ఎకరాల మాగాణి ప్రాంతంలోనూ యీ తరంక్రిందకు వచ్చే భూమి విస్తీర్ణం ఒకటిన్నర లక్షల ఎకరాలు మాత్రమే.

నూటికి నూరు శిస్తులను పెంపుచేసే విధంగా తెచ్చిన యీ బిల్లును బడ్జెట్ సమావేశానికి కొద్దికాలం ముందుగానే తెచ్చారు. ఇది అపూర్వమైన పద్ధతి ఉదయం పూట బడ్జెట్ సమావేశాలు జరుగుతుండగా సెలెక్టు కమిటీ మధ్యాహ్నంపూట సమావేశం కావలసి వచ్చింది. కార్యక్రమమంతా అదరాబాదరాగా ముగించారు. బడ్జెట్ పూర్తికాగానే బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప జేశారు. ఈ బిల్లు ఉపసంహరించు కోవాలని రాష్ట్రమంతటా జరుగుతున్న ఆందోళనను, గణనీయమైన సంఖ్యలో కాంగ్రెస్‌వాదులతోసహా, వ్యతిరేకం మొత్తంగా అసమ్మతి తెలుపుతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదు. అతడువరి డిసెంబర్ మాసంలో మరో ప్రత్యామ్నాయ బిల్లును, కొన్ని మార్పులతో ప్రవేశపెట్టారు. ఆ బిల్లును కమీషన్ సెలెక్టుకమిటీకైనా పంపకం జరుగలేదు.

శిస్తుభారం

తొలిగా యీ అదనపుశిస్తు బిల్లును ప్రవేశపెట్టినప్పుడు 5 కోట్ల రూపాయల అదనపు రెవెన్యూ సంపాదించ తలపెట్టినట్లు చెప్పారు. వాస్తవానికి రాబడి ఇంతకు చాలా హెచ్చుగా వుంటుంది. వదేవడేకోరినప్పటికీవర్షాకడిమాందు యే మేరకు వుండగలదో వికరాలు తెలియజేయబడలేదు 1958-59 లో యీ డిమాండు మొత్తం 6 కోట్ల రూపాయలకు కొంచెం హెచ్చుగావుంది. 1961-62 నాటికి యిది 9 కోట్లయింది ప్రస్తుతం యీ మొత్తం 18కోట్ల మేరకు చేరింది. అంటే 7 సంవత్సరాల స్వల్ప వ్యవధిలో యీ డిమాండు సుమారు మూడు రెట్లు పెరిగిందన్నమాట.

భూమి రిసెన్యూ పై యీ వివరీతమైన హెచ్చింపును, యితర అనేక రూపాలలో విధింపబడుతున్న భారాలతో కలిపి చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

ఎక్సైజ్ పన్నులు

ఉదాహరణకు మన రాష్ట్రంలో సాధారణ ప్రజలపై బడే కేంద్ర ఎక్సైజ్ పన్నుల మోతాదు 1963-64 నాటికి,700కోట్ల రూపాయలకు పెరిగింది ఆంధ్రరాష్ట్రం ఏర్పడేనాటికి ఈ మొత్తం 94 కోట్ల రూపాయలు మాత్రమే. ఇది ఆంధ్రప్రదేశ్ అవతరణనాటికి అంటే 1956 సంవత్సరానికి 190 కోట్లయింది తరువాతి కేంద్ర ఎక్సైజ్ పన్నుల మొత్తం 700 కోట్ల రూపాయలు. మన రాష్ట్రంలో అమ్మకం పన్నుగూడా యేటేటా పెరుగుతూనే వుంది. ఈ మొత్తం 1956-57 నాడు రు 6 కోట్లు మాత్రం.1961-62 లెక్కలప్రకారం ఈ మొత్తం 14 కోట్ల 96 లక్షలు.ఈ సంవత్సరం బడ్జెట్‌లో యిది 15 కోట్ల 29 లక్షలకు పెరిగింది. వివిధ వినిమయ వస్తువుల ధరలు విపరీతంగా పెరిగినందున, రూపాయి కొనుగోలు విలువ సుమారుగా మూడణాలకు పడిపోవడంలోనూ, సాధారణ ప్రజలపై యీ భారం యెంత హెచ్చుగా పడిందో వ్యక్తమౌతున్నది.

ఈ వివరాలన్నింటినీ దృష్టిలో వుంచుకుంటే, అదనపు శిస్తు విధింపు ఫలితంగా నిరుపేద రైతాంగం మూలుగులు పీల్చివేయడం జరుగుతోందని తమకు బోధపడగలదు. స్వంత భూమి సాగుదార్లు, మన రాష్ట్రంలో ఒక కోటి 20 లక్షల మంది వున్నారు. భూమిపై ఆధారపడినవారు ఇంకా చాలామందిఉన్నారు. కొంచెం తెలగా, పుల్లగా కనిపించే ఒక లక్షమంది రైతాంగాన్ని మినహాయించితే, 99 శాతం రైతాంగ జనాభా పరిస్థితి అతిశోచనీయంగా వుంది. ఆర్థిక గణాంకాలు తయారుచేసిన లెక్కలప్రకారం మాగాణి భూమిపై వికరాదాయం ఎకరాకు రు28లు మొదలు రు 78 లకు పైబడదు. బిల్లును ప్రవేశపెట్టిన సందర్భంలో వ్యవసాయ పుత్పత్తుల ధరలు పెరిగాయిదా అని ప్రభుత్వం వాదించింది. ప్రస్తుతవ్యవస్థలో యీ పెరుగుదల వాస్తవంగా వండించేవారి కేవిధంగానూ చెందడంలేదు. తమ పరుగుల ధరల పెరుగుదల ఫలితంగా వారికి కొంత అధిక ఆదాయం వస్తున్న దనుకున్నా, వారు మార్కెట్‌లో అరిదుచేసే యితర వస్తువుల కొనగోలుకుచెల్లించేఅధికధరలతో అధిపూర్తిగా రద్దవుతుంది 10 ఎకరాల మాగాణి కలిగిన ఆసామైనతం యీనాడు సుఖంగా జీవిస్తున్నా దని భావించడాలము మీతో చర్చలు జరిపిన సందర్భంలో కనీసం ఆ పది ఎకరాల మేరకు కలిగిన వారికైనా యీ దట్టం అమలు వరిధి నుండి మినహాయించాలని కోరాము ఆపాటి కొలత్యం కూడా కల్పించడం జరగలేదు.

ప్రణాళికా వనరులు

మరొక ముఖ్యఅంశం తృతీయ ప్రణాళికా కాలంలో కేంద్రమూ రాష్ట్రాలూ కలిసి మొత్తమైన రు 175 కోట్ల రూపాయల అదనపు పన్నులు విధించాలని లక్ష్యం పెట్టుకున్నాయి, అవరణలో యీ లక్ష్యం 1900 కోట్లకు పెరిగింది అంటే లక్ష్యానికి మించి 200కోట్ల రూపాయల పన్నులు అదనంగా విధించారు ఈ దృష్ట్యా చూచి సప్తమ తృతీయ ప్రణాళికా కాలంలో అదనపు పన్ను విధింపు అగత్యం లేదనేది స్పష్టం అదనపు వనరులు అవసరమని భావిస్తే పన్నుల విధింపుగాక యితర పద్ధతులు చేపట్టాలి ద్వితీయ ప్రణాళికా కాలంలో మన రాష్ట్రంలో 11 కోట్ల పన్నులు వసూలు చేయాలని ప్రణాళికా సంఘం చెప్పింది మన రాష్ట్రంలో యింతకుమెట్టింపు, అంటే 21 కోట్ల రూపాయలను రాబట్టారు. మరేయితర రాష్ట్రంలోనూ యీవిధంగా జరుగలేదు

అత్యవసర పరిస్థితి కొనసాగుతున్నప్పటికీ, టిబెట్ ప్రాంతానికి సరసనేవున్న ఉత్తర ప్రదేశ్, యింకా మధ్యప్రదేశ్‌లలో 1962 లో విధించిన భూమిశిస్తు సర్‌ఛార్జీని తొంగిందారనే విషయం మీ రెరుగుదురు.

ఆర్థిక వ్యత్యాసాలు

అభివృద్ధి ప్రణాళికల కోసం డబ్బు కావాలనే వాదం పరిశీలద్దాం. ప్రణాళికలవల్ల కల్గిన ప్రయోజనాలన్నీ స్వల్పసంఖ్యలో వుండే పైతరగతులకుమాత్రమేచేకూరాయనీ,అత్యధిక సంఖ్యలో వుండే గ్రామీణులు, గ్రామీణ ప్రాంతాలు పూర్తిగా విడిచిపుచ్చబడ్డవని మహలనోబిస్ కమిటీ తేల్చిన అంశాన్ని మనమీ సందర్భంలో దృష్టిలో పెట్టుకోవాలి. ప్రణాళికల పరంగా ఖర్చు చేసిన 12000 కోట్ల రూపాయలలో సుమారు 9000 కోట్ల రూపాయలు యేమైపోయాయో అంటుబట్టకుండా వుండని ఒకస్వామాజీ ముఖ్యమంత్రి శ్రీ విజయానంద పట్నాయక్ చెప్పారు. వివిధ ప్రణాళికల నిర్వహణలో ప్రతిరూపాయికీ, అర్ధరూపాయి మేరకు దుబారా జరుగుతోందనే విషయాన్ని అంకా అంగీకరిస్తూనే వున్నారు. ప్రణాళికావ్యయంలో రు. 600 కోట్ల దుబారావుందని శ్రీ నందా స్వయంగా చెప్పారు. అంతేగాకుండా నిదనమోగమైన అనేక పథకాలపై గూడా డబ్బు వృథా జరుగుతోంది. దీని అంతటినిబట్టి ముందుగా యీ అవలక్షణాలను సరిచేయకుండా, యీ ఖర్చునంతటినీ భరించమని రైతాంగాన్ని పేడించడం తగదు.

బంజర్ల పంపకం

రాష్ట్ర రివెన్యూమంత్రి చెప్పిన లెక్కప్రకారం మన రాష్ట్రంలో 15½ లక్షల ఎకరాల బంజరు భూములున్నాయి రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదలమధ్య వీని పంపిణీని ఏకపక్షంగా నిలిపివేసింది ఈ సమస్య కూడా రాష్ట్ర ప్రజలను తీవ్రంగా ఆందోళన పడుతున్నది రాష్ట్రప్రభుత్వం చేపట్టిన యీ విధానం ఆహారోత్పత్తిని తీవ్రంగా కుంటుపరుస్తున్నది బంజరు భూముల పంపిణీని నిలిపివేయడానికి ప్రభుత్వం చూపుతున్న కారణాలేవీ సమర్థనీయంకావు. ఈ విషయం శాసనసభలో ప్రస్తావించడం జరిగిందా వినాయి మన పాగుదాయలను అనేకరూపాలలో వేధిస్తున్నారు. వారిపై లెక్కలేనంతగా పెనాల్టీలు విధిస్తున్నారు

మీకు తెలుపుకున్న అసమ్మతులనూ, విజ్ఞప్తులనూ మీరు పెడచెవిని బెట్టారు. ఇవి ప్రతి వర్షాల బాదనలలోటూ తలసడించారు. త్రోసిపుచ్చారు. రైతాంగం బాధలు పెరుగుతున్నకొలదీ, వారిపట్ల ప్రభుత్వ కాఠిన్యం పెరుగుతూవుంది. మరోవైపు రైతు దెశానికి వెన్నెముక అనే వినాదాన్ని వదేపదే వల్లిస్తూనే వున్నారు.

ఈ పరిస్థితి దృష్ట్యా 1964 జనవరి 31 వ తేదీలోగా ప్రస్తుత అదనపు శిస్తు విధింపు చట్టాన్ని పునఃసంహరించుకుని, బంజరుభూముల పంపిణీకి ఒక నిర్దిష్టమైన పథకాన్ని ప్రకటిస్తూ ప్రభుత్వం చొరవతీసుకోని పక్షంలో రాష్ట్రంలోనిపీడిత రైతాంగానికి వ్యవసాయకార్మికులకూ ప్రాతినిధ్యం వహింతలపిన మేము శాంతియుత ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకోవడం తప్పని సరి కాగలదని తెలియ జేస్తున్నాము. మీ ప్రభుత్వం నుండి యీ విధమైన సమాధానం రాకపోతే, ఫిబ్రవరి 3 వ తేదీ నుండి సత్యాగ్రహం ప్రారంభిం బడగలదని తెలియజేస్తున్నాం. ఇట్లు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం
" టి. నాగిరెడ్డి
" వై. వి. కృష్ణారావు
" మద్దూం మొహియుద్దీన్
" వావిలాల గోపాలకృష్ణయ్య
" బద్దాం ఎల్లారెడ్డి

శ్రమజీవుల జాతీయ కోర్కెలపై దేశవ్యాపిత ఆందోళన

ఢిల్లీలో 7 వేల మందితో కాగడాల ప్రదర్శన

న్యూఢిల్లీ, జనవరి 21

బొంబాయిలో జరిగిన ట్రేడ్ యూనియన్ల మహాసభ పిలుపు ననుసరించి జనవరి 12. 13 తేదీలలో దేశవ్యాపితంగా పెద్ద ఎత్తున జాతీయ కోర్కెల దినాన్ని కార్మికవర్గం జరిపింది. ఢిల్లీలో 7 వేల మందితో కాగడాల ప్రదర్శనం జరిగింది.

భారత రాజధాని నగరంలో ప్రదర్శనలు, బహిరంగసభల ద్వారా జనవరి 13 న జాతీయ కోర్కెలదినాన్ని 60 వేలమందికి పైగా కార్మికులు జరిపారు.

15 వేల మంది సంతకాలతో కూడిన విజ్ఞాపనను ఢిల్లీజవుళిమిల్లుల కార్మికులు 15 వేల మందికి పైబడిన ఉరేగింపుతో కేంద్ర కార్మిక మంత్రి భవనానికి తీసుకెళ్ళారు. ఎ ఐ టి. యుసి నాయకులు శ్రీ సతీష్ బంబా, శ్రీ కె. జి. శ్రీవాస్తవ, రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ నాయకులు శ్రీ బి. డి. జోషి, శ్రీ ఎ సి నందా, కార్మిక నాయకులు శ్రీ చరణ్‌సింగ్, శ్రీ నారాయణప్రసాద్, శ్రీ రామదేవ్‌లు ఈ ఊరేగింపుకు నాయకత్వం వహించారు.

ఇంజనీరింగ్, రసాయనిక పరిశ్రమలలో పనిచేసే 5 వేల మంది కార్మికులు నజఫ్‌గర్ ప్రాంతంలోని ఢిల్లీ లోప్రదర్శన చేశారు. శ్రీ విజయకుమార్, శ్రీ కె. ఎస్ గాడ్గిల్, శ్రీ ఓ పి భాటియాలు ఈ ప్రదర్శనకు నాయకత్వం వహించారు

కాగడాల ప్రదర్శన

జనవరి 13 రాత్రిన వాణిజ్య సంస్థలలోనూ దుకాణాలలోను పనిచేసే 7 వేల మంది ఢిల్లీ వీధులలో కాగడా ప్రదర్శనను జరిపారు. దీనికి శ్రీ డి. ఎస్ భగి, శ్రీ ఆర్. పి. శర్మ నాయకత్వం వహించారు

ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్‌లో పనిచేసే 5 వేల మంది కార్మికులుకార్పొరేషన్ సభ్యుడు శ్రీప్రేమ్‌సాగర్ గుప్త నాయకత్వాన టౌన్‌హాలు ముందు ప్రదర్శన చేశారు. కార్మికులనుద్దేశించి ఆయన ప్రసంగం చేశారు.

మహదారాలోని ప్యాకర్లీలో పనిచేసే కార్మికులు 2 వేలమంది మహదారా. సోహాన్ నగర్ వీధులలో ఉరేగింపు జరిపారు

హాస్పిటల్‌లో పనిచేసే ఉద్యోగులు ఉరేగింపుగా కేంద్ర కార్మిక మంత్రి భవనానికి వెళ్ళారు. అశోకా హోటల్ ఉద్యోగులు, కార్మికులు, పునరావాస శాఖమంత్రి భవనానికి వెళ్ళారు తమ తమ మెమోరాండాలను సమర్పించారు కన్నాట్ ప్లేస్‌లోని వాణిజ్య సంస్థలలో పనిచేసే వేలాది కార్మికులు కూడ జనవరి 13 సాయంకాలం ప్రదర్శన చేశారు.

బొంబాయి కార్మికమహాసభలో ఆమోదించబడిన 11 కోర్కెల ప్రణాళికను సాధించేందుకు నూతన సంవత్సరదిన ప్రారంభంనుండి ఢిల్లీలో ఉద్యమం ప్రారంభమయింది. జనవరి మొదటి వారంలోనే ప్రాంతాల వారీగాను, పరిశ్రమల వారీగాను కార్మిక సమావేశాలుజరిగి బొంబాయి మహాసభ తీర్మానాలను కార్మిక నాయకులు వివరించారు,

ఇంజనీరింగ్, రసాయనిక పరిశ్రమలలో పనిచేసే కార్మికుల సమావేశం జనవరి 5 న జరిగింది. మహదారా ప్రాంతీయ సమావేశం కూడ ఆదేరోజున జరిగింది హాస్పిటల్ ఉద్యోగులు, వంటోన్మెంట్ గృహనిర్మాణ ఫ్యాక్టరీ కార్మికులు సమావేశం జనవరి 6 న జరిగింది. దుకాణాలలో పనిచేసే ఉద్యోగుల సమావేశం జనవరి 8 న కాల్కాజీలో ఉద్యోగుల సమావేశం జనవరి 10 న జరిగాయి,

ఈ సమావేశాలన్నిటిలోను చర్చలు జరిపిన తరువాత రెండు పెద్ద బహిరంగసభలు కూడ జరిపారు. కీషంగంజ్ మిల్లు ప్రాంతంలో జనవరి 11 న ఒకబహిరంగసభ, కరంపురలో జనవరి 12 న మరొకటి జరిగాయి. వీటిలో శ్రీ బి. డి. జోషి, శ్రీ సతీష్ బంబాలు ప్రసంగించారు.

బొంబాయి కార్మిక మహాసభ ఇచ్చిన వ్యవధిలో కరువుపోయ్యం, బోనసులను పెంచని ఎక్కంలో, ధరలను అదుపులో పెట్టి పన్నులను తగ్గించనిఎక్కంలో అదేవిధంగా బ్యాంకులను, ఎగుమతి - దిగుమతి వ్యాపారాన్ని, సూనె పరిశ్రమలను జాతీయం చేయనట్లయితే జరుగబోయే కార్మికవర్గ పోరాటాలపై యజమానులకు, ప్రభుత్వానికి జనవరి 13 న ఈ ప్రదర్శనలు ఇచ్చింది నోటీసు మాత్రమే.

లక్నోలో

జనవరి 13 న లక్నో నగరంలోని వివిధ ప్రాంతాలనుండి బయలుదేరిన డజన్ల కొలదీ ప్రదర్శనలతోను, ప్రదర్శకులు ఇచ్చిన వినాదాలతోను లక్నోనగరం మారుమోగింది. ఈ ప్రదర్శనలన్నీ జిల్లా మేజిస్ట్రేట్ బంగాళాకు ఎదురుగానున్న పార్కుల చౌరువలో పెద్ద బహిరంగసభ జరుపుకున్నాయి

నగరంలోని కార్మిక సంఘాల ప్రతినిధులతోకూడిన సంఘర్షణసమితి ఇచ్చిన పిలుపు ననుసరించి ఈ ప్రదర్శనలు, బహిరంగసభలు జరిగాయి. బ్యాంకులు, జీవితబీమా, ఇంజనీరింగు, విద్యుచ్ఛక్తి, ప్రెస్, రసాయనిక, జవుళి పరిశ్రమల కార్మికు లందరికీ ఈ సమితిలో ప్రాతినిధ్యమున్నది.

ఉత్తరప్రదేశ్ బ్యాంకుఉద్యోగుల సంఘ అధ్యక్షుడు శ్రీ ఎస్ ఎన్. మిశ్రా ఈ బహిరంగసభకు అధ్యక్షత వహించారు శ్రీ హరీష్ తివారి, శ్రీ బాబూజాన్ తదితరులు ప్రసంగించారు, ఆ తరువాత కార్మికులదిమాండ్స్‌లో కూడిన మెమోరాండంను 8 గురు సభ్యులతో కూడిన కార్మిక ప్రతినిధివర్గం కమీషనర్‌కు సమర్పించారు.

చందన్, లక్నో జిల్లాలో మొహగా లాంటి ప్రాంతాలలోకూడ బహిరంగసభలు జరిగాయి ఈ బహిరంగసభ ప్రత్యేకత ఏమిటంటే కార్మికులుతోపాటు వేలాది రైతులు కూడ పాల్గొన్నారు. శ్రీయుతులు బాబూజాన్, గుప్తప్రసాద్, దుర్గామిశ్రా, జగదీష్ త్రివేది, కజీ ఎత్యుతులు ఆ బహిరంగ సభలలో ప్రసంగించారు.

కాన్పూర్, నగరంలోని 30 కార్మిక సంఘాల ఆధ్వర్యాన జనవరి 12 న ప్రర్యాణి వహించిన పెరేడ్ మైదానంలో పెద్ద బహిరంగసభ జరిగింది. గ్వాలియర్, దర్భనపూర్వమంది రెండు పెద్దప్రదర్శనలు ఈ బహిరంగ ప్రాంతానికి చేరుకున్నాయి. శ్రీ ఎస్. ఎస్. యూసఫ్, శ్రీ బాల్‌బరాసింగ్, శ్రీ హరబన్స్ సింగ్, శ్రీ రవిసిన్హా, శ్రీ జి. ఎస్. సిన్హాలు ఈ సభలో ప్రసంగించారు.

ఈ పెద్ద బహిరంగసభ జరిగే ముందు నగరంలోని అన్ని మిల్లులదగ్గర చిన్న చిన్న సభలు జరిగాయి.

కాన్పూర్‌లో

జనవరి 12న కాన్పూరుజిల్లాలోకూడప్రదర్శనలు, బహిరంగసభలు జరిగాయి శ్రీయుతులు నుల్తాన్ నియాజ్, హరబన్స్ సింగ్, విర్మల్ త్రిపాఠి, చంద్రజిత్ యాదవ్‌లు ఈ బహిరంగ సభలలో ప్రసంగించారు.

కులిందమహల్‌లో జనవరి 12 న జాతీయ హక్కుల దినాన్ని జరిపారు. ఆ సందర్భంలో జరిగిన పెద్ద ప్రదర్శనలలో వందదారి మిల్లు, సూనె, బ్యాంకుల, ఇంజనీరింగ్ పరిశ్రమలలోని వేలాది కార్మికులు పాల్గొన్నారు శ్రీయుతులు బ్రిజన్‌సింగ్, కె. పి నగర్, కె ఎస్ భట్, రామచరణ సింగ్‌లు ఈ బహిరంగ సభలో ఉపన్యసించారు.

అదే విధంగా మురాదాబాద్, ముజఫర్ నగర్, అలీఘర్, మీరట్, అజాంఖర్, గోరఖ్‌పూర్, ఆగ్రా, బార్లికి, నైనిటాల్‌లో గూడా ప్రదర్శకులు బహిరంగసభలు జరిగినట్టు వార్తలు వచ్చాయి.

ఆయగబోయేపోరాటాలకు ఉత్తరప్రదేశ్‌లో విపుల సన్నాహాలు జరుగుతున్నాయి ప్రాంతీయ కార్మికుల మహాసభ ఆగ్రా, మురాదాబాద్, గోరఖ్‌పూర్‌లో జరిగాయి. ఈ మహాసభలో శ్రీయుతులుకాశీశంకర్‌శుక్లా, రామ్ ఆస్రే, హరీష్‌తివారి, చంద్రజిత్ యాదవ్ తదితర కార్మిక నాయకులు ప్రసంగించారు.

రాష్ట్రంలో విస్తృతంగా పెల్లుబుకుతున్న ఈ ఉద్యమానికి ఒక నిర్మాణాత్మకరూపం, విధానం, రూపొందించేందుకు ఫిబ్రవరి రెండవ వారంలో కార్మిక సంఘాల మహాసభ జరిపేందుకు ఉత్తరప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నిబుపిచ్చింది.

పాంజిలో

జాతీయ కోర్కెల దినోత్సవ సందర్భంగా జనవరి 13 న వాస్కోడగామాలో పెద్ద బహిరంగసభ జరిగింది సూనెపరిశ్రమలు నౌకా నిర్మాణంలో పనిచేసే కార్మికులు, రైల్వే కార్మికులు ఈ బహిరంగసభలో పాల్గొన్నారు. దీనికి గెరాల్డు పెరీరా అధ్యక్షత వహించారు శ్రీ గజానన్‌పాటిల్ సర్వజన్‌సింగ్, ఎనిసెంట్ పెర్నాండజ్‌లు ఈ బహిరంగసభలో ప్రసంగించారు.

గోవా కార్మికులకు జనవరి 13 న మరొక ప్రాముఖ్యతకూడా కల్గిఉన్నది, రెండు సంవత్సరాలనాడు ఇదే రోజున గోవాలో మొదటి కార్మికసంఘం ఏర్పడింది. రిక్రెంచిమెంటుకు వ్యతిరేకంగా ఓకరేవు పనివారు తమ పనిని నిలిపివేశారు జనవరి 12 న ఓడరేవు పూర్తిగా స్తంభించి పోయింది. ఆ విధంగా మార్మగోవా ఓడరేవు కార్మికుల సంఘం, రవాణా కార్మికుల సంఘం ఈ పోరాటంనుండి ఏర్పడ్డాయి.

గోవాలో అత్యంత ప్రాముఖ్యంగల గనుల కేంద్రమయిన సన్‌వార్డెమ్‌లో జనవరి 12 న జరిగిన బహిరంగ సభకు వందలాది గని కార్మికులు దుర్భేద్యమైన అడవుల, కొండలలోను మార్గం చేసుకుంటూ హాజరయ్యారు. ఈ సభకు పెట్రిక్ పెర్మాంగిడ్ అధ్యక్షత వహించగా శ్రీ గెరాల్డు పెరీరా, శ్రీ సర్వజిత్ సింగ్‌లు ఉపన్యసించారు.

జాతీయ కోర్కెల దినాన్ని గోవాలోని స్వర్ణకారులుకూడ జరిపారు. పాంజిలో జనవరి 9 న, మార్గోవాలో జనవరి 10 న బహిరంగ సభలు జరిగాయి. శ్రీ శర్మారావు మోడ్‌కోయికర్, శ్రీ రాలో వర్లేకర్, శ్రీ నారాయణ్‌పాలేకర్‌లు ఈ బహిరంగ సభలలో ప్రసంగించారు. బంగారం కంట్రోలు నిబంధనలను ఉపసంహరించు కోవాలనే స్వర్ణకారుల పోరాటాన్ని జరపనున్న జనవరి 10 న గోవాలోని మార్కెట్ లన్నీ సగంరోజు హర్తాళ్ జరిపాయి.

గోవాలోని టాక్సీ, బస్సు డ్రైవర్లు కూడ ఈ విషయాలలో ఏమీ చెయకుండలేదు. కార్మికుల డిమాండ్లను సాధించేందుకు, అందులోను తమ ప్రత్యేక కోర్కెలయిన మోటారు వస్త్రుల తగ్గుదల, మోటారు విడిభాగాల వ్యాపారంపై ప్రభుత్వ యాజమాన్యంలై పోరాటాన్ని నడిపేందుకు వారు కూడ కార్యాచరణసమితిని ఏర్పరిచారు. ఈ కార్యాచరణ

విశాలాంధ్ర మహిళాభ్యుదయం

రచ :

నేటి వివాహ పద్ధతి; అందులోని లోపాలు

నేటి వివాహ పద్ధతి అందులోని లోపాలను వెదకాలంటే "గొంగడిలో అన్నం తిన్నా వెంట్రుకలు వచ్చినవ' ని అనుకున్న లటుంది. ఆడవాళ్ళు అగచాట్లు యేమిటాయని అంటే బాగుంటుందేమో! మాటలలో తప్ప పనులలో ఒకరి వివాహ పద్ధతిలోనే గాదు, మొత్తం ఆడవాళ్ల అవస్థలు వర్ణనాతీతమైనవి. కుటుంబ, మత, సాంఘిక దురాచారాలు, తరతమ భేదాలు స్త్రీలను "ఆడవాళ్ళ"నే చూస్తూ వున్నాయి. పేద, ధనిక తేడాలు కనిపించినంతవరకు సమాజంలో మానస్థానం స్త్రీలకు లభించడం కష్టం. మిడివలనను అనేక అవినీతులకు, చిన్న పాపులకు లోనై వాటిని భరించలేక ఆత్మహత్యలదారా వెళ్ళవలసివస్తున్నది. కులాని కో వివాహ పద్ధతి, మతాని కో వివాహపు తీరు నిస్సంతకాలం ఆడవాళ్ళకు అదరణ అచుదు. ఇది అన్న మాటలోనే 'యీడది' గాదన్న భావం కొట్టవచ్చినట్లు కన్పిస్తూవుంది. పుట్టిన పిల్లలు బ్రతికే గతులు ఆడదానికి లేవు. తన పుట్టుకను ఎక్కడ ఆ బ్రహ్మ వ్రాసిపెట్టాడో తెలియకుండానే పుట్టుకుంటాయి! స్త్రీ లను పెంగులుగా వర్ణించారు కవులు. లతలు, వారు ఒకరి ఆధారం లేకుండా తమ జీవితాన్ని వెళ్ళబుచ్చ లేరని మారిపోతారు. పెరుపచ్చిన ఆడపిల్ల ఇంట పడివుండడం, తల్లినండ్రులకు కంటకంగా తయారవుతుంది. వాళ్ళ బాధ్యతలను, బాధలను తప్పించుకోడానికి అందొచ్చిన సంబంధాలను అంటగట్టుతూవుంటారు. పిల్లల జీవిత బాధలను పోలించగల శక్తి, సామర్థ్యాలు కోల్పోతూ వుంటారు. పురాతనసంప్రదాయమనేది వచ్చిపోయినా కన్నా గిలి యెక్కువగా క్రమించి ఆదుర్దా వివాహాలు చేస్తూ వుంటారు. ఆ మూడు ముళ్ళు పడిన తర్వాత వదే యిడుపులను ఎవరి చూడగల తాహతు లేనంతవరకు అలాగే జరుగుతూవుంటుంది.

శాస్త్రీయవిజ్ఞానం పురకలుచేస్తూ విజయపథం అందుకొంటూవుంటుంది. దివిని స్వర్గమనే భ్రమ పటామాలను చేస్తూవుంది. అంతరిక్ష నౌకలేగాడు. గ్రహాంతరయానాలుచేస్తూ, పురాణగాథలన్నీ సందేహంత్రం లాంటి మన్ను కట్టు కథలని తేల్చి చూపుతూ న్నాయి.

మనవ పురాణాలు పుష్పకవిమాన విమానమిటి? ఆడదానిని అబలగా చిత్రించి, పంటి కుందేలుగా, బానిసగా, చేతగాని దిక్కుగా తయారుచేశాయి. పలలయని నిరూపించుకోగలశక్తిగల స్త్రీని అబలగా చిత్రిస్తానికి "పాతివ్రత్యం"అనే మహిమాయధాన్ని చేవ్రాలు. దానినిచూపి భయపెట్టారు. దాని మహిమను నిరూపిస్తానికి యెన్నో ప్రయోగాలుగా, పుస్తకాలల్లో చూపెట్టారు. ఉక్కు శిలగనగలను దిక్కంపజేశారు. త్రిమూర్తులను సహితం పనిచేయనట్లు చేశారు. కుష్టు రోగియైన భర్తను తన్నులో నెత్తిన పెట్టి వేశ్య యింటి కంపారు. శోకవృత్తంక్రింద శోకాన్ని వెళ్ళబుచ్చేశారు. పరుపేలోగమున ఇట్ట బూడదీస్తూ వుంటే పాస్తూవున్న భర్తలను దద్దమ్మలని తలంద యలేదు. పట్టుదలకొరకు తనను, రాజ్యాన్ని త్యజిద్దలను గోల్పోయి చివరకు తా గట్టిన పైనను అమ్మమన్నవానిని పల్లెత్తు మాట అనలేదు. జూదరియై రాజ్యాన్ని పాడుచేసి, అతనిలో అష్టస్థాల పాడుచేసి, చివరకు చీరలో సగం కోచుకుపోయిన చిపుక్కు మనలేదుగదా. అర్ధాయుషు వానిని అంటగట్టి దీర్ఘాయుషు వానినిగా చేసిమాపారు.

శ్రీమతి తగరంపూడి రాజ్యలక్ష్మి

వీటన్నిటికి స్త్రీ పుట్టి తట్టిబ్రైంది. ఆ పాతివ్రత్యమహిమాయుధంకొరకు పడరాని పాట్లు పడింది. చివరకు సహగమనానికి సహితం తల వాగ్గింది.

కాలం మారింది. స్త్రీ జనోద్ధారకులు వెలిశారు. పాతివ్రత్యమహి మాయుధాన్ని పగుల గొట్టి చూపెట్టారు. కానని లోకంలో దాని మహిమను చూపడం దేనికి? బ్రతికుండే దాని మహిమను పొందమని ప్రబోధించారు. రాజా రాంమోహనరాయ్ సహగమనాలను జీవ సమాధి చేశారు, మరెందరో మహానుభావు లుదయించారు, శారదాయాక్టులు తెచ్చారు. పునర్వివాహాలు ప్రోత్సహించారు. అనాథ శరణాయాలు పెట్టారు. విధవల పట్టాలు తెచ్చారు. స్వతంత్ర ప్రభుత్వం పాగుతూ వుంది. అన్ని వున్నా ఆడదాని బ్రతుకు అధోగతిలోనే వుంది. మాటలలో మహిళకు సమాన హక్కులు వచ్చాయి చేతలలో స్త్రీలకుతగు రక్షణలు కరువయ్యాయి, ధ్యేయంగా పాటించే ప్రభుత్వం రావాలి. పురాణ పారాయణ ప్రవచన పద్ధతులు వీడి, లౌకికతత్వం నూరిపోసే యంత్రాంగం గావాలి. మాటలలో, దట్టాలలోగాక, చేష్టలలో, కార్యరూపములో పాటించి సద్వినియోగ పరచే రాజ్యాంగం కావాలి. అనాదే అన్ని అరిష్టములతోపాటు నేటి వివాహపద్ధతి అందులోని లోపాలు అంతరించిపోతాయి. అవినీతులు ఆత్మహత్యలు అరుగంటి పోతాయి స్వయంవర వివాహ పద్ధతులు అమలులోకి వచ్చి ఆనంద జీవితాలు అనుభవించే అవకాశాలు గల్గుతాయి. నవసమాజ నిర్మాణంలో మహిళాభ్యుదయం కోరేవారు తమ రచనలను తదనుగుణంగా వెలువరించాలి. అలాంటి ప్రభుత్వం కొరకు అంతా ఆందోళన చేయాలి. వివాహ పద్ధతి అందులోని లోపాలను వివులంగా వివరించిన శ్రీమతి వై. కాయారమ్మగార్కి నా అభివందనాలు.

వివాహ వ్యవస్థకు వేరుపురుగు వరకట్నం

విశాలాంధ్ర పత్రికలో శ్రీ వై. కాయారమ్మగారు, నేటి స్త్రీ సమాజంలో జరుగుచున్న గాథలను, బాధలను, సంఘటనలను చక్కగా వివరించినారు, నేటి మన సమాజంలో స్త్రీలపూర్తిఅయిన సుఖ-సౌఖ్యములు లభించుట లేదు.

ఒక మహిళ, శాసనసభ్యురాలైనా, ఒక మహిళ పార్లమెంటు సభ్యురాలైనా, మహిళ ఒక దేశానికి ప్రధానమంత్రియైనా, ఒక మహిళ రోదసీయాత్రను చేసినా సరే నేటి సమాజంలో మూఢఆచారములు కలవారు స్త్రీలను నీచంగానే చూస్తూయున్నారు. యుగపురుషులైన వీరేశలింగం, తదితర సంస్కర్తలు చేసిన కృషి పూర్తిగా ఫలించాలి, స్త్రీలకు విద్య - ఉద్యోగం మొదలగువాటిలో పూర్తి అవకాశ మివ్వాలి, అనాదే మన సంస్కర్తలు ఆశించిన ఆశలు - ఆశయాలు, నిజమవుతాయి. శ్రీ కాయారమ్మగారు వ్రాసినట్లు, భయంకర వరకట్నాల బాధలకోసం, తమ జీవితాలకు సుఖ - సంతోషము లేక, కొంతమంది యువతులు తమ జీవితాలనే బలిచేస్తున్నారు. విద్యావంతులయిన మహిళలు - నాగరికత కలిగిన యువతులు ఈ సమస్య పరిష్కారం కోసం తీవ్రమైన కృషి చేయాలి. ప్రపంచం మారిపోతున్నా ఈ సమస్య పరిష్కారంకాకపోవడం, మహిళా లోకానికే తీరని కళంకం. భయంకర వరకట్నాల బాధనుండి విముక్తికై తీవ్రకృషి చేయాల్సిన అవసరం ఎంతైనా కలదు.

—పేరేటి దుర్గాశేషు, సామర్లకోట.

పోలీసు ఆటల పోటీలు

నెల్లూరు, జనవరి 16

ఆంధ్రప్రదేశ్ స్టేట్‌పోలీసు హైద్రాబాద్ టాటూటీంవారు నెల్లూరు పోలీసు పరేడ్ మైదానంలో యీ నెల 14, 15 తేదీలలో దక్కటి ప్రదర్శన యిచ్చారు. తమ టీములో పోలీసులు, పోలీసు కుటుంబాలకు చెందిన అనాథబాలురు మొత్తం అయిదువందల మంది వున్నారు. అందమైన రకరకాల యూనిఫారం దుస్తులతో శుభదాలు ప్రదర్శించిన హైద్రాబాద్ బ్యాండ్, తాజ్‌మహల్, లోటస్ ప్రదర్శన, మోటారుసైకిళ్ళపై జరిపిన సాహసకృత్యాలు రైఫిలు ప్రదర్శనలు, కాగడాల కవాతు బాలా బాగుండినవి. ఎనిమిదిసంవత్సరములు మొదలుకొని పదిహేనేండ్ల లోపు వయస్సుగల అనాథబాలురు యిచ్చిన ప్రదర్శనలుకూడా మూడ ముద్రపడగావున్నవి. ఈ ప్రదర్శనలు పట్టణంలోని వేలాదిప్రజలుచూచి సంతోషించారు. ఇన్ని వందలమంది పోలీసుయువకులు యింత దక్కటి ప్రదర్శన లిచ్చి నందుకు మెచ్చుకుంటూ నెల్లూరు పురప్రముఖులలో ఒకరైన శ్రీ రేణాల లక్ష్మీనరసారెడ్డిగారు ఆ అనాథబాలురు మొత్తానికి మొత్తం యూనిఫారం దుస్తులు కుట్టించి యిస్తానని ప్రకటించారు. (వి. వి)

శ్రీమతి తగరంపూడి రాజ్యలక్ష్మి

విమాన సాంకేతిక శిక్షణ పొందుతున్న క్యూబా స్త్రీలు

క్యూబాలో నేడు స్త్రీలు అన్ని రంగాలలోను ముందుజవేస్తున్నారు. దేశంలో నిరక్షరాస్యత తొలగించడానికి వారు వయోజన విద్యాసాక్షరాలల్లో పనిచేస్తున్నారు. అంతేకాక ఆధునిక పారిశ్రామిక, సాంకేతిక శిక్షణను కూడా పొందుతున్నారు.

ఇదివరకు హవానా అంతర్జాతీయ విమానాశ్రయం కాలాకు భవనంలో ఇప్పుడు ఒక విమాన సాంకేతిక శిక్షణకేంద్రం నడుస్తూంది. మొదటి సంవత్సరం అయిన తరువాత వీరందరు స్కాలర్‌షిప్ విద్యార్థి దశనుండి 'కార్మిక విద్యార్థులు"గా తయారవుతారు. వీరికి విమానాశ్రయంలో పనివారుగా జీతాలిస్తారు.

మొదటి సంవత్సరం 11 మంది తమ శిక్షణలో ఉత్తీర్ణులయ్యారు. వీరు ఒక పైపున విమానాశ్రయంలో పనిచేస్తూ రెండవ పైపున విద్యార్థులకు శిక్షణకూడా యిస్తుంటారు.

అంగలూరులో కవిరాజు వర్ధంతి

గుడివాడ, జనవరి 17

ప్రఖ్యాత విమర్శకుడు, ప్రముఖ సంఘసంస్కర్త శ్రీ కవిరాజు త్రిపురనేని రామస్వామిగారి 21 వ వర్ధంతిసభ ఆయన స్వగ్రామమైన కృష్ణాజిల్లా అంగలూరులో గ్రామ "కవిరాజ సాహిత్య విహార్" ఆధ్వర్యాన నేడు విజయవంతంగా జరిగింది.

పాయంత్రం శ్రీ రామస్వామిగారి చిత్రపటం బ్యాండ్ వాద్యాలతో ఊరేగించబడింది. రాత్రి బాలుర హైస్కూలులో కరతనాట్యాచార్య శ్రీ బి. వి. నరసింహారావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. తొలుత శ్రీ కొడాలి ఉమామహేశ్వరరావు కవిరాజుపై తాను వ్రాసినవి గానంచేశారు. గుడివాడ "కవిరాజ విహార్" బాలురు కృతజ్ఞతాభివందనాలు చదివారు, డా॥ యేజళ్ళ రామకృష్ణగారు ప్రారంభోపన్యాసం చేశారు. శ్రీ జొన్నా వీరనరేంద్రదేవ్, శ్రీ తాతినేని సీతారామయ్య, శ్రీ దుగ్గిరాల రామకృష్ణయ్య, శ్రీ దుగ్గిరాల పూర్ణయ్య, శ్రీ దుగ్గిరాల త్రివిక్రమరావు, శ్రీ ఎన్నేని గోపాలకృష్ణయ్య, శ్రీ సూరవనేని శోభనరావు, డా॥ టి. వెంకటేశ్వరరావుగార్లు ప్రసంగిస్తూ, కవిరాజు ధీరోదాత్త కృషి వివరించారు.

అనంతరం యువకగవతార్ శ్రీ నాగినేని నాగేశ్వరరావుగారు "యోగివేమన" కథా కాలక్షేపం చేశారు.

ఉరవకొండ తాలూకా స్వర్ణకార సంఘం

ఉరవకొండ, జనవరి 16

అనంతపురంజిల్లా ఉరవకొండ తాలూకా స్వర్ణకారులు శ్రీ ఎ. ఎస్. మహబూబ్‌సాబ్ అధ్యక్షతను 10 న సమావేశమై ఈ క్రింది వారిని కార్యనిర్వాహకవర్గంగా ఎన్నుకొన్నారు, అధ్యక్షులు : శ్రీ ఎ. యస్. మాబు సాబు ఉపాధ్యక్షులు : శ్రీ కొత్తబుశెప్ప, కార్యదర్శి శ్రీ కె. ఖాజాహుసేన్ సాహెబ్, సహాయ కార్యదర్శి వి. హుసేన్‌సాహెబ్, కోశాధికారి. మహమ్మద్ హుసేన్‌సాహెబ్.

బంగారు కంట్రోలువల్ల బ్రదుకుదెరువు కష్టమైన స్వర్ణకారులకు ప్రభుత్వం తగు సహాయం చేయాలనీ, పంచాయతీ బోర్డువారు యిటువంటివారికి ఇండ్లగుత్తలు మినహాయించాలనీ, రైనెన్సులు తొందరలో యివ్వాలనీ తీర్మానించారు.

సమావేశానికి తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ టి. రంగన్న, శ్రీ పి. హనుమంతగాట్లు హాజరయ్యారు. (వి. వి.)

నాగార్జునసాగర్ పనివారిసమ్మె వాయిదా

చీఫ్ ఇంజనీరు జవాబుపై కార్మికుల నిర్ణయం

విజయపురి, జనవరి 20

నేడు ప్రారంభం కావలసివున్న నాగార్జున సాగర్ ప్రాజెక్టు పనివారి సమ్మె కాలనిర్ణయం లేకుండా వాయిదా పడింది. తమ కోర్కెలకు చీఫ్ ఇంజనీరు ఇచ్చిన జవాబు దృష్ట్యా అధికారులకు వ్యవధి యివ్వడం సమంజసమనే అభిప్రాయంతో వ్రస్తుతానికి సమ్మె వాయిదావేయబడిందనీ,పనివారు యథాతథంగాపనులకు పోవాలనీ యూనియన్ ఆదేశించింది.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కార్మికుల కోర్కెలపై ఎంత కాలంగానో ఆందోళన సాగుతూవుంది. అనేకవార్లు రాయబారాలు, విజ్ఞప్తులందజేసినవిదన. అప్పటికీ ప్రభుత్వం పరిష్కారం చూపకపోయినందువల్ల, తుదకు సమ్మె నోటీసు ఇవ్వబడింది. జనవరి 20 తేదీన సమ్మె ప్రారంభించబడుతుందని కూడా తెలియజేయబడింది. సయంక్త సమావేశాలు, సంప్రతింపులు అనేకం జరిగాయి. కార్మికమంత్రికి ప్రత్యేకంగా వివరించబడిందికూడా.

పనివారి కోర్కెలలోని ప్రధానమైన ఆర్థిక సమస్యలకు సంబంధించినంతవరకు కేంద్రప్రభుత్వస్థాయిలో కంట్రోలుబోర్డు అర్థరాత్రి చేయబడినంతవరకూ చీఫ్‌ఇంజనీర్ తానుగా ఏమీ చేయజాలనని, తన అధికార పరిధిలోనుగా నిర్ణయింపబడగలిగిన వాటిని మాత్రం పరిష్కరించగలుగుతానని, ప్రభుత్వ నిర్ణయాలు అమల్చేవరకూ వ్యవధికావాలనీ, యీ దృష్టితో మొత్తం సమస్యలపై జవాబు సంపుతానని చీఫ్‌ఇంజనీర్ చెప్పారు.

2-1-1964 తేదీల సెంట్రల్‌వర్కుషాపు వర్కర్సు యూనియన్ ప్రధాన కార్యదర్శికి వర్కుషాప్స్ సూపరింటెండెంట్ జవాబు పంపుతూ, లేబర్ కమీషనరు యీ సమస్యను పరిష్కరించి సమావేశం ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. కాబట్టి మీరు సమ్మె ప్రారంభించవద్దని కోరుతూ వ్రాశారు.

తదుపరి 16-1-1964 తేదీన ఎంప్లాయిస్, లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శికి సమ్మెనోటీసులోని కార్మిక కోర్కెలమీద సమాధానంగా చీఫ్‌ఇంజనీరు వ్రాసిన లేఖలో తమ అభిప్రాయాలను వివరించారు.

వర్కుషాప్స్ సూపరింటెండెంట్ వ్రాసిన జవాబులోనూ, చీఫ్ ఇంజనీర్ వ్రాసిన జవాబులోనూ - యీ రెంటిలోనూ కూడ యీ దిగువ విషయాలు వ్రాశారు.

(1) కరువుభత్యాన్ని పెంచడము (2) కూలి రేట్లు పునర్నిర్ణయించడము (3) ప్రావిడెంట్ ఫండ్ చట్టాన్ని అమలుపరచడము (4) చౌకదిళాలు పెట్టడము (5) రిగ్గర్లకు రు 5 ల ఇంక్రిమెంటు యివ్వడము (6) వర్కు చార్జ్ ఉద్యోగులకు సిక్‌లీవులు మంజూరు చేయడము (7) రోజు కూలికార్మికులకువేజ్‌బోర్డులు ఇవ్వడము (8) ఇండ్ల వసతి లెనివారికి ఇంటిఅద్దె అలవెన్సు యివ్వడము (9) జాయింటు సెగ్రేషియేటింగ్ మెమరాండ్రి ఏర్పాటు చేయడము వగైరా యీ సమస్యలను పరిశీలిస్తున్నామనీ వీటిపైఅధికార వర్గాలతో సంప్రదిస్తున్నామనీ, ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయనీ వ్రాశారు.

ఈ మొత్తం పరిస్థితుల దృష్ట్యా అధికారులకూ, మంత్రి వర్గానికీ మరికొంత వ్యవధి యివ్వడమే సమంజసమని కార్యావరణ సమితి భావించింది. అందువల్ల సమ్మెఅభిప్రాయంవదలకుండగనే జనవరి 20 వ తేదీన ప్రారంభించాలనుకున్న సమ్మెమ వాయిదా వేశారు.

"పదుద్దేశంతో యిచ్చిన ఈ వ్యవధిని ప్రభుత్వంసద్వినియోగం చేస్తుందనీ, కార్మికులు కోర్కెలను అమలుపరుస్తుందనీ ఆశిస్తున్నాం." అని నాయకులు ప్రకటించారు.

పొట్టి శ్రీరాములు స్మారక పోటీలు

సర్వారావుపేట కళాశాలలో వక్తృత్వ బహుమతులు

సర్వారావుపేట, జనవరి 20

ఈ సంవత్సరము జనవరి 30 వ తేదీ సర్వోదయ దిన సందర్భమున, అమరజీవి పొట్టి శ్రీరాములుగారి స్మారకముగ కళాశాలల విద్యార్థులకు వక్తృత్వ పోటీలు జరుపదల చామనీ. ఇందులో మొదటి బహుమతిగా స్వర్ణ పతకము, రెండవ బహుమతిగా గ్రంథములు యివ్వబడుతాయనీ, అర్హులైనవారికి ప్రత్యేక బహుమతులను ఇస్తామనీ ప్రకటిస్తూ పొట్టి శ్రీరాములు స్మారక నిధికార్యదర్శి ఆంధ్రలోని కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు తమ తమ కళాశాల తరపున ఒక విద్యార్థిని పంపిన వలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈ పోటీలలో ఆంధ్రప్రదేశమందలి అన్ని రకములైన కళాశాలేతరవిద్యార్థులుపాల్గొనవచ్చును. పోటీలో పాల్గొను విద్యార్థి పేరు జనవరి 28 వ తేదీలోగా కార్యదర్శికి చేరవలయును. వివరయము జనవరి 30 వ తేదీ ఉదయం 10 గంటలకు ఎస్. ఎస్. ఎస్. కళాశాల నోటీసు బోర్డులో ప్రకటింప బడుతుంది. జనవరి 30వ తేదీ సా॥ 3-30 గంటలకు కళాశాల క్రీడా వినోదమందిరమున వక్తృత్వ పోటీలు జరుగుతాయి.

పోటీలో పాల్గొను విద్యార్థి తమ కళాశాల ప్రిన్సిపాల్ వద్దనుండి పరిచయ పత్రమును తీసికొని రావలయును. వక్తృత్వ సమయమున మైక్ ఉపయోగించ కూడదు, ప్రతి అభ్యర్థికి ఏడు నిమిషములు సమయము మాత్రమే ఇవ్వబడుతుంది.

స్మారకనిధి తరపున అభ్యర్థులకు వసతి, భోజన సౌకర్యములు చేయబడుతాయి. ఒక ప్రయాణపు శివతరగతి రైలుబార్జి యివ్వబడుతుంది.

శిస్తు తగ్గించనిచో పన్ను కట్టేది లేదు

తాసిల్దారుకు వేపిగుంట గ్రామస్తులమెమొరాండం

చింతలపూడి, జనవరి 16

చింతలపూడి తాలూకా అఖిలపక్ష రైతు సంఘ సమావేశము శ్రీ ఎ. నరసింహార్యులు గారి అధ్యక్షతన జరిగింది. కార్యవర్గానికి 8 మందిని ఎన్నుకొన్నారు, మరి కొంతమందిని కో - ఆప్టు చేసుకొనుటకు తీర్మానించారు.

రాష్ట్ర అఖిలపక్ష సమితి ఆదేశానుసారము అధికశిస్తు చట్టాన్ని ఉపసంహరించుకో పోయినచో, 64 సంవత్సరానికిక్రిందటవలసిన శిస్తుకట్టదలచ లేదనితెలుపుకూ ప్రభుత్వానికి విజ్ఞప్తి పత్రాన్ని సంపుటకు సభలో తీర్మానించారు.

అప్పటికప్పుడే, వేపిగుంట గ్రామస్తులు చొరవతీసుకొని ఆ విషయాన్ని తెలుపుకూ విజ్ఞప్తి పత్రాన్ని తాసిల్దారుకు అందజేశారు.

తాలూకా కార్యవర్గ సమావేశం తిరిగి జనవరి 21 తేదీ జరుగనున్నది. (వి. వి.)

మైకాగనిలో కార్మికుని మృతి

గూడూరు, జనవరి 18

నెల్లూరుజిల్లా తుమ్మలతలపూరు దగ్గరగల గౌరీ శంకరపైకా గనిలో జరిగిన ప్రమాదంవల్ల జనవరి 11 న ఒక కార్మికుడు మరణించాడు. (వి. వి)

'శుష్క-ప్రియాలతో సోషలిజం రాదు'

సామర్లకోట చక్కెర కార్మిక సభలో శ్రీ కె. ఎల్. నరసింహం వివరణ

సామర్లకోట, జనవరి 16

బ్యాంకులను, విదేశీవ్యాపారాన్ని జాతీయం చేయాలని అనాదే నిజమైన సోషలిజం ఏర్పడుతుందనీ, శుష్క-ప్రియాలతో లాభం లేదనీ, యీఆందోళనకు ప్రభుత్వం దిగిరాకపోతే ఫిబ్రవరి నెలలో దేశవ్యాపిత సమ్మెకు కార్మిక వర్గం సిద్ధంగా వుండాలనీ ఎ. పి. టి. యు.సి. అధ్యక్షులు శ్రీ కె. ఎల్. నరసింహం (ఎం పి) గారు సామర్లకోట చక్కెర కార్మిక సభలో ఉద్బోధించారు.

తూర్పు గోదావరిజిల్లా సామర్లకోట దక్కన్ సుగర్ ఆల్కారీ కంపెనీ కార్మికుల వార్షిక మహాసభ 13 వ తేదీన యూనియన్ ఆఫీసులో అధ్యక్షులు శ్రీ ఉండవల్లి నారాయణమూర్తిగారి అధ్యక్షతన జరిగింది.

శ్రీ కె. ఎల్. నరసింహం, జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ యు తులు ముళ్ళపూడి సూర్యనారాయణ, చిట్టూరి ప్రభాకర చౌదరి, జి. బాలాజీదాసు ప్రభృతులు సమావేశంలో పాల్గొన్నారు.

యూనియన్ వార్షిక నివేదికను, ఆడిట్ రిపోర్టును కార్యదర్శి శ్రీ సత్తిరాజు ప్రవేశపెట్టారు.

వివిధ సమస్యలపై చర్చల అనంతరం మూరన సంవత్సరానికి ఈ క్రింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

శ్రీ ఉండవల్లి నారాయణమూర్తి (అధ్యక్షులు), శ్రీయుతులు కందా సుబ్బారావు, అర్. జోబాయ్, (ఉపాధ్యక్షులు) శ్రీ తర్లం పూడి సత్తిరాజు, (కార్యదర్శి) శ్రీ ముత్యాల భానోజీరావు (సహాయ కార్యదర్శి). శ్రీ పిట్టా జకరయ్య (కోశాధికారి), మరో ఇరవై మంది కార్యవర్గ సభ్యులు.

సాయంత్రం శ్రీ ఉండవల్లినారాయణమూర్తి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది.

సభలో శ్రీ కె. యల్. నరసింహం ప్రసంగిస్తూ బొంబాయికార్మిక మహాసభలో సూచించినట్లు వెంటనే కార్మికులకు, ఉద్యోగులకు పాతిక శాతం జీతాలు పెంచాలనీ. పాతిక శాతం నిత్యజీవితావసర వస్తువుల ధరలు తగ్గించాలనీ, లాభనష్టాలతో నిమిత్తం లేకుండా బోనసులు ఇవ్వాలనీ కోరారు.

శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ మాట్లాడుతూ, గత సంవత్సరం రైనాడి కాలంలో కార్మికవర్గం భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు నాయకత్వాన దేశరక్షణకు, అధికోత్పత్తికి సరుకులిగించి కదిలిందన్నారు. అలాగే రైతాంగంకూడ అధికసమ్మలభాన్ని మోకాయనీ, భూమిశిస్తుకు వ్యతిరేక ఉద్యమాన్ని వాయిదా వేశారనీ తెలిపారు, దరిమిలా వస్త్రులభారం, అధికధరలు విపరీతంగా పెరిగినా ప్రభుత్వానికి పట్టలేదనీ. అందుకనే అటు కార్మికవర్గం, ఇటు రైతాంగం తమ కోర్కెలకై కదిలా రన్నారు. ఇవి ఒకదాని కొకటి ఆదదండలుగా వుండి ముందుకెళ్లాల్సి వుందన్నారు.

అనంతరం శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి, శ్రీ డి. పార్థసారథులు కూడా ప్రసంగించారు.

తరువాత హనుమేనపురం యువజన ప్రదర్శనాట్యమండలి వారిచే 'నిరపరాధి' నాటకం ప్రదర్శింపబడింది. (వి. వి.)

రాజమండ్రిలో నివేదితా కిశోర విహార్ ప్రారంభం

రాజమండ్రి, జనవరి 15

30 వేల రూపాయల ఖర్చుతో ఇక్కడ నిర్మించిన నివేదితా కిశోరవిహార్ చిన్నపిల్లల స్కూలు నూతన భవనానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సీలం సంజీవరెడ్డి నిన్న సాయంకాలం ప్రారంభోత్సవం చేశారు." ప్రభుత్వం నడిపే స్కూళ్ళలో మెకానికల్‌గా అంతా జరిగిపోతుంది. ప్రమాణాలు దాగుండటంలేదు. ప్రయివేటుగా నడిచే స్కూళ్ళలో ముఖ్యంగా రామకృష్ణమిషన్ నడిపే స్కూళ్ళలో ప్రమాణాలు, ఫలితాలు కూడా బాగుంటున్నాయి. బాగా నడిచే స్కూళ్ళను ప్రోత్సహించడమే ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి అన్నారు.

తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు శ్రీరాం, కె. వేపా అధ్యక్షత వహించారు.

స్కూల్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి అద్దేపల్లి వివేకానందదేవి స్వాగత వక్త్రం ముఖ్యమంత్రికి సమర్పించారు.

హెడ్‌మిస్ట్రెస్ శ్రీమతి కంచమర్తి శకుంతల నివేదిక సమర్పిస్తూ ఈ స్కూలు 1953 లో ఒక ఉపాధ్యాయుని, 10 మంది బాల బాలికలతో అరంభమయిందనీ, నేడు దీనిలో 280 మంది బాలబాలికలు, 11 మంది ఉపాధ్యాయవర్గం ఉన్నదని చెప్పారు.

శ్రీమతి దేవరాయ శేషు వందన సమర్పణ గావించారు. (వి.వి.)

నందికొట్కూరు తాలూకా స్వర్ణకార మహాసభ

అత్మకూరు, జనవరి 16

కర్నూలుజిల్లా నందికొట్కూరు తాలూకా స్వర్ణకార మహాసభ అత్మకూరులో జిల్లా సంఘాధ్యక్షులైన శ్రీ ఎం. రామయ్యవర్మగారి అధ్యక్షతను జనవరి 9, 10 తేదీలలో జరిగింది. ఈ మహాసభలో రాష్ట్ర సంఘాధ్యక్షులు శ్రీ ఎం. వీరాచారిగారు కూడా పాల్గొన్నారు.

9 వ తేదీన జరిగిన ప్రతినిధుల సభలో తాలూకా వివిధ ప్రాంతములనుండి సుమారు 100 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

10 వ తేదీనాడు మహాసభను అత్మకూరు సమితి ఉపాధ్యక్షులు శ్రీ కె. అక్కిరాజుగారు ప్రారంభించారు.

అత్మకూరు పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పద్మనాభాచారి మాట్లాడిన తర్వాత వెలుగోడు పంచాయతీ అధ్యక్షులు శ్రీ సుదర్శన వర్మగారు మాట్లాడుతూ అనలు ఉన్న సమస్యలనే పరిష్కరించలేక సతమతమవుతుండగా, ప్రభుత్వం అనవసరంగా బంగారు కంట్రోలు చట్టమును ప్రవేశపెట్టి లక్షలాది స్వర్ణకారులకు వృత్తిని పోగొట్టిందని విమర్శించారు.

తరువాత రాష్ట్ర సంఘాధ్యక్షులు శ్రీ వీరాచారి, శ్రీ దోరణాల వెంకటరత్నం, శ్రీ శివభాష్యం గార్లు కూడా మాట్లాడిన తర్వాత తీర్మానాలను ఆమోదించారు.

ఈ క్రింది వారితో తాలూకా స్వర్ణకార సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు శ్రీ సి. వెంకటయ్య, ఉపాధ్యక్షులు శ్రీ మీర్ మెహబూబ్, శ్రీ కె. రామసుబ్బయ్య, కార్యదర్శి శ్రీ సి. ఎ. హృషికేశవర్మ, సహాయ కార్యదర్శులు శ్రీ వి. వెంకటసుబ్బన్న, మీర్ సాబిక్, కోశాధికారి శ్రీ సి. ఓబుకపతి, ఇంకా 9 మంది సభ్యులు.

రేబాల

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా రేబాల గ్రామంలో సంక్రాంతి సందర్భంలో యీనెల 14, 15 తేదీలలో అటల పోటీలు జరిగినవి. చెదురుగుదు. డాడ్జింటన్ టీములు 14 పాల్గొన్నాయి. గెలిచినవారికి 15 వ తేదీన బహుమతులు ఎందాడు. ఈ సభకు డాక్టరు సీతారామరావుగారు అధ్యక్షత వహించారు. డాక్టరు కె. శేషారెడ్డిగారు ఉపన్యసించారు.

అల్లూరి సీతారామరాజు నాటకం

పాలకొల్లు, జనవరి 18

ఈరోజునపాలకొల్లు దేవుని హాలులో శ్రీ పడాల రామారావు రచించిన "అల్లూరి సీతారామరాజు" నాటక ప్రదర్శన జరిగింది.

ప్రదర్శనానికి పుర ప్రముఖులు, నరసాపురం తాలూకా ప్రముఖ కాంగ్రెసువాదులూ అనేకమంది విచ్చేసి, తమ అభినందనలను వ్యక్తం చేశారు.

పాలకొల్లు చైర్మన్ శ్రీ సూర్యారావు, ప్రముఖ కాంగ్రెసువాదులు శ్రీ సామంతపూడి అప్పలరాజు, అందే పిచ్చయ్య, శ్రీ బల్లా రాజా మొదలైన పెద్దలు, వివిధ గ్రామాల సొసైటీల అధ్యక్షులు, ఉదారంగా సహాయంచేసి, తోడ్పడినందుకు శ్రీ పడాల తన అభివందనాలను తెలియజేశారు.

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పట్టప్రదానోత్సవం

తిరుపతి, జనవరి 20

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయపు ఏడవ కాన్వొకేషన్ ఫిబ్రవరి 1 వ తేదీన జరుగుతుంది.

జనరల్ ఎస్. ఎమ్. శ్రీ నగేష్ అధ్యక్షత వహిస్తారు. జెస్టిస్ కె. సుబ్బారావు (సుప్రీం కోర్టు జడ్జి) ఉపన్యసిస్తారు.

ఏడుకొండల వేంకటేశుని నవంబరు నెల రాబడి రూ. 6,88,713,

సంతాపం

చిలకలూరిపేట, జనవరి 18

ఇండియన్ టుబాకో డీలర్సు ఎసోసియేషన్ వారు - న్యూ డీలక్స్ ఏజన్సీస్ ఆఫీసులో జనవరి 16 న సమావేశమై కారుప్రమాదములో విషాద మరణమునకు గురియైన శ్రీ వాసిరెడ్డి సీతావతిగారికి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబమునకు సానుభూతిని తెలియజేశారు.

గ్రామలక్ష్మి శిక్షణా శిబిరం

సోంపేట, జనవరి 18

సోంపేట పంచాయతీ సమితి కంచెలి గ్రామములో గ్రామలక్ష్మి శిక్షణ శిబిరమునకు నిన్న ఉదయము సమితి అధ్యక్

రేడియో

గురువారం, జనవరి 23
శక 1885 మాఘ 3

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం; 6-35 ప్రసార విశేషాలు; 6-40 అం. వా: 6-45 భక్తిరంజని: శ్యామశాస్త్రి కృతులు; 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె. వా: 7-15 తరంగం; 7-30 ఎస్. గోవిందరాజన్. 8-00 అం. వా: 8-15 దేశభక్తి గేయాలు. 8-30 క్లారినెట్; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 10-25 రన్నింగ్ కామెంటరీ; 11-40 మాధ్యమిక పాఠశాలలకు; 12-10 భారతదేశం - చైనాభూతం; 12-20 గానసుధ; 12-30 హై. రిలే; 1-00 క్లారినెట్; 1-30 ఫిల్మ్‌సంగీతం. 1-40 హిం. వా: 1-50 తె. వా: 2.00 విరామ సంగీతం; 2-10 క్రికెట్ కామెంటరీ; 3-15 సమాప్తి.

ప్రత్యేక ప్రసారం

3-35 క్రికెట్‌కామెంటరీ; 5-05 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా: 6-15 నేటి విశేషం; 6-20 గ్రామస్థుల కార్యక్రమం; 7-00 తె. వా: 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 హై. రిలే; 7-40 విరామసంగీతం; 7.45 మ. రిలే. 8-30 ధి. రిలే; 8-40 లలిత సంగీతం; 8-55 ప్రస్తుతాంశం. 9-00 అం. వా: 9-15 అగ్గమునూ 9.25 లలితసంగీతం; 9-30 హై.రిలే; 10-30 అ. వా. 10-35 సమాప్తి - జనగణమన.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం. కార్యక్రమ వివరణ; 6-40 అం: వా: 6-45 వి. రిలే; 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా: 7-15 తమానపుపాట; 7-20 సంగీతశిక్షణ(హిందీ). 7-30 లలితసంగీతం; 7-45 ఎం. ఎస్. సుబ్బులక్ష్మి; 8-00 అం. వా: 8-15 వి. రిలే; 8-30 వి. రిలే; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 10-40 రన్నింగ్ కామెంటరీ; 11-40 వి. రిలే; 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ). 12-30 కార్మికులకు; 1-00 పిల్లలకు (ఉర్దూ); 1-30 లలిత సంగీతం; 1-40 హిం. వా: 1-50 తె. వా: 2.00 హై. వి. రిలే; 2-10 ఉ. వా: 2-20 హై. వి. రిలే; 2-30 విరామ సంగీతం; 2-35 క్రికెట్ కామెంటరీ; 3-50 సమాప్తి.

4-05 క్రికెట్ కామెంటరీ; 5-15 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం.వా: 6-15 ప్రస్తుతాంశం; 6-20 చహర్‌సహర్ (ఉర్దూ); 7-00 తె. వా: 7-15 మరాటీ శ్రోతలకు; 7-30 హై. వి. రిలే; 7-45 మ. రిలే. 8-30 ధి. రి; 8-40 విరామ సంగీతం; 8-45 శాస్త్రీయ సంగీత్; 8-55 ప్రస్తుతాంశం; 9-0 అం. వా: 9-15 ఉ. వా: 9-30 అంతరగ్రహ (నాటిక, తెలుగు); 10-30 అం. వా: 10-35 సమాప్తి. జనగణమన.

హైదరాబాద్ - బి

కడప
352.1 మీ (1190 కిలోసై)

విశాఖపట్నం
322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 8-30 వరకు

39.42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై. వి. రిలే; 7-45 సమాప్తి.

8-00 హై. వి. రిలే; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 10-40 హై. ఎ. రిలే; 12-10 కనకవల్లి మహాలింగం; 12-30 హై. ఎ. రిలే; 1-00 వాద్యకదంబం; 1-30 హై. వి. రిలే; 2-00 వీణ; 2-30 హై. ఎ. రిలే; 3-50 సమాప్తి.

4.05 హై. ఎ. రిలే; 5-15 సమాప్తి.

సాయంత్రం: 6-00 హై. ఎ. రిలే; 6-20 గ్రామస్థులకు; 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు; 7-30 శ్రీరాంగ సమీక్ష; 7-40 ఏ రామ సంగీతం; 7-45 హై.ఎ.రిలే; 8-45 రవీంద్ర గీతాలు; 8-55 హై. ఎ. రిలే; 9-15 అంగ్లమున; 9.25 విరామసంగీతం; 9-30 హై. ఎ. రిలే; 10-35 సమాప్తి - జనగణమన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 అం. వా: 6.45 మంగళ గానం; 7-00 తె. వా: 7-15 సంగీతమంజరి; 7-30 మ. ఎ. రిలే; 8-00 అం. వా: 8-15 సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)
41.90 మీ (7160 కిలోసై)

మధ్యాహ్నం: 12-00 కార్మికులకు; 12-30 విరామ సంగీతం; 12-35 మ. ఎ. రిలే; 1-00 కదంబం; 1-30 అం. వా: 1-40 గీతమంజరి; 1.50 తె. వా: 2-00 మధురగీతం; 2-10 ఉ॥ పాఠశాలలకు; 2-40 సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం. వా: 6-05 మద్రాస్ ఎ రిలే; 6-20 వాతావరణ నూచన. స్థానిక ప్రకటనలు (ఆంగ్లం); 6-30 కార్యక్రమ వివరణ (తమిళం); 6-35 శాంతిపురం తె. నాగశయనం; 7-00 తె. వా: 7-15 వీణ. గోటువాద్యం; 7-30 జయలక్ష్మి బాలసుందరం; 7-45 వేణువు. 8-30 శ్రోతలుకోరినపాటలు; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా: 9-15 అంగ్లమున; 9-30 అఖిలభారత నాటక కార్యక్రమం (తెలుగు); 10-35 సమాప్తి - జనగణమన.

సత్యాగ్రహానికై సైకిల్ ప్రచారదళం

పశ్చిమ గోదావరిలో గ్రామగ్రామాన పోరాట సందేశం అందజేత

తణుకు, జనవరి 18

పశ్చిమ గోదావరి జిల్లాలో అఖిలపక్ష కార్యాచరణ సమితి ఆధ్వర్యాన జిల్లా అంతటా సైకిళ్ళపై ప్రచారం చేస్తూ, ఒకదళం బయలు దేరింది.

వీరు ఏలూరు నుండి సైకిళ్ళపై బయలు దేరి పగలు గ్రామాలలో గ్రూపు మీటింగులు, నినాదాలు యిస్తూ ప్రచారం చేస్తున్నారు. రాత్రి బహిరంగ సభలు జరుపుతున్నారు. ఈ విధంగా ఏలూరు, తాడేపల్లిగూడెం, భీమవరం, నర్సాపురం, తాలూకాలు పూర్తిచేసుకొని 15 తేదీన తణుకు తాలూకా వచ్చారు. ఇలపర్రు, నిడ్దాంతము, వడలి గ్రామాలలో గ్రూపు మీటింగులు జరిగాయి. రాత్రి పెనుగొండలో బహిరంగసభ జరిగింది. 16 వ తేదీన పెరుంపూడి ఏలేటిపాడు, పేరేరు, విప్పర్రు, కాపవరం, పెరవలి గ్రామాలలో గ్రూపు మీటింగులు తణుకులో 40 సైకిళ్లపై నినాదాలు యిస్తూ ఊరేగింపు జరిగింది. రాత్రి ఉండ్రాజవరంలో బహిరంగసభ జరిగింది. ఈ సభలకు 200 నుండి 2000 వరకు రైతులు హాజరయ్యారు. ఈ అన్ని గ్రామాలలోను యాత్రా దళము గ్రామాలలోని యువకులు, రైతాంగము ఎదురువెళ్లి ఆహ్వానిస్తూ వచ్చారు. ఈ బహిరంగ సభలలో రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ తదితరులు మాట్లాడారు.

గత సంవత్సరము ఈ అధిక భూమిశిస్తు చట్టాన్ని తీసుకొనివచ్చుటకుముందు రైతాంగము బహిరంగసభలు, తీర్మానాలద్వారానూ, లక్షలకొలదిసంతకములతో, మహజర్లుద్వారానూ తెలియజేసినప్పటికి, ప్రతిపక్ష సభ్యులందరూ ఈ చట్టాన్ని ఉపసంహరించుకోవలసిందిగా అసెంబ్లీలో కోరినప్పటికి, చివరకు తమ కాంగ్రెసు పార్టీలోని కొనసభ్యులు సహితం ఈ చట్టం అన్యాయమని చెప్పినప్పటికి, ఈ చట్టాన్ని రైతాంగముపై ఏవిధంగాదుద్దారో ఉపన్యాసకులు తెలియజేశారు.

మద్యనిషేధాన్ని రద్దుచేయుటద్వారా బడ్జెట్ లోటును పూర్తిచేయుటకు మారుగా రైతాంగముపై ఈ భారాన్ని మోపుట ఏవిధంగా చూసినా న్యాయంకాదని చెప్పినందుకు శ్రీనంజీవ రెడ్డిఅహంకారముతో ప్రతిపక్షపార్టీలు గద్దెకోదలతో సమానమని మాట్లాడుతున్నారనీ, ఆయన ఎన్ని బెదిరింపులు చేసినా, నిర్బంధ విధానమును ఉపయోగించినా, అధిక భూమిశిస్తు చట్టాన్ని రద్దుచేసి, బంజరును పేదలకు ఇచ్చే వరకు సత్యాగ్రహము కొనసాగుతుందని తెలియజేశారు.

ప్రతిచోటా రైతాంగం ఈ సత్యాగ్రహ ఉద్యమాన్ని అన్నివిధాలా బలపర్చుతామని చెప్పారు. ప్రతి గ్రామంలోను యీసత్యాగ్రహ దళము అధిక భూమిశిస్తును రద్దుచేయాలి, బంజర్లకు పట్టాలివ్వాలి, మద్యనిషేధాన్ని రద్దుచేయాలి, సత్యాగ్రహ దళంలో రైతాంగం పాల్గొనాలి అనే నినాదాలు యిచ్చారు.

రామన్నపేట బ్లాకులో సత్యాగ్రహ ప్రచారం

రామన్నపేట, జనవరి 18

నల్లగొండజిల్లా రామన్నపేట బ్లాకు దక్షిణ ప్రాంతంలో శ్రీ గాంధీ వెంకట నర్సింహారెడ్డి గారి నాయకత్వములో పైకిళ్లపై 13 మంది కమ్యూనిస్టు కార్యకర్తలతో కూడిన సత్యాగ్రహ ప్రచార దళం జనవరి 9 నుండి 12 వ తేదీ వరకు క్రింది గ్రామాలలో పర్యటించింది.

విజాసనపల్లి, బోగారం, నాగారం, శోభనాద్రిపురం, లక్ష్మీపురం, నీర్నముల, దుబ్బాక, పల్లివాడ, సూరారం, ఈర్కపల్లి, బొక్కోనిగూడెం, యన్నారం, ఉస్కిళ్ళ, ఉత్తూరు, జనంపల్లి, కోహడగూడెం, తుమ్మలగూడెం, మునిపంపుల, కక్కిరేణి. ఈగ్రామాలలో బహిరంగసభలు కూడ జరిపారు, శాసనసభ్యులైన శ్రీ కె. రామచంద్రారెడ్డి, బ్లాకు కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ డి. సత్తిరెడ్డి, శ్రీ గాంధీ వెంకట నర్సింహారెడ్డి, శ్రీనివాసరెడ్డి, తుళ్యగూడెంగారలు ఈ సభల్లో ఉపన్యసించారు.

గుడిపల్లి గ్రామం నుండి 20 మంది సత్యాగ్రహులు

దేవరకొండ జనవరి 20

జనవరి 15 న దేవరకొండ తాలూకా గుడిపల్లి గ్రామంలో పిర్కారైతు సదస్సు సందర్భంలో శ్రీ ఇటికాల నారాయణరెడ్డి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. సభలో వెయ్యిమంది ప్రజలు పాల్గొన్నారు.

బ్లాక్ కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి శ్రీ బి. రామశర్మ తన ఉపన్యాసంలో అఖిలపక్ష కార్యాచరణ సమితి, భారతియుత సత్యాగ్రహమునకు పిలుపు యిచ్చిన పరిస్థితులను వివరించారు.

గత సెప్టెంబరు నెలలో దేశ వ్యాపితంగా కమ్యూనిస్టు పార్టీ పిలిచిన మహా విస్తావనఉద్యమం ఫలితంగా నిర్బంధ పొదుపు చట్టం రద్దయిపోయి, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, బీహారు రాష్ట్రాలు అదనపు భూమిశిస్తు చట్టం రద్దు పర్చుకున్నాయనీ, ఆంధ్ర ప్రభుత్వం మార్చుకొనుటకు సిద్ధంగా లేదు కాబట్టి తిరిగి సత్యాగ్రహం తప్పనిసరయిందనీ చెప్పారు.

10సంవత్సరాలుగా సేద్యంచేస్తున్నప్రభుత్వ భూములను సాగుదార్లకు పట్టాలు ఇచ్చేవరకు, పెంచిన భూమిశిస్తు రద్దు పరచుకొనే వరకు రైతాంగము వ్యవసాయకార్మికవర్గం ఐక్యంగా-అన్ని రాజకీయులకు చెందిన వారంతా-శాంతియుత సత్యాగ్రహ పోరాటమునకు సిద్ధం కావలసినదిగా కోరారు.

మదనాపురంగ్రామకార్యకర్తల సమావేశంలో మొదటి సారిగా సత్యాగ్రహులుగా వెళ్ళుటకు సత్యాగ్రహ ప్రమాణ పత్రాలపై 20 మంది సంతకాలు చేశారు.

రైతు ఉద్యమానికి కార్మికుల అండదండలు

ఏలూరు, జనవరి 17

ఇటీవల ఏలూరు మున్సిపల్ పనివారి కాలనీ ఎదుట జరిగిన బహిరంగ సభకు పట్టణ క్లేడ్ యూనియన్ నాయకులు శ్రీ అకుల వెంకట సుబ్బారావు అధ్యక్షత వహించారు.

సభలో కొనన సభ్యులు శ్రీ అత్తులూరి సర్వేశ్వరరావు ఉపన్యసించారు.

శ్రీ సర్వేశ్వరరావుగారు ప్రసంగించుతూ, ఆంధ్రప్రభుత్వ ఆదాయం, ఖర్చులు వివరించి గత 5 సంవత్సరాల నుంచి ప్రభుత్వం ప్రజలపై ఎన్నులభారం భరించలేనంతగా మోపిందని, అదనపు శిస్తు చట్టాన్ని రద్దు పరచుటకు జరిగే రైతుల ఆందోళనకు తోడుగా కార్మికులు చేయూత నివ్వాలని కోరారు.

బొంబాయిలో కార్మిక ప్రతినిధుల సమావేశంలో కోరబడిన 11 పాయింట్ల మెమొరాండాన్ని బలపరచుతూ, అదనపు భూమిశిస్తుమ రద్దుచేయాలని, భూములు లేని పేదలకు బంజర్లు పంచి పట్టాలు ఇవ్వాలని, ప్రవృద్ధమైన యుద్ధ ప్రమాదానికి కారణమైన నౌకాదళం హిందూమహాసముద్రం నుంచి తరలిపోవాలని తీర్మానించారు.

మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ కుంటే అప్పారావు సంక్రాంతి పండుగ సందర్భాన యువజన సంఘాలు చేబట్టిన కార్యక్రమాన్ని వివరించారు.

సభానంతరం 'నిష్కృతి' అనే నాటకం ప్రదర్శింపబడింది.

(వి. వి.)

చందంపేట పిర్కానుంచి 150 మంది పేర్ల నమోదు

సత్యాగ్రహం పిలుపునకు గ్రామాలలో ఉత్సాహం

దేవరకొండ, జనవరి 18

దేవరకొండ తాలూకా చందంపేట పిర్కా రైతు సదస్సు 13 వ తేదీన గన్నెర్లపల్లి గ్రామంలో శ్రీ పందిరి రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. గ్రామాలనుండి 60 మంది ప్రతినిధులుగా పాల్గొన్నారు. జిల్లా రైతు నాయకులు శ్రీ వల్లా పర్వతరెడ్డి, బ్లాకు కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ బి. రామశర్మ సమావేశంలోపాల్గొన్నారు. అదనపు భూమిశిస్తుచట్టం రద్దుకు బంజరు భూముల పట్టాలకు అఖిలపక్ష కార్యాచరణ సంఘం యిచ్చిన పిలుపును ననుసరించి సత్యాగ్రహమునకు సిద్ధం కావలసినదిగా కోరారు. తదుపరి ప్రతినిధులు చర్చించి తమతమ గ్రామాలనుండి సత్యాగ్రహులను క్రింది సంఖ్యలో పంపుటకు నిర్ణయం తీసుకున్నారు.

పోలేరెవల్లి, గనెర్లపల్లి 50, గుంటపల్లి 5, ముదుదండ్ల 80, గోగిళ్ళపురం 10, ముత్తుసూతల 20, తిమ్మాపురం, 10, నేరడుగొమ్ము 20, కాచారం 5.

మొత్తం 150 మంది సత్యాగ్రహులుగా మెదటిసారిగా వెళ్ళుటకు ప్రమాణపత్రాలపై తమ సంతకాలు చేశారు. సత్యాగ్రహ నిధికి 7 వందల రూపాయలు ఇచ్చుటకు నిర్ణయాలు తీసుకున్నారు. ఆదేరోజు రాత్రి 8 గంటలకు 15 వందల మందితో గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ వల్లా యల్లారెడ్డి గారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. సభలో కొనసభ్యులు శ్రీ వల్లా పర్వతరెడ్డి, బ్లా॥ కమ్యూనిస్టుకమిటి కార్యదర్శి శ్రీబి. రామశర్మగార్లు బంజరు సాగు దార్లకు పట్టాహక్కులు లభించేవరకూ రైతాంగంపై ఆక్రమంగా పెంచబడిన భూమిశిస్తు చట్టాన్ని ప్రభుత్వము రద్దు పర్చుకొనువరకు ప్రజలు విశ్రమించకుండా శాంతియుత సత్యాగ్రహ పోరాటమునకు సిద్ధం కావలసినదిగా కోరారు.

కుమారి జేసీ కమల ప్రదర్శనతో సభ ముగిసింది.

కసితో రైతుసంఘ నాయకుని ఎద్దులజప్త

జనగాము, జనవరి 16

నల్లగొండజిల్లా భువనగిరితాలూకా బొందుగులగ్రామంలో యీనెల 6 వ తేదీన సబ్ కలెక్టరు వచ్చి అగ్రామరైతు శ్రీ గబ్బెటగోపాల రెడ్డిగారి పశువులను జప్తు చేశారు. వీరు తక్కావీ ఋణంక్రింద 2200 రూపాయలు తీసుకుని ఇందుకు రు 1050 చెల్లించారు. మొన్న 28-12-63 వ తేదీన రు 400 కిస్తు కట్టారు. శ్రీ గబ్బెట గోపాల్‌రెడ్డి వరంగల్ జిల్లా రైతుసంఘ నాయకులు. ఈసమయ అధిక శిస్తు వ్యతిరేక సత్యాగ్రహ ఉద్యమ సన్నాహాలు గురించి గ్రామాలలో పర్యటించుచున్నారు. ఈ సందర్భంలోనే వీరిని బాధించాలని రాజకీయ కక్షతో గ్రామములో కేవలం వీరొక్కరి నాగటిపశువులనే జప్తుచేశారు.

వ్యవసాయ కార్మిక సంఘానికి విరాళం

బోడగుడిపాడు, జనవరి 18

నెల్లూరుజిల్లా, కావలి తాలూకా వ్యవసాయ కార్మిక సంఘమునకు తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ సభ్యులు శ్రీ బొలిగెర్ల గంగయ్య 20 రూపాయలు, బోడగుడిపాడు గ్రామ సకలార్థ సహకార పరపతిసంఘ కార్యదర్శి శ్రీ బొలిగెర్ల వెంకట స్వామి రూ. 7 లు, శ్రీపతి బత్తుల రామయ్య రూ. 2 లు యిచ్చారు.

తలిగాయల పలితంగా ఉత్తరప్రదేశ్‌లోని పెహీగర్‌వాల్ ప్రాంతంలో ముగ్గురు తలిపోయారు.

నజీరియా మోటార్ కార్మికులకు గ్రాట్యూటీ చెల్లింపు

నెల్లూరు, జనవరి 16

నెల్లూరు నజీరియా మోటారు సర్వీసు మేనేజిమెంటు తమ సర్వీసులోని యిద్దరు కార్మికులు శ్రీయుతులు డి. వి. సుబ్బయ్య, టి.ఎ సాబ్జాన్‌లను 1961 జూలై మాసంలో పని నుండి నిలిపివేశారు. 1954 జూలై మాసంలో నెల్లూరుజిల్లా మోటారు లేబరు యూనియన్‌కు సైర్వీసు యజమానులకు జరిగిన అగ్రిమెంటు ప్రకారం పై యిద్దరు కార్మికులకు గ్రాట్యూటీ చెల్లించవలసిందిగా మేనేజిమెంటును యూనియన్ కోరింది. కాని ఆ కార్మికులకు గ్రాట్యూటీచెల్లించవలసిన అవసరం తమకులేదని యజమానులుఅన్నారు. ఈ వివాదంపై గుంటూరు లేబరు కోర్టు విచారించి యజమానులు కార్మికులకుగ్రాట్యూటీ చెల్లించవలసిన అవసరంలేదని కార్మికులకు వ్యతిరేకంగా తీర్పుయిచ్చింది. అందుమీదట నెల్లూరు జిల్లా మోటారు లేబరు యూనియన్ యీ విషయంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రెండు రిట్‌లువేసింది. అవిఅక్కడి పెండింగులో వున్నవి. అవి అలా వుండగానే యజమానులు మహమ్మద్ సాహెబ్, మహమ్మద్ అబ్దుల్ రహీం సాహెబ్, మాణిక్యం అను కార్మికులను కూడ దరిమిలా పనినుండి నిల్చివేశారు. ఈ కార్మికులకు కూడ గ్రాట్యూటి యివ్వాలని యూనియన్ లేబరు కమిషనరు వద్ద పిటిషన్లు పెట్టివున్నది. తమూడు కేసులు లేబరు కమిషనరువద్ద పెండింగులో వున్నవి.

ఈలోగా యూనియన్ నాయకులు మేనేజిమెంటుతో జరిపిన అనేక సంప్రతింపుల ఫలితంగా యూనియన్‌కు మేనేజిమెంటుకు యీ అన్ని కేసుల విషయంలోనూ అంగీకారం కుదిరి అగ్రిమెంటు జరిగింది. గత డిసెంబరు 18 న పుళయపక్షాలకు జరిగిన అగ్రిమెంటు ప్రకారం పైనపేర్కొనిన మొత్తం అయిదుమంది కార్మికులకు యేడాది సర్వీసుకు ఎదిహేనురోజులజీతం చొప్పున గ్రాట్యూటి చెల్లించుటకు యజమానులు అంగీకరించారు. హైకోర్టులో దాఖలుచేసివున్న రిట్ పిటిషన్లు రెండూ, లేబరు కమిషనరు వద్దవున్న తక్కిన కేసులూ ఉపసంహరించేందుకు యూనియన్ అంగీకరించింది.

ఈ అగ్రిమెంటు ప్రకారం మేనేజిమెంటు చెక్ సాబ్జాన్‌కు రు 1800/లు, డి. వి. సుబ్బయ్యకు రు 440/లు, అబ్దుల్ రహీం సాహెబ్‌కు రు 1218/, మహమ్మద్ సాహెబ్‌కు రు 1029/లు చెల్లించి వేసింది. మాణిక్యంకు సుమారు రు 1200/ లు చెల్లించవలసున్నారు. చాల రోజులనుండి కోర్టులలో నలుగుతున్న యీ వివాదాలు పుళయ పక్షాలకు సంతృప్తికరంగా పరిష్కరించబడ్డాయి. (వి. వి.)

యువజన సంఘాల సంక్రాంతి ఉత్సవాలు

ఆటల, నాటికల పోటీల నిర్వహణ

ఏలూరు, జనవరి 16

సంక్రాంతి పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని ఏలూరు పట్టణంలోని 25 వ వార్డు యువజనసంఘ సప్తమ వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించబడింది.

12 వ తేదీన ప్రారంభమైన ఈ కార్యక్రమంలో జిల్లా యువజనసంఘ అధ్యక్షులు శ్రీ యన్. జె. సి. భట్టాచార్య యువజనసంఘ పతాకాన్ని ఎగురువేశారు.

వార్షికోత్సవ సందర్భాన ఆటల, పాటల, నాటికల పోటీలు నిర్వహింపబడినాయి.

పోటీలలో 10 నాటికలు, 22 చెడుగుడు టీములు, స్లోసైకిల్‌రేస్ పోటీలుకూడా జరపబడినాయి.

16 తేదీన జరిగిన బహిరంగ సభకు వార్డు యువజన సంఘ అధ్యక్షులు శ్రీ నగిరెడ్డి యరకయ్య అధ్యక్షత వహించారు.

సభలో శ్రీ వానిరెడ్డి సత్యనారాయణ ఉపన్యసించారు. శ్రీ సత్యనారాయణ ఉపన్యసిస్తూ ఈనాటి యువకులు రిజిస్టరైన రిక్రియేషన్ క్లబ్‌ల పేరిట జరుగుకూన్న అన్యాయాలకు, దురభ్యాసాలకు లోనుగావడం జరుగుతున్నదన్నారు. పేకాటలు, జూదాలు, వ్యభిచారాలు ఈ క్లబ్‌లో సాగనీయడం పరైన పద్ధతి కాదన్నారు—"ఇందుకు ప్రధాన బాధ్యత ప్రభుత్వానిది, ఈనాటి వ్యవస్థది అయివుంది. ఈ అనర్థకాలను రూపుమాపి కొనడానికి యువకులు సంఘాలను బలిష్ఠం చేసుకొనాలనీ చెప్పారు.

ఆ తరువాత ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను వరిష్కరించ లేకపోయిందని, అత్యవసర చట్టంద్వారా అనేక మందిని జైళ్ళలో వుంచడం, ప్రాథమిక హక్కుల్ని గూడా రూపుమాపడం జరిగిందనీ అన్నారు. ఇందుకు యువజన సంఘాలు ఆందోళన చేయాలన్నారు.

సభలో ఆటల నాటికల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు పంచిపెట్టారు.

సభానంతరం అభ్యుదయ రచయిత శ్రీ కవులూరి రచించిన రైసెన్సు నాటిక ప్రదర్శింపబడింది. నాటిక రచయిత శ్రీ కవులూరి వారిని యువజన సంఘంవారు సన్మానించారు. సభా ప్రదేశమంతా రంగుకాగితాల తోరణాలతో దక్కగా అలంకరించారు. సభా ప్రదేశానికి వెళ్ళదారుల్లో కీర్తిశేషులు శ్రీఐంటుమల్లి సుబ్బారావు, శ్రీ డాక్టర్ రాజారావు, శ్రీ అజయఘోష్‌గార్ల జ్ఞాపక చిహ్నంగా గేట్లు ఏర్పాటు జేశారు. (వి. వి.)

తాడేపల్లిగూడెంలో సంక్రాంతి ఆటలపోటీలు

తాడేపల్లిగూడెం జనవరి 16

పశ్చిమగోదావరిజిల్లా తాడేపల్లిగూడెం యువజనసంఘ ఆధ్వర్యాన సంక్రాంతి ఆటల పోటీలు ఈ నెల 12 వ తేదీనుండి 15 వ తేదీవరకు జరిగినవి.

15 వ తేదీని చెడుగుడు పైనల్సు ఆటను చూచుటకు, ఈత, పరుగు, సైకిల్‌స్లో, కేరమ్స్, తాడులాగుట మొదలగు ఆటలను తిలకించుటకు సుమారు 2 ఏలమందిప్రేక్షకులు వచ్చారు.

తాడులాగుటపోటీలో ప్రముఖ కార్మికనాయకులు శ్రీ కపర్తీ, తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ దూసనపూడి విరాటరాజుగార్లు కూడా పాల్గొని విజయంపొంది ప్రేక్షకులను ఆశ్చర్య పరిచారు.

యువజనసంఘాలు బాగా పనిచేసే గత కాలాన్ని జ్ఞప్తికితెచ్చే రీతిలో ఈ సంవత్సరం ఈ ఆటల పోటీలు జరిగినవి.

ప్రారంభంలో కౌన్సిలర్ శ్రీ యారి అంజనేయులుగారు యువజన సంఘం జెండాను ఎగురవేశారు.

ఇదే విధంగా ప్రతి సంవత్సరం పోటీలు జరపమని వార్డికంగా తమ సంస్థల పేర్లతోను, తమ పేర్లతోను తప్పులను బహిరారిస్తామని చెప్పి యువజన కార్యకర్తలను పట్టణంలోని పెద్దలు పలువురు ప్రోత్సాహపరిచారు.

16 తేదీ రాత్రి జరిగిన బహిరంగసభలో ఆటలలో గెలుపొందిన వారికి బహుమతులు పంచిపెట్టారు.

సామర్లకోటలో సంక్రాంతి పోటీలు

సామర్లకోట, జనవరి 18

తూర్పుగోదావరిజిల్లా సామర్లకోట పట్టణ యువజనసంఘం నిర్వహణలో పదియవ సంక్రాంతి యువజనోత్సవాలు సామర్లకోట కార్మికసంఘ భవన ఆవరణలో 13-16 తేదీల మధ్య జరిగినవి. మొదటినాడు ఉదయం కవి, నటుడు, రంగస్థల దర్శకుడు అయిన శ్రీ బొజ్జా సూర్యనారాయణగారిచే యువజన పతాక ప్రతిష్ఠాపనజరిగింది. అనంతరం కార్యక్రమాలు మొదలయింది.

జిల్లాలో వివిధ ప్రాంతములనుండి పాల్గొన్న 16 ఎన్నికజట్లమధ్య పోటీ శ్రీ దేవదాసు, శ్రీ దూళ్ళ సూర్యనారాయణల ఏర్పాటుక్రింద జరిగింది. ఫ్రంట్సు ఆసోసియేషన్ బి. సామర్లకోట ప్రథమ విజేతలుగాను, ఆర్. సి. యఫ్. రాజమండ్రి ద్వితీయ విజేతలుగాను వచ్చారు. ఆర్. సి. యఫ్. జట్టులో బాపిరాజు ప్రత్యేక నైపుణ్యం ప్రదర్శించినందుకు ప్రత్యేక బహుమతి పొందాడు.

కుస్తీపోటీలలో రాజమండ్రి, ఏలూరు, సామర్లకోట, శ్రీరామపురం పస్తాదులు పాల్గొన్నారు. మూడు తరగతులుగా పోటీ జరిగింది. ప్రథమ తరగతిలో శ్రీ కృష్ణారావు ఏలూరు శ్రీపైడ్నీ గొల్లబ్బాయి సామర్లకోట, ద్వితీయ తరగతిలో శ్రీ లంక సింహాచలం శ్రీరామపురం, శ్రీరామేన అచినాయణ రాజమండ్రి, తృతీయ తరగతిలో శ్రీకృష్ణరాజు సామర్లకోట, శ్రీ ఎ. నాగేశ్వరరావు రాజమండ్రి గెలుపొందారు.

వైజ్ఞానిక పోటీలకు శ్రీ బాలగంగాధర్, శ్రీ అన్నంరాజు, శ్రీసారథి న్యాయ నిర్ణయ మండలిగా వ్యవహరించిరి. ఉత్తమ ప్రదర్శనకుగా శ్రీ సత్యశాంతి ఆట్టుతియేటర్సు అన్న వరం వారి "వెంకన్నకావురం", ఉత్తమ నటుడుగా వెంకన్న పాత్రధారి శ్రీ కుమార స్వామి ఉత్తమ ద్వితీయ నాటికగా సామర్లకోట శ్రీ ఆదర్శ కళాసమితివారి 'సమర్పణ' నిర్ణయింపబడెను. ఏకపాత్రాభినయంలో శ్రీనాథుడు"గా నిర్వహించిన శ్రీ చీమలకొండ సూర్యనారాయణ, విచిత్ర వేషములలో 'ఆవద మొక్కుంటు" ప్రదర్శించిన శ్రీ చీమల కొండ సూర్యనారాయణ ఉత్తమములుగా నిర్ణయింపబడ్డారు.

ఈ ఉత్సవములలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలు, అంగ సౌష్ఠవ పోటీలు ప్రత్యేక ఆకర్షణ. స్వర్ణీయ కోడి రామమూర్తి కళ్ల యెదుట నిలిపిన యీ పోటీలకు ప్రదేశ్ వ్యాయామ పీఠులు శ్రీ కిలాని నాగేశ్వరరావు, శ్రీ యన్. సరయ్యలు పరీక్షకులుగాను, శ్రీ నిమ్మకాయల లక్ష్మణరావు దర్శకులుగాను వ్యవహరించారు.

యువజన సంక్రాంతి ఉత్సవ పోటీలు ముగిసిన జనవరి 16 వ శ్రీ పుండవల్లి నారాయణమూర్తి అధ్యక్షతను బహుమతి ప్రదానోత్సవం. కోడి రామమూర్తి వర్ధంతి వుత్సవం జరిగింది.

సామర్లకోట పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ చెలికాని వెంకట్రావు బహుమతి ప్రదానోత్సవం జరిగింది.

తణుకులో ఆటల పోటీలు

తణుకు, జనవరి 16

తణుకు గ్రామ సేవా సంఘం వారిచే జనవరి 13, 14 15 తేదీలలో చెదుగుడు పోటీలు దిగ్విజయముగా జరిగాయి.

15 వ తేదీ రాత్రి 8 గంటలకు కమిటీ కార్యవర్గ సభ్యులచే విన్నర్స్ 7 గురికి 7 కప్పులున్నూ, రన్నర్స్‌కు 7 కప్పులున్నూ, 12 మెరిట్ కప్పులున్నూ బహుమతులుగా పంచిపెట్టబడినవి. అనంతరము కమిటీ మెంబర్లచే "శ్రీవి. వి. భద్రం"గారిచే రచింపబడిన "మిత్రుడెవరు" నాటిక ప్రదర్శనము జరిగినది.

పోస్టుగ్రాడ్యుయేట్ టీచర్ల సమావేశం

ఏలూరు, జనవరి 16

నేడు రాష్ట్ర పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్సు యూనియన్ కార్య నిర్వాహకవర్గం ఏలూరులోని శ్రీ మొక్కపాటి నరసింహమూర్తిగారి ఇంట్లో సమావేశమైంది.

హైయ్యర్ సెకండరీ పాఠశాలలో తరగతులకు పోస్టు గ్రాడ్యుయేట్లనే బోధకులుగా నియమించవలసిందిగాను, పై పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల స్థానే ప్రిన్సిపాల్స్‌గా పోస్టుగ్రాడ్యుయేట్సును నియమించవలసినదిగాను, తెలంగాణాలోని పాఠశాలలోని విద్యార్థులకుంటే ఎలక్టివ్ పద్ధతిలోనే అనుసరించాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించుటకు సభలోతీర్మానించారు. (వి.వి.)

నల్లజర్లసమితి నూతన భవనప్రారంభం

తాడేపల్లిగూడెం, జనవరి 18

పశ్చిమగోదావరిజిల్లా తాడేపల్లిగూడెంద్గర నున్న నల్లజర్ల పంచాయత

టాంగనీకాలో ప్రశాంత పరిస్థితి

తెల్ల సైనికాధికార్లకు వ్యతిరేకంగా తిరుగుబాటు జరిగినట్లు సైనికుల ప్రకటన

నైరోబి, జనవరి 20

టాంగనీకాలో నేడు జరిగిన సైనిక తిరుగుబాటు పందర్భంలో ఆఫ్రికా రైఫిల్ దళానికి చెందిన ఇద్దరు సైనికులు, మరో నలుగురు పౌరులు మరణించారు. టాంగనీకాలోని బ్రిటిష్ సైనికాధికారులకు వ్యతిరేకంగా ఈ తిరుగుబాటు జరిగింది.

ఈ తిరుగుబాటు.ఆఫ్రికాసైనికులకు మంచి వేతనాలుకావాలని, వారిపై ఆఫ్రికన్ అధికారులే ఉండాలనే లక్ష్యంతో ప్రారంభమైనట్లు, దానిని శాంతియుతంగానే సాధించు కుంటామని దార్ ఇస్లాం సమీపంలోని 'బారక్స్' లో ఉన్న సైనికుల పత్రికా విలేకరులకు తెలియజేశారు.

బ్రిటిష్ అధికారులు ఒక విమానంనిండా వేళయిదని వెళ్ళిపోయారు. వారి కుటుంబాలు కూడా రెండు రోజుల్లోనే వెళ్ళిపోతాయని సైనికులు తెలియజేశారు.

తమ కోర్కెలను టాంగనీకా విదేశాంగ మంత్రి ఓస్కార్ కాంబోనా అంగీకరించాడని, తీనికి తాము చాలా సంతోషిస్తున్నామని సైనికులు తెలియ జేశారు.

నైరోబీ పర్యటన

లండన్, జనవరి 20

టాంగనీకా అధ్యక్షుడు నైరోబీ, గతంలో జోర్పాటు చేసుకున్న అధికార పర్యటన ప్రకారం నేటి సాయంత్రం ఉత్తర టాంగనీకాలోని అరుస్కా ప్రాంతంలో పర్యటిస్తున్నారని టాంగనీకా హైకమిషన్ ప్రతినిధి నేడిక్కడ తెలియజేశారు.

టాంగనీకాలో పరిస్థితి తీవ్రంగాలేదని తాను భావిస్తున్నానని, అలావుండేపక్షంలో అధ్యక్షుడు దార్ ఇస్లామ్ వదలి వెళ్ళేవారు గాదని ఆయన అన్నారు. అధ్యక్షుడు రాజధానికి తిరిగియెప్పుడు వచ్చేదీ తనకు తెలియదని కూడ ఆ ప్రతినిధి తెలియజేశారు.

టాంగనీకాలో పరిస్థితి అంతా సవ్యంగానే వుందని బ్రిటిష్ హైకమిషనర్ స్టీవెన్‌మైక్స్ తెలియజేసినట్లు కామన్వెల్తు సంబంధాల కార్యాలయ ప్రతినిధి ఒకరు నేటిరాత్రి ఇక్కడ తెలియజేశారు. టాంగనీకా పరిస్థితిపై మైక్స్ కంపిన తాజానివేదిక నే డిక్కడ అందింది.

ఆ నివేదికలో పరిస్థితి అంతా సవ్యంగానే వుందని చెబుతూ, అయినప్పటికీ బ్రిటిష్‌వారిని ఇబ్బందులకు బయటికి రావద్దని తాను సలహా ఇచ్చినట్లు మైక్స్ తెలియజేశారని ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

బ్రిటిష్ ప్రభుత్వం 8 వేల మంది సైనికులను తూర్పు ఆఫ్రికా ప్రాంతంలో సిద్ధంగా ఉంచుతున్నట్లు సైనికాధికారులు నేటి రాత్రి తెలియజేశారు.

టాంగనీకాలోను, జాంజిబార్‌లోను తిరుగుబాటులు సంభవించిన తరువాత ఈ ప్రకటన వెలువడింది.

ఈ సైనికులు యే అత్యవసర పరిస్థితి కంతపించినా ఎదుర్కొనడానికి సిద్ధంగా వుంటామని ఆ ప్రకటనలో తెలియజేశారు.

కీన్యాసుండి బ్రిటన్‌కు తిరిగి రావలసివున్న మరో సైనికదళం కూడా అక్కడ పరిస్థితి బాగుపడేవరకూ అక్కడే వుంటుందని యుద్ధతంత్ర కార్యాలయ ప్రతినిధి తెలియజేశారు.

అంతే గాకుండా దార్ ఇస్లాంకు సమీపంలోని తీరంలో 150 మంది సైనికులతో బ్రిటిష్ యుద్ధనావ సిద్ధంగా వున్నట్లు ఆ ప్రతినిధి చెప్పారు.

మరో 1350 మంది బ్రిటిష్ సైనికులు యుద్ధ విమానాలతో సహా నేటి రాత్రి బయలుదేరి వెళ్ళనట్లు ఆ ప్రతినిధి తెలియజేశారు.

ఆఫ్రికా తూర్పు తీరంలోని రాజకీయ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, అక్కడ పరిస్థితి చక్కబడేంతవరకూ ఈ సైనికులు అక్కడ తిష్టవేస్తారనికూడా ఆ ప్రతినిధి అన్నారు.

ఈ సైనికదళం టాంగనీకాకు వెళ్ళకుండ్నట్లు తాము చెప్పలేమని, అయితే ఆ దళం కార్యక్రమాలనుగురించి, ఆ దళానికి ఇచ్చిన ఆదేశాలు గురించి తనకే మీ తెలియదని ఆ ప్రతినిధి చెప్పారు.

కాండీస్ ప్రకటన

లండన్, జనవరి 20

టాంగనీకాలో తిరుగుబాటు చేసిన సైనిక దళం మరల 'బారక్స్' నుండి బయటికివచ్చి చదరం నిజంగా భారత ప్రజలు అదృష్టవంతులన్నారు. ఆయన అస్వస్థతగా వుండడం అందరినీ ఆందోళనపరుస్తున్నదనీ, త్వరలో కోలుకోవాలని అందరూ ఆకాంక్షించుతున్నారని ఆయన అన్నారు. (వి. వి.)

మద్రాసు రాష్ట్రంలో మద్యనిషేధచట్టం జయప్రదమయిందట

మద్రాసు, జనవరి 21

మద్యనిషేధ విధానంపై ప్రభుత్వ విధానమారే ప్రశ్నలేదని మద్రాస్ హోమ్‌మంత్రి శ్రీ పి. కక్కన్ నేడు శాసనసభలో పునరుద్ఘాటించారు.

మద్రాసు రాష్ట్రంలో మద్యనిషేధ విధానం దా దాపు విజయవంతమయిందని షేక్ బందర్ కమిటీకి ప్రభుత్వం తెలిపినట్టు శ్రీ కక్కన్ అన్నారు.

చట్టాన్ని అమలుపరచటానికై వినియోగించిన పోలీసుబలగంలో 75 శాతం చట్టాన్ని ఉల్లంఘించిందన్న వార్తలను ఆయన ఖండించారు.

అక్కడక్కడ కొన్ని సంఘటనలు జరగవచ్చు. కాని మొత్తంమీద మద్యనిషేధచట్టాన్ని అమలుపరచటంలో మనం కృతకృత్యులమయామని అని ఆయన అన్నారు.

మన దేశంలో తయారయ్యే ప్లాస్టిక్ గాజులకు విదేశాలలో పెద్ద గిరాకీ వుంది.

పోర్చుగీసు సైనికులపై ఆఫ్రికా స్వాతంత్ర్యపార్టీ విజయ పరంపర

డాకార్, జనవరి 20

పోర్చుగీసు గయానా, కేప్‌వర్డ్ దీవుల్లోని ఆఫ్రికా స్వాతంత్ర్యపార్టీకిచెందిన విప్లవకారులు పోర్చుగీసు సైనిక దళాలపైన, నౌకాదళంపైన జయప్రదంగా దెబ్బతీశాయి.

గత డిసెంబరునెలలో వీరు, 253 మంది పోర్చుగీసు సైనికులను గాయపరచారని స్వాతంత్ర్యపార్టీ ఒక ప్రకటనలో పేర్కొంది.

ఉత్తర జీలోని విప్లవకార్ల స్థావరంపై పోర్చుగీసు సైనికులు చేసిన దాడిని త్రిప్పికొట్టారని, ఈ యుద్ధంలో అనేకమంది పోర్చుగీసు సైనికులు చనిపోయారని, మందుగుండు సామాగ్రిని తుపాకులను, పెద్ద మొత్తంలో సైనిక సామగ్రిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆ ప్రకటనలో తెలియజేశారు.

ఇక్కడ పట్టుబడిన వారిలో 9 మంది సైనికులను ప్రజాకోర్టు విచారించి రక్షించిందనీ, అనేక దఫాల్లో పోర్చుగీసు సైనికులను టిబీప్రాంతంలో జరిగిన పోరాటంలో వధించారనీ, గంబియారార్డులో జరిగిన పోరాటంలో ఒక పోర్చుగీసు సైనికదళం మొత్తంగానే తుడిచిపెట్టుక పోయారని ఈ ప్రకటనలో తెలియజేశారు. బూదానాటిలో పోర్చుగీసు సైనిక నౌకలను రెండింటిని ముంచివేయడం జరిగిందనికూడ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

ఉపరాష్ట్రపతి మద్రాసు రాక

మద్రాసు, జనవరి 21

ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్ నేటి మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో ఢిల్లీనుండి ఇక్కడికి వచ్చారు. శ్రీ జకీర్ హుస్సేన్ 5 రోజులపాటు ఇక్కడ పర్యటిస్తారు. వీరితో పాటు కేంద్ర మంత్రి హుమాయూన్ కబీరు కూడా ఉన్నారు. విమానాశ్రయంలో మద్రాసు గవర్నరు విష్ణురాంమేధీ, హోం మంత్రి తదితరులు స్వాగతమిచ్చారు.

వారాంతంలోగా బోనస్ కమిషన్ నివేదిక సమర్పణ

అతి స్వల్పవిషయంపై మినహా మిగిలిన అన్ని విషయాలపై ఏకగ్రీవాభిప్రాయం

బొంబాయి, జనవరి 20

బోనస్ కమిషన్ నివేదికపై కమిషన్‌లోని ఏడుగురు సభ్యులు సంతకాలు చేశారు. నివేదికను ఈ వారాంతంలోగా కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తారు. ప్రధానాంశాలకు సంబంధించినంత వరకు నివేదిక ఏకగ్రీవంగా తయారైనదని స్వల్పవిషయంపై ఒకేఒక భిన్నాభిప్రాయం ఉందని తెలుస్తూంది.

ఈ కమిషన్‌ను 1961 డిసెంబరులో నియమించారు. బోనస్ పట్ల అవలంబించవలసిన సైద్ధాంతిక దృక్పథాన్ని నిర్వచించాలనీ, పారిశ్రామిక సంబంధాల దృష్ట్యా దీనిని పరిశీలించాలని ఈ కమిషన్‌ను నియమించారు. లాభాలమీద ఆధారపడి బోనస్ చెల్లించే విషయం, అట్టి బోనస్‌ను తక్కువగాపై పెరిగిన మున్నగువానిపైకూడా ఈ కమిషన్ పరిశీలన జరపాలని కోరారు.

బొంబాయి పారిశ్రామిక కోర్టు అధ్యక్షులు శ్రీ మెహతా ఈ కమిషన్‌కు అధ్యక్షులుగా ఉన్నారు. ఇంకా పెంటెంటు సభ్యులుగా శ్రీ ఎమ్. గోవిందరెడ్డి ఎం. పి., డాక్టర్ బి. ఎస్. గుగూలీగార్లు, యజమానుల తరఫున శ్రీ ఎన్. దండేకర్, శ్రీ కె. బి. మథుర్, కార్మిక ప్రతినిధులుగా అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ డాంగే, జాతీయట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ వాసవదా ఉన్నారు.

మొత్తం అదనపు లాభంలో 60 శాతం బోనస్

కంపెనీకి వచ్చే లాభంలో రిజర్వు నిధులపై 4 శాతం, చెల్లించబడిన పెట్టుబడిపై 7 శాతం ప్రకారం లాభం యంత్రాల అరుగుదల మొత్తం, వస్తువులెత్తివేసగా మిగిలిన అదనపు లాభంలో 60 శాతం కార్మికులకు బోనసుగా ఇవ్వాలని కమిషన్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈనిష్పత్తు ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలోని పరిశ్రమలకు వర్తిస్తుంది. నెలకు రు. 750 లోపల జీతం తీసుకొనేవారందరికీ ఈ విధంగా బోనస్ చెల్లిస్తారు.

తమ నిష్పత్తులను మళ్ళీ శాస్త్రీయ సమావేశం పరిశీలించవలసిన అవసరంలేదని కమిషన్ అభిప్రాయపడింది.

కమిషన్‌లో యజమానుల ప్రతినిధి అయిన దండేకర్‌మాత్రం రిజర్వు నిధులపైన పెట్టుబడినపైన ఇవ్వవలసిన లాభాలశాతం వరుసగా ఆరు, 6½ శాతం వుండాలని వాదించారట. లాభాలనుండి అదనపు లాభాలన్నునూ, పరిశ్రమ పునరావాస మొత్తాన్నీ మినహాయించగా శేషించిన మొత్తాన్నే అదనపు లాభంగా పరిగణించాలని కూడా వాదించారట.

బోనస్ చెల్లించగా మిగిలిన 40 శాతం అదనపు లాభంనుండి యంత్రాల అధునికీకరణ పునరావాసం. మొదలగు కార్యక్రమాలు సాగించవచ్చునని కమిషన్ అభిప్రాయపడింది.

ఈజిప్టు సైనిక విమానం గల్లంతు

కైరో, జనవరి 20

ఈజిప్టు సైనికాలకు చెందిన విమానశిక్షణా అవసరాలకు వాడుతున్న ఒక విమానం తప్పిపోయినట్లు నే డిక్కడ పత్రికలు ప్రకటించాయి.

ఈ విమానం ఉత్తర సినాయ్ ప్రాంతంలో ఎక్కడో తప్పిపోయింది.

అది ఇజ్రాయిల్‌కు వచ్చి చేరినట్లు, ఈ విమానాన్ని నడిపించుకొని వచ్చిన పైలెట్ తమకు వశమైనట్లు, ఇజ్రాయిల్ సైనికాధికారులు చెబుతున్నారు.

సోవియట్ ప్రధాని ఆహ్వానానికి నెహ్రూ కృతజ్ఞత

దేశంవదలి ప్రస్తుతం రావిలులేదని జవాబు

న్యూఢిల్లీ, జనవరి 20

విశ్రాంతి తీసుకోడానికి సోవియట్ రావలసిందిగా ప్రధాని కృశ్చేవ్ పంపిన ఆహ్వానానికి ప్రధాని నెహ్రూ, ఆయన కుమార్తె శ్రీమతి ఇందిరాగాంధి నేడు తమ కృతజ్ఞత తెలియజేశారు. ఈ విషయాన్ని ప్రధాని కృశ్చేవ్‌కు తెలియపరచవలసిందిగా మాస్కోలోని భారత రాయబారిని శ్రీమతి ఇందిరాగాంధి కోరారు.

శ్రీ నెహ్రూ తన యింటివద్ద విశ్రాంతి తీసుకుంటూనే విదేశాంగశాఖకు వచ్చే ముఖ్యమైన టెలిగ్రాములను, యితర వర్తమానాలనూ చూస్తున్నారు.

శ్రీ నెహ్రూ ఆరోగ్యం త్వరగా తక్కువబడాలని కాంక్షించుతూ పత్రికా జర్మనీ, ఆఫ్రికా, జర్మా, మొదలైన దేశాల అధినేతల నుండి సందేశాలు వచ్చాయి.

కృశ్చేవ్ కు జాన్‌సన్ ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు

స్వాతంత్ర్య పోరాటాలను గూడా బలప్రయోగ చర్యగా గుర్తించాలట

వాషింగ్టన్, జనవరి 20

ప్రాదేశిక, సరిహద్దు వివాదాలను దురాక్రమణపరం వినియోగం ద్వారాగాని, లేదా దురాక్రమణ బెదరింపుకోగాని, తిరుగుబాటు ద్వారాగాని లేదా తదితర పరోక్ష బలప్రయోగ విధానాలద్వారాగాని పరిష్కరించ బూనుకొనే పద్ధతికి స్వస్తి చెప్పాలని అమెరికా అధ్యక్షుడు జాన్‌సన్ నేడు సోవియట్ ప్రధాని కృశ్చేవ్‌కు ప్రాసినలేఖలో అభిప్రాయం వ్యక్తపరిచారు.

ప్రాదేశిక వివాదాల పరిష్కార విషయంలో బల ప్రయోగానికి స్వస్తి చెప్పాలని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ ప్రపంచ రాజ్యాలన్నింటికిచ్చిన నూతన సంవత్సర సందేశంలో చేసిన ప్రతిపాదనకు జవాబిస్తూ అధ్యక్షుడు జాన్‌సన్ ఈ లేఖ పంపారు. గత శనివారం రాత్రి మాస్కోకు పంపబడ్డ ఈ లేఖ నేడిక్కడ విడుదల చేయబడింది.

సోవియట్ నాయకుడు చేసిన ప్రతిపాదన అస్పష్టంగా ఉన్నదని, ఈ ప్రతిపాదనలో ఆయన అన్ని యుద్ధాలను గాక కొన్నింటిని మాత్రమే వ్యతిరేకించారని అధ్యక్షుడు జాన్‌సన్ అరోపించారు

సైనిక బల ప్రయోగాన్ని మాత్రమేకాక, తిరుగుబాట్లు ప్రోత్సహించడం, ఆయుధాల సరఫరా వగైరా పద్ధతులన్నింటిని అన్ని ప్రభుత్వాలుకూడా విసర్జించాలని ఆయన సూచించారు.

అంతర్జాతీయ వివాదాల పరిష్కారం విషయంలో బలప్రయోగ వినియోగంపై నిషేధం విధించాలని కృశ్చేవ్ చేసిన సూచనకు జాన్‌సన్ హర్షం తెలియజేశారు.

అధ్యక్షుడు జాన్‌సన్ ఈ లేఖలో నాలుగు సూచనలు చేశారు.

అంతర్జాతీయ సరిహద్దు అనుప్రత్యక్ష, పరోక్ష బెదరింపుల ద్వారాగాని లేదా బల ప్రయోగం ద్వారాగా విపరీతమార్పుచేయడానికి ప్రయత్నించరాదని, అధికారంలో స్థిరపడిన ప్రభుత్వాన్ని కూలద్రోసేగాని లేదా మార్పుచేసిగాని తన అధీనం క్రిందనైనా లేదా పరిధిలో క్రిందనైనా ఉన్న ప్రదేశాన్ని విస్తరింప జేసుకోడానికి ఏప్రభుత్వం కూడా సైనిక బలప్రయోగాన్నిగాని లేదా బెదరింపుగాని చేయరాదని, ఏదైనా తీవ్రమైన వివాదం ఏర్పడినప్పుడు, అందుకు సంబంధించిన పక్షాలు బహిరంగ ద్వారానో, ప్రాంతీయ సంస్థ ద్వారానో, లేదా తదితర విధానాల ద్వారానో శాంతియుతంగా పరిష్కరించుకోడానికి ప్రయత్నించాలని అధ్యక్షుడు జాన్‌సన్ ఈ లేఖలో తన అభిప్రాయం వెలిబుచ్చారు.

అమెరికా, సోవియట్ రష్యాలు కేవలం తమ మధ్యగల విభేదాలను నొక్కి వెల్లడించుకొనడానికే బదులుగా, అంగీకారంగల అంశాలపై కేంద్రీకరించడం మంచిదని ఆయన ఆభిప్రాయం వెల్లడించారు.

జర్మన్ ప్రజల వాంఛకు అనుగుణంగా ఆ దేశాన్ని శాంతియుతంగా సమైక్యంచేయడానికి, అమెరికా కట్టుబడి ఉన్నదని ఆయన అన్నారు.

క్షామంటాంగ్ చైనా రక్షణకు మౌఖికంగా అమెరికా కట్టుబడి ఉన్నదని, తైవాన్ సముద్రప్రాంతంలో అమెరికా గత అనేక సంవత్సరాలుగా సైనిక బలప్రయోగాన్ని విసర్జించిందని ఆయన చెప్పుకున్నారు.

విదేశాలలోవున్న అమెరికా సైనికదళాలు గాని, సైనిక స్థావరాలుగాని ఆ దేశాలతో తాము జరుపుకొన్న సంఘటన, ఒప్పందాలకు లోబడే సమష్టి రక్షణనిమిత్తం ఉన్నాయని అధ్యక్షుడు జాన్‌సన్ పేర్కొన్నారు.

బలప్రయోగ వివాదాన్ని అమెరికా వ్యతిరేకిస్తుందని, వట్టి నమ్మకంగా ఏర్పడ్డ ప్రభుత్వాలపైన కమ్యూనిస్టు దేశాలు "విమోచనోద్యమాలను" నడపడం మానివేయాలని అధ్యక్షుడు జాన్‌సన్ అన్నారు.

'ఢాకాలో ప్రశాంతత

పాక్ ప్రభుత్వ ప్రకటన

ఢాకా, జనవరి 20

ఢాకా, నారాయణగంజ్‌లలో లూటీకి పాల్పడిందిన ఒక దుర్ఘటన మినహా, నిన్న పరిస్థితి ప్రశాంతంగా ఉన్నట్లు పాక్ ప్రభుత్వం నే డిక్కడ పత్రికా ప్రకటన చేసింది.

అయినా ఈ రెండునట్టణాలలోను భద్రత నిమిత్తం నేటి ఉదయం 4 గంటలనుండి 16 గంటలపాటు కర్ఫ్యూ తిరిగి ప్రవేశపెట్టబడింది.

లక్షమందికి నిరాశ్రయం

ఢాకా ప్రాంతంలో

ఢాకా, జనవరి 20

ఢాకా, నారాయణగంజ్, వాటి సమీపాన వున్న ప్రాంతాలలో జరిగిన అల్లర్ల సందర్భంగా దాదాపు లక్షమంది మైనారిటీ ప్రజలు తమ గృహాలు వీడి వివిధ సహాయక శిబిరాలలో తలదాచుకొన్నట్లు స్థానిక వార్తా పత్రికలు అనధికారంగా అందనా వేశాయి.

పురాతన ఢాకా నగరంలో ఈ నెల 14, 15, 16 తేదీలలో జరిగిన అల్లర్ల సందర్భంగా దాదాపు 95 శాతం మైనారిటీ కుటుంబాలు ప్రజల ఇండ్లకు నష్టం వాటిల్లిందని స్థానిక దిన పత్రిక 'ఇత్తేఫాక్' తెలియజేసింది.

కొన్ని గ్రామీణప్రాంతాలలో మైనారిటీ తెగల ఇండ్లు, దుకాణాలు మొత్తంగా కాల్చివేయబడ్డంగాని బాటిచేయ బడ్డంగాని జరిగిందని, ఎందరో ప్రజలు తుపబడ్డారని ఈపత్రిక పేర్కొన్నది.

దారికల పాతకాలపైనా, హాస్టళ్ళపైనా, నడుస్తున్న రైళ్ళపైనా దుండగులు దాడులుజరిపినట్లు మరో దినపత్రిక "పాకిస్తాన్ అబ్జర్వర్" పేర్కొన్నది.

అవినీతి నిరోధక కేంద్ర సంఘానికి అధ్యక్షుడు

మైసూరు హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ నిట్టూరు శ్రీనివాసరావు నియామకం

న్యూఢిల్లీ, జనవరి 20

అవినీతి నిరోధక కేంద్ర తనిఖీ సంఘానికి అధ్యక్షుడుగా మైసూరు హైకోర్టు మాజీప్రధాన న్యాయమూర్తి శ్రీ నిట్టూరు శ్రీనివాసరావును అధ్యక్షులుగా భారత ప్రభుత్వం నియమించినట్లు నేడిక్కడ అధికారిక్యా ప్రకటించారు.

అమెరికాలో 40 లక్షల మంది నిరుద్యోగులు

అమెరికా అధ్యక్షుడు జాన్సన్ ఆందోళన

వాషింగటన్, జనవరి 20

దేశఆర్థిక పరిస్థితి త్వరితగతిని పురోభివృద్ధి చెందుతున్నా, దేశంలోవున్న 40 లక్షల మంది నిరుద్యోగుల సమస్య మనం సాధించిన విజయాలపై పెద్ద మచ్చగా తయారయ్యిందని అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నేడిక్కడ చెప్పారు.

అమెరికా కాంగ్రెస్ ప్రతినిధులసభకు వార్షిక ఆర్థికపరిస్థితిపై ఇచ్చిన సందేశంలో జాన్సన్ ఈ విషయం చెప్పారు.

దేశంలో జరుగుతున్న కొత్త ఉత్పత్తి ప్రమాణాలు, సరిసాటేలేనివి అయిన హెచ్చరించారు.

"40 లక్షల నిరుద్యోగులూ, ఫ్యాక్టరీ కార్మికులలో 13 శాతం సోమరులూ ఉండటం సహించరాని విషయం. మనకున్న మనకు లన్నింటిని మనం సంపూర్ణంగా వినియోగించుకోగలమా లేదా అన్నదే మన ఆర్థిక విధానికి అగ్నిపరీక్ష" అన్నారు అధ్యక్షుడు జాన్సన్.

అయితే మనం ఈనాటికీ ఈ అగ్నిపరీక్ష తట్టుకోలేదని ఆయన అన్నారు.

సమష్టి విజ్ఞాపనకై భారత ప్రతిపాదన

మోసమట్టు పాక్ పత్రిక నీచారోపణ

రావల్పిండి, జనవరి 20

మైత్రి పామరస్యం, శాంతి సాధనలకై సయుక్తంగా విజ్ఞప్తిచేయాలని భారత రాష్ట్రపతి చేసిన ప్రతిపాదనను పాకిస్తాన్ ప్రభుత్వం ఏ మాత్రమూ పట్టించుకోలేదని పాకిస్తాన్ అధికారపార్టీ పత్రిక "పాకిస్తాన్ టైమ్స్" హితవు చెప్పింది.

పాక్ జాతీయ శాసనసభలో అధికారపక్ష ప్రధాన కార్యదర్శి అధ్యర్యాన ఈ పత్రిక వదుస్తోంది.

"పిలువని పేరంటం" అనే శీర్షికతో ఈ పత్రిక నేడొక సంపాదకీయం వ్రాస్తూ, అస్సాం తదితర పరిహద్దు రాష్ట్రాలనుండి నిర్దాక్షిణ్యంగా గెంటివేయబడుతున్న భారతీయ ముస్లింప్రజల దైన్యస్థితిపై దర్పించేందుకు మంత్రుల స్థాయిలో సమావేశం జరపడానికి భారతదేశాన్ని డిమాండ్ చేయాలని పాక్ ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

శాంతి సాధనకై సమష్టిగా విజ్ఞప్తి చేయాలన్న ప్రతిపాదనలో ఒకింతమోసం గర్భితంగా ఉన్నదని, పశ్చిమబెంగాల్‌లో శత్రుప్రవాహానికి పాకిస్తాన్, భారత దేశాలు రెండూ కారకులే నన్నట్లు ఈ ప్రతిపాదన భావమని ఈ సంపాదకీయం ఆరోపించింది. హజ్రత్‌బాల్ మసీదు నుండి పవిత్ర శరీరం అదృశ్యంకావడంతో ప్రజలలో అకస్మాత్తు కోపావేశాలు ప్రజ్వరిల్లడంవల్ల ఖాల్నాలో అల్లర్లు జరిగాయని, కలకత్తాలో జరిగిన దుష్టకాండ హిందూ ముస్లిమ్మదులచే ముందుగా వస్తువ్య మన్నాగం ప్రకారం జరిగిందని ఈ సంపాదకీయం ఆరోపించింది.

సమిష్టి విజ్ఞాపనకు వాస్తవమైన ప్రాతిపదికే లేదని, అందువల్ల తాను ప్రతిపాదన విరమిస్తానని ఉన్నదని, అది సంపూర్తిగా అనవసరమని ఈ పత్రిక వ్రాసింది.

"డాన్" పత్రికవ్యాఖ్య

అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ పంపిన సందేశానికి భారత రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ జవాబు పాకిస్తాన్ అధికారులకు "ఎంతో ఆశ్చర్యం" కలిగించిందంటూ కరాచీనుండి వెలువడే "డాన్" పత్రిక వ్యాఖ్యానించింది.

భారత రాష్ట్రపతి లేఖకు పాక్ ప్రభుత్వం సమాధానం తయారుచెస్తోందన్న ఒకటి, లేదా రెండు రోజుల్లో అది భారత ప్రభుత్వానికి పంపబడగలదని ఈ పత్రిక పేర్కొన్నది.

గురునానక్ బోధల ప్రాముఖ్యం

మంత్రి కబీర్ ప్రసంగం

కపుర్తలా, జనవరి 20

వర్తమాన ప్రపంచ పరివర్తనా దశలోనూ, అణుయుగంలోనూ శాంతి ప్రవక్త గురునానక్ బోధనలకు అత్యంత ప్రాముఖ్యత కలదని, కేంద్ర మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ నిన్న యిక్కడ చెప్పారు.

గురునానక్ 50 వ జయంతి పుర్వదిన సందర్భంగా యేర్పాటుయిన ఒక విద్యుద్దీపికి శ్రీ కబీర్ అధ్యక్షత వహించారు.

కేంద్ర ఆహార మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ ప్రసంగిస్తూ, గురునానక్ సర్వ మత సహిష్ణుతనూ, సమానతనూ బోధించారని చెప్పారు.

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్ గూడా యీ సభలో ప్రసంగించారు.

ఆస్పాలో అన్నిరకాల వస్త్రధర నూటికి 2½ పాళ్ళు పెంచారని అధికారయుతంగా తెలుస్తోంది. నియ్యం ధరకూడ ఇదే పద్ధతిలో కూడ పెంచవచ్చునని అభిజ్ఞుల భావం.

కాశ్మీర్‌పై తిరిగి భద్రతా సమితిలో పాక్ రగడ

బరాస, జనవరి 20

కాశ్మీర్ వివాదంపై తిరిగి భద్రతాసమితి చర్చించాలని పాకిస్తాన్ నేడు కోరింది. పాకిస్తాన్ ముఖ్య ప్రతినిధి మహమ్మద్ జఫరుల్లా ఖాన్ నే డిక్కడ అతి జరూరుగా జరిపిన పత్రికా గోష్ఠిలో ఈ విషయాన్ని ప్రకటించాడు.

(తొలివార్తలు మొదటిపేజీలో)

వివాదాస్పదమైన ప్రాంతాన్ని భారతదేశం తన భూభాగంలో కల్పుకోడానికి తీసుకుంటున్న చర్యలవల్ల ఏర్పడిన తీవ్ర పరిస్థితులను చర్చించేందుకు భద్రతాసమితిని సమావేశపరచాలని పాక్ విదేశాంగమంత్రి భుట్టో వ్రాసిన లేఖను పాక్ ప్రతినిధి భద్రతాసమితి అధ్యక్షునికి సభ్యులకు అందజేశారు.

జరుగనున్నదిగిన పత్రికా గోష్ఠిలో భారతీయ విలేకరులను నిలువలేదు.

పాక్ విదేశాంగమంత్రి భుట్టో, ఈ విషయమై పాకిస్తాన్ వాదాన్ని వినిపించడానికి న్యూయార్క్ వ్రాయనున్నని తెలుస్తూంది.

కాశ్మీర్ చోదాపై భద్రతా సమితి చేసిన తీర్మానాలను, భద్రతా సమితికి యిచ్చిన వాగ్దానాలను భారతదేశం ఉల్లంఘించకుండా వత్తిడి చేయడానికే తాము సమావేశాన్ని పిలుస్తున్నట్లు జఫ్రుల్లాఖాన్ తెలియజేశారు.

"కాశ్మీర్‌లో ఏర్పడుతున్న రాజ్యాంగ నిర్ణయసభ విలీనీకరణ గురించి ఒక నిర్ణయం చేయకుండా ఎవరూ అడ్డగించలేరనీ, అయితే అదే సమయంలో భద్రతాసమితి నిర్ణయాన్ని ఇదేమీ మార్చలేదనీ అన్నారు భారతదేశ ప్రతినిధిగా ఉన్న శ్రీ బి. ఎన్. రావు అచితమైన వాగ్దానం యిచ్చారు. ఆ తరువాత సమితి తీర్మానం చేసింది" అని జఫ్రుల్లాఖాన్ అన్నారు.

"ఈ వివాదానికి ఒకపరిష్కారం కనుగోవాలని కూడా ఇప్పుడీ విషయాన్ని భద్రతా సమితి చర్చకు తెస్తున్నాము"ని జఫ్రుల్లాఖాన్ అన్నారు.

రామనాథన్ కృష్ణన్‌కు పౌరసన్మానం

గుంటూరు, జనవరి 18

నేటి సాయంత్రం గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, ఆంధ్ర ప్రదేశ్ మంత్రివర్యులు శ్రీ రామదండ్రారెడ్డి, గౌ. శ్రీ ఎం. ఆర్. అప్పారావుగార్ల ఆధ్వర్యాన భారతీయ ప్రథమ పెన్షన్‌ను అందుకున్న అర్జున బిరుదుగ్రహీత శ్రీ క్రిష్ణన్‌కు పౌరసన్మానము జరిపింది.

నాగభూమి మంత్రివర్గం రాజీనామా

సూతన ప్రభుత్వం ఏర్పాటు నిమిత్తం

షిల్లాంగ్, జనవరి 20

నాగభూమి ముఖ్యమంత్రి శ్రీ షిలూ ఆవో, రాత్రంతా ఎన్నికలు ముగియడంతో, నేడు గవర్నరు శ్రీ విష్ణుసహాయకు తన మంత్రివర్గ ఎత్తులు రాజీనామా సమర్పించారు.

గవర్నరు రాజీనామాలను ఆమోదించారు. అయితే సూతన ప్రభుత్వం ఏర్పడేవరకు ప్రభుత్వాన్ని నిర్వహించవలసిందిగా ఆయన శ్రీ షిలూ ఆవోను కోరారు.

కొత్త మంత్రివర్గం ఈనెల 25 న ప్రమాణస్వీకారం చేస్తుంది

అధికార పక్షం ఈనెల 24 లోపుగా నాయకుణ్ణి ఎన్నుకొంటుంది.

భారత కళాకారులకు పాకిస్తాన్ అనుమతి నిరాకరణ

న్యూఢిల్లీ, జనవరి 20

భారత రిపబ్లిక్ దినోత్సవం సందర్భంలో కరాచీలో జరుగనున్న సాంస్కృతిక ప్రదర్శనల్లో పాల్గొనడానికి వెళ్ళనున్న కొంతమంది ప్రఖ్యాత కళాకారులకు పాకిస్తాన్ అనుమతి నివ్వ నిరాకరించింది.

భారత రిపబ్లిక్, స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంలో ప్రతిసంవత్సరం పాకిస్తాన్‌కు ప్రఖ్యాత భారతీయ కళాకారులు ప్రదర్శనలు యివ్వడానికి వెళ్లడం మామూలే.

క్రిందటి సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవానికికూడా పాకిస్తాన్ అనుమతి నిరాకరించింది. మొదట మంజూరుచేసిన విసా పత్రాలను ఆ తరువాత రద్దుచేసింది.

జనవరి 22 న పంచాయతీరాజ్ గోష్ఠి ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 20

జనవరి 22 న ఉదయపూర్‌లో ప్రారంభమయ్యే పంచాయతీరాజ్ జాతీయ గోష్ఠికి రాష్ట్రాల ముఖ్యమంత్రులు, అనేక మంది అధికార ప్రముఖులు, పార్లమెంటు సభ్యులు హాజరవుతారని తెలుస్తూంది.

కేంద్ర కమ్యూనిటీ డెవలప్‌మెంటు మంత్రిత్వశాఖ సహకారంతో అఖిలభారత పంచాయితీ పరిషత్ ఈ గోష్ఠిని ఏర్పాటు చేసింది.

బెంగుళూరు యంత్ర పరికరాల ఫ్యాక్టరీ పురోగతి

సంతృప్తికరమని ప్రకటన

బెంగుళూరు, జనవరి 20

ప్రభుత్వ రంగం ఆధ్వర్యం క్రింద ఉన్న సంస్థలలో బెంగుళూరు పట్టణాన్ని హిందూస్థాన్ యంత్రపరికరాల ఫ్యాక్టరీ ఒక్కటి మాత్రమే సమర్థవంతంగానూ, లాభసాటిగానూ వుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ గుర్తించింది.

ప్రభుత్వ రంగంలో నిర్వహింప బడుతున్న సంస్థల సామర్థ్యాన్ని పెంచడానికి,

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంఘాల గుర్తింపు సమస్య

కొత్త నిబంధనలు జారీ

న్యూఢిల్లీ, జనవరి 20

కేంద్రప్రభుత్వోద్యోగుల సంఘాల గుర్తింపు సమస్యపై నూతన నిబంధనలను ఆయా సమాఖ్యలకు కేంద్రప్రభుత్వం పంపించినట్లు తెలుస్తోంది.

సంయుక్త సంప్రతింపులకు నిర్బంధ మధ్యవర్తి తీర్పుల విషయమై ఏర్పాటు చేయాలనుకొన్న మూడు అంచేల వ్యవస్థ సందర్భంగా ఈ కొత్త నిబంధనలు తయారుచేశారు. కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంఘాలతో సంప్రతింపులు జరిపిన తరువాత అంతిమ నిర్ణయం చేస్తారు.

ఈ నిబంధనలను అమోదించిన సంఘాలనే గుర్తిస్తారని ఆ నిబంధనలలో ఉన్నట్లు బాగా తెలుస్తోంది. జాతీయ, రాష్ట్ర, ప్రాంతీయ స్థాయిలలో ఏర్పాటుచేసే కొన్ని శాఖలో గుర్తించబడిన సంఘాలకుమాత్రమే ప్రాతినిధ్యం యిస్తారు. ఉద్యోగులపనిని పరిష్కరించే సంబంధాల విషయం యీ కొన్నిశాఖల్లో చర్చిస్తారు.

రైల్వే, రక్షణ శాఖలలోని ఉద్యోగులు మినహా మిగిలిన అన్ని శాఖల ఉద్యోగులను పారిశ్రామికేతరవర్గంగా యీ కొత్త నిబంధనలలో పొందుపరిచారు. పారిశ్రామికేతర ఉద్యోగుల సంఘాల కార్యవర్గ సభ్యులుగా ఉద్యోగంలో ఉన్నవారుగాని, ఉద్యోగ విరమణ చేసినవారుగాని మాత్రమే ఉంటారు. రైల్వేలో గాని, రక్షణశాఖలోగాని యితరులు కార్యవర్గ సభ్యులుగా ఉండవచ్చు.

సంయుక్త సంప్రదింపుల యంత్రాంగం విషయంపై నేడు తంతి-తపాలాశాఖ ఉద్యోగుల జాతీయ సమాఖ్య ప్రతినిధులు, కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంఘ కాన్ఫెడరేషన్ ప్రతినిధులు కేంద్రకార్మికశాఖామంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీతో చర్చలు జరిపారు.

కార్మిక మంత్రి రైల్వే, రక్షణశాఖోద్యోగుల సంఘాలప్రతినిధులను త్వరలోనే కలుసుకుంటారనుకుంటున్నారు. తరువాత ప్రభుత్వం అన్ని సంఘాల ప్రతినిధుల సమావేశం జరిపి అంతిమ నిర్ణయం చేస్తుందని తెలుస్తోంది.

ఈ నాడు జరిగిన సంప్రదింపులలో కార్మిక శాఖ కార్యదర్శి శ్రీ పి. ఎం. మీనన్, హోం శాఖ ప్రత్యేకకార్యదర్శి శ్రీ ఎల్.పి. సింగ్‌గార్లు కూడా పాల్గొన్నారు. తంతి తపాలాశాఖ, ఇతర కేంద్రప్రభుత్వోద్యోగుల సంఘాల తరపున పన్నెండుమంది యీ సమావేశంలో పాల్గొన్నారు. శ్రీ పి. ఎస్. ఆర్. ఆంజనేయులు, శ్రీ ఎస్. మధుసూదన్‌గార్లు యీ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించారు.

ఈ పథకం జయప్రదం కావటానికి ఆడిట్ అకౌంట్స్ శాఖలతోకూడా కలిసి ప్రతి శాఖలోనూ ఒక గుర్తింపు సంఘం ఉండాలని మహామ్య ప్రతినిధులు కోరినట్లు తెలుస్తోంది. అన్ని అఖిల భారత సంఘాల ప్రతినిధులకు మూడు అంచలయంత్రాంగంలో ప్రాతినిధ్యం ఉండాలని సూచించినట్లు తెలుస్తోంది. సంయుక్త సంప్రదింపుల కౌన్సిళ్ళలో పాల్గొన జాతికి ఆర్థికంగాను యిచ్చా పూర్వకంగా పన్నెండు మానుకోవటం విషయమై ప్రభుత్వ ప్రతినిధులు, సమాఖ్యల ప్రతినిధుల మధ్య తరువాత జరిగే సమావేశంలో మరికొంత తర్జ జరుపుకోవలని తెలుస్తోంది.

పనామాలో అమెరికా సహాయ కార్యక్రమ పథకాల నిలుపుదల

వాషింగ్టన్, జనవరి 20

పనామా పరిస్థితిని ప్రభుత్వం ఆలోచిస్తున్న దృష్ట్యా పనామాలో అమెరికా సహాయ కార్యక్రమం ఎదకంక్రింద కొనసాగుతున్న కార్యక్రమం నిలిపివేయడం జరిగిందని అమెరికా ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

అమెరికా దౌత్యసిబ్బందిని తరిమివేసిన తరువాత ఉపసంహరించమని ఈ నెల 17 వ తేదీ పనామా ప్రభుత్వం చేసిన ప్రకటనతో ఈ సహాయ పథకాలపై పనామా పరిస్థితిని స్పష్టంచేయలేదని కూడ ఆ ప్రతినిధి అన్నారు.

వానిరెడ్డి సీతాపతిగారి ఆకస్మిక మృతికి సంతాపం

గుంటూరు, జనవరి 18

గోల్డన్ టుబాకో కంపెనీ జనరల్‌మేనేజరు, సంఘ సంస్కరణాభిలాషి శ్రీ వానిరెడ్డి సీతాపతిగారు కారు ప్రమాదంలో ఆకస్మికమరణము పొందినందుకు నేడు గుంటూరు చాంబర్ ఆఫ్ కామర్సు ఆఫీసులో జరిగిన ఇండియన్ టుబాకో ఆసోసియేషన్ సర్వసత్య సహకారసమావేశములో తమ గాఢసంతాపమును తెలుపుతూ తీర్మానించారు.

సమావేశంలో శ్రీయుతులు వై. కె. యస్. ప్రకాశరావు, ఎ. యస్. కృష్ణ, డి. యన్. మూర్తి, నాళం నరశింహారావుగారలు ప్రసంగించారు.

శ్రీ సీతాపతిగారి ఆకస్మిక మరణానికి సంతాపం తెలుపుతూ ఒక తీర్మానం, బాబూనేట్‌గారికి తగిలిన గాయములనుండి త్వరితముగా కోలుకోవాలని, పూర్తిగా ఆరోగ్యవంతులు కావాలని కోరుతూ మరొక తీర్మానమూ సమావేశములో చేశారు.

అంత్యక్రియలు

గుంటూరు పట్టణ కమ్యూనిస్టుపార్టీ కార్మిక నాయకులు శ్రీ కసివిశ్వనాథ నాగయ్య ఎం. ఎల్. ఎం. శ్రీ కె. మల్లయ్య లింగం, జి. సూర్యనారాయణ కంతేరులో జరిగిన శ్రీ వానిరెడ్డి సీతాపతిగారి అంత్యక్రియలకు హాజరైనారు. వారి భౌతిక కాయముపై శ్రీ నాగయ్యగారు పూలమాల ఉంచారు.

ఈ నెల 17 న జరిగిన గుంటూరు పట్టణ కమ్యూనిస్టు కమిటీ సమావేశములో శ్రీ సీతాపతిగారి ఆకస్మికమరణానికి తమగాఢ సంతాపాన్ని, వారి కుటుంబానికి పానుభూతులను అందజేస్తూ తీర్మానించారు.

4 వ ఆంధ్రప్రదేశ్ బాడ్‌మింటన్ పోటీలు

గుంటూరులో ఈ నెల 30 వ తేదీ నుండి ప్రారంభం

గుంటూరు జనవరి 20

స్థానిక శ్రీ వెంకటేశ్వరక్లబ్ సహాయ కార్యదర్శి శ్రీ నంబూరు సదానందపరబ్రహ్మమూర్తి ఈ క్రింది విధంగా విజ్ఞప్తి చేస్తున్నారు.

గత మూడు సంవత్సరాలుగా ఆదుగాంధ్రు ఇచ్చిన సహకారములతోను, పెద్దలు, శ్రేయోభిలాషులిచ్చిన సహాయ సహకారములతోను మేము నిర్విఘ్నంగా ఆసోటీలను విజయవంతం చేస్తూ, ఆ ఉత్సాహంతో, మేము మరల 4 వ ఆంధ్రప్రదేశ్ బాడ్‌మింటన్ పోటీలు, ఈనెల 30 వ తేదీనుండి గుంటూరులో ప్రారంభించదలచాము. ఈ పోటీలలో పాల్గొనువారికి వారిటిముం పేర్లను పంపుటకు తుది గడువు, 23 వ తేది. 23 వ తేదీ మధ్యాహ్నం 1 గంటకు డ్రా వేయబడుతుంది. తదుపరిచ్చిన టీములు అంగీకరింపబడవు. టీములపేర్లను జి. రామారావు, అరండల్‌పేట 10 వ లైను గుంటూరు-2 కు పంపవలసిందిగా మా, మేము తలపెట్టిన ఈ కార్యక్రమంలో ఎక్కువమంది పాల్గొంటూ వారి సహకారములు అందజేయవలసిందిగాను, అలాగే పెద్దలు, శ్రేయోభిలాషులు మాకు తగినవిధంగా తోడ్పడవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

చింతలపూడి పంచాయితీ ప్రకటన

చింతలపూడి పంచాయితీ పుంయోగం నిమిత్తము శ్రీ రైరెక్టరు అఫ్ ఎన్లిక్ హెల్తు వారిచే నిర్ణయింపబడిన స్పెసిఫికేషనులతో ఒక A. D V. రబ్బీరు కార్టు సప్లయిచేయుటకున్నూ, రు 4900/- లు ఎస్టిమేటుల మొత్తమగల 9 గ్రావెలురోడ్లు ఎసులు చేయుటకున్నూ సీలు చేయబడిన టెండర్లు చింతలపూడి పంచాయితీ ఎగ్జిక్యూటివు అధారిటిచే 4-2-1964 తేదీ సాయంకాలం 3 గంటల వరకు అందుకొనబడును. మరిన్ని సదరు తేదీ సాయంకాలము 4 గంటలకు తెరువబడును. వివరములు ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

చెల్లించవలసిన డిపాజిట్లు రబ్బీరు కార్టు రు. 50-00

రోడ్లు ఎసులు రు. 245-00

(Sd) మాదాసు వీరవెంకయ్య.
ఎగ్జిక్యూటివ్ అధారిటీ.

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా గన్నవరంతాలూకా ముస్తాబాద గ్రామపంచాయతి ఏరియాలో ఈ దిగువ పనులు చేయుటకు ది 20-1-1964 న బుధవారం సాయంత్రం 2 గంటలకు యీ పంచాయితీ ఆఫీసులో మీమచేసిన టెండర్లు స్వీకరించి, వెంటనే 3 గంటలకు తెరువబడును. వివరములు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పని వివరం	ఎస్టిమేటు	డిపాజిట్టు మొత్తం
1.	రామలింగేశ్వరస్వామివీధి సైడుగోడలు నిర్మాణము	రు 4,000	రు. 100
2.	డిటో కల్వర్టు నిర్మాణము	రు. 720	రు. 18
3.	ఆంకమ్మ బజారు కల్వర్టు నిర్మాణము	రు. 720	రు. 18
4.	పేదచెట్టి దొంకరోడ్డు కల్వర్టు నిర్మాణము	రు. 720	రు. 18
5.	సమితి స్కూలుబజారు కల్వర్టు నిర్మాణము	రు. 670	రు. 17½
6.	కురవలలోని బావి నిర్మాణము	రు. 3,200	రు. 80
7.	పేదమాలిశనవాడ బావి నిర్మాణము	రు. 2,000	రు. 50

మేచినేని వెంకటేశ్వరరావు.
ప్రెసిడెంటు & ఎగ్జిక్యూటివు ఆఫీసరు. ముస్తాబాద పంచాయితీ.

ఆహార ధాన్యాల ధరల అదుపు

వినిమయదార్ల సంఘాల ఏర్పాటుకు భారత్ సేవక సమాజ్ నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 20

రోజు రోజుకూ విపరీతంగా పెరిగిపోతున్న ఆహార వస్తువుల ధరలను అదుపులో పెట్టడానికి వ్యాపారస్తుల మీద వత్తిడి తెచ్చేనిమిత్తం ఢిల్లీ నగరంలోని ప్రతివీధిలోను వినిమయదార్ల సంఘాలను ఏర్పాటు చేసేందుకు కార్యక్రమం చేపట్టాలని భారత సేవక్ సమాజ్ ధరలవిభాగాన్ని దీనికుద్దేశించింది.

పెద్దయెత్తున వినిమయదార్ల సహకార సంఘాలు స్థాపించడంద్వారానూ, వినిమయదార్లకు ఒక పెద్దతిలో బోధించడం ద్వారానూ అత్యావసర సరకుల ధరలను సమర్థవంతంగా అదుపులో పెట్టడం సాధ్యమౌతుందని తమసమావేశం భావించింది.

ఈ ఆహార ధాన్యాల ధరలను అదుపులో పెట్టే కార్యక్రమాన్ని జయప్రదం చేయడాన్ని అఖిలభారత స్థాయిలో ఒక వినిమయదార్ల సంఘాన్ని యేర్పాటుచేయాలని భారత్ సేవక్ సమాజ్ ఆలోచిస్తూ వుంది.

అమెరికా విదేశాంగ విధానం లక్ష్యాలు

విజయవాడలో కాన్సుల్ జనరల్ ప్రసంగం

విజయవాడ, జనవరి 20

అమెరికా విదేశాంగ విధానం లక్ష్యాలను గురించి మద్రాసులోని అమెరికా కాన్సుల్ జనరల్ డాక్టర్ అల్‌ఫ్రెడ్ ఫ్రాంక్లిన్ నేటి సాయంత్రం యిచ్చిన ఒక సభలో ప్రసంగిస్తూ వివరించారు.

స్థానిక రోటరీక్లబ్, ప్రపంచ వ్యవహారాల భారతీయమండలి స్థానికశాఖల ఆధ్వర్యాన ఈ సభ ఏర్పాటుచేశారు.

రోటరీక్లబ్ అధ్యక్షులు శ్రీ జి. షాన్‌టాగ్ సభకు అధ్యక్షత వహించారు.

ప్రపంచ వ్యవహారాల స్థానికశాఖ ఉపాధ్యక్షులు శ్రీ ఎం. సత్యనారాయణ ముఖ్య అతిథిని పరిచయం చేశారు.

శ్రీ ఆర్. వి. రామచంద్రరావు బొంబాయిలో జరిగిన రోటరీక్లబ్ సమావేశాన్ని గురించి తెలియజేశారు.

అమెరికా అధ్యక్షుడు జాన్సన్ ఐక్యరాజ్య సమితిలో ప్రసంగిస్తున్న చిత్రాన్ని చూపించారు.

క్లబ్ కార్యదర్శి శ్రీ డి. ఎస్. దత్త వందన సమర్పణచేశారు.

సోషలిజంపై కాంగ్రెసు తీర్మానం

బూటకం ప్రేమ్ భాసిన్ విమర్శ

గయ, జనవరి 20

సోషలిజంపై భువనేశ్వర్ కాంగ్రెసు తీర్మానం అమాయక ప్రజలను గందరగోళపరచడానికి, తప్పు మార్గాన పట్టించేందుకు జరిగే ప్రయత్నం మినహా మరొకటి కాదని ప్రజాసోషలిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ ప్రేమ్ భాసిన్ ఈమధ్య ఇక్కడ జరిగిన పి. ఎస్. పి. కార్యకర్తల సభలో మాట్లాడుతూ అన్నారు.

1962 ఎన్నికల ప్రణాళిక వెనుక నున్న భావం కూడ ఇదేనని ఆయన కాంగ్రెసును విమర్శించారు.

సోషలిజాన్ని కాంగ్రెసు సాధిస్తుందనటానికి చెప్పుకోటానికి ఆ తీర్మానంలో ఏమీలేదని, కొన్నివిషయాలలో ఆ తీర్మానం అస్పష్టంగా ఉందని శ్రీ భాసిన్ అన్నారు. పి. యస్. పి. సోషలిస్టు పార్టీల విలీనీకరణపై డాక్టరు లోహియా చేసిన ప్రకటనను శ్రీ భాసిన్ ప్రస్తావిస్తూ, సోషలిస్టుపార్టీతో ఐక్యతకై పి. యస్. పి. చాల కుతూహలంగా ఉందని అన్నారు కాని, ఈ ఐక్యతను సాధించటానికి గాను జనసంఘం, స్వతంత్రపార్టీ, కమ్యూనిస్టుపార్టీల ఎడల సోషలిస్టుపార్టీ తన వైఖరిని పునర్విమర్శ చేసుకోవాలని ఆయనకోరారు.

భారతదేశంలో సోషలిజం లక్ష్యాన్ని ముందుకు తీసుకుపోవటానికి గాను ఈ ఐక్యతను పి. యస్. పి. వాంఛించుతున్నదని, ఐతే అభివృద్ధి నిరోధక శక్తులతోను, జాతీయ వ్యతిరేక శక్తులతోను పొత్తు పెట్టుకోవడంవల్ల యిది సాధింపబడదని ఆయనన్నారు.

ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్ష పదవిని శ్రీ అశోక్ మెహతా స్వీకరించినందువల్ల పి. యస్. పి. లో చీలికలు వచ్చే అవకాశం లేదని శ్రీ భాసిన్ అన్నారు. తన పరిస్థితిని పునరాలోచించుకొని, ప్రజాస్వామ్య పద్ధతిగా పార్టీ తీసుకొన్న నిర్ణయాన్ని శ్రీ అశోక్‌మెహతా అంగీకరించి, రాజీనామా చేయగలరనే నాకాశిస్తున్నట్లు శ్రీ భాసిన్ అన్నారు.

పి. యస్. పి. జాతీయ కార్యవర్గం తీసుకున్న నిర్ణయాన్ని త్రోసిపుచ్చి శ్రీ మెహతా రాజీనామా ఇవ్వని పక్షంలో ఆయనను పార్టీ నుండి బహిష్కరిస్తారా అన్న ప్రశ్నకు శ్రీ భాసిన్ సమాధానమివ్వలేదు.

పెరుగుతున్న పన్నులకు, అధిక ధరలకు అసమ్మతిని తెలిపి, పార్టీ నిర్మాణాన్ని ఎట్టిపం చెయవలసిందిగా పి. యస్. పి కార్యకర్తలకు శ్రీ భాసిన్ విజ్ఞప్తి చేశారు.

చైనా-జాంజిబార్ సంబంధాలు

పెకింగ్ జనవరి 21

తమ ప్రభుత్వం చైనాతో అత్యంత సన్నిహితమైన సంబంధాల నేర్పరచుకోగోరుతున్నదంటూ, జాంజిబార్ విప్లవ ప్రభుత్వ విదేశాంగమంత్రి అబ్దుల్ రహమాన్ మొహ్మద్ బాబు ఒకటివల చెప్పినట్లు నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

నదీజలాల వివాదం:

పరిష్కారానికి వ్యవధి అవసరమని డా॥ కె.ఎల్.రావు

బొంబాయి జనవరి 20

దీర్ఘ కాలంగా ఉన్న కృష్ణా గోదావరి నదీ జలాల అంతరాష్ట్రీయ వివాదం పరిష్కారానికి తనకున్న అభిప్రాయాలకు ఒక నిర్దిష్ట స్వరూపం యివ్వటానికి కొంత వ్యవధి అవసరమని కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి డాక్టర్ కె. ఎల్. రావు తెలియజేసినట్లు నేడిచ్చట తెలియవచ్చింది.

మహారాష్ట్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ ఎస్. వి. చావన్ గత వారంరోజులో ఢిల్లీలో డాక్టర్ రావుతో కలుసుకున్నారు. నేడిచ్చట శ్రీ చావన్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, తన అభిప్రాయాలకు నిర్దిష్ట స్వరూపం ఏర్పడిన తరువాత యీ విషయంపై మహారాష్ట్ర ప్రభుత్వంతో మరికొంత చర్చజరపటానికి డాక్టరు రావ్ అంగీకరించారని చెప్పారు.

మహారాష్ట్రకు కావాల్సిన విద్యుచ్ఛక్తి అవసరాలలో కొంత భాగాన్ని యివ్వటానికి ఆంధ్ర, మైసూరు ప్రభుత్వాలు బాధ్యత తీసుకోటానికి అంగీకరింపజేసేవిషయంపై డాక్టర్‌రావు ఆలోచిస్తున్నట్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. కె. నాయక్‌గత వారంలో పత్రికా విలేకరుల సమావేశంలో చెప్పారు. మహారాష్ట్రకు కావాల్సిన విద్యుచ్ఛక్తి తయారు చేసుకోవటానికి కావాల్సిన కృష్ణ నీటిని పట్టిమానికి మళ్ళింపటానికి అంగీకరించటమూ, లేక థర్మల్ స్టేషన్‌ద్వారాగానీ, అటమిక్ ద్వారాగానీ మహారాష్ట్రకు కావాల్సిన విద్యుచ్ఛక్తి తయారీకి అయ్యే ఖర్చులో కనమతు ఖర్చు భరించటానికిగాని ఈ రెండు రాష్ట్రాలు బాధ్యతవహించాల్సి ఉంటుంది.

భోపాల్‌లో సభలు ప్రదర్శనలపై నిషేదం

హిందూ మహాసభ చేపట్టిన కార్యక్రమం దృష్ట్యా

భోపాల్, జనవరి 20

భోపాల్ పట్టణంలో నేటి నుండి ఒకవారం రోజులపాటు, సభలు, ప్రదర్శనలు జరపడాన్ని నిషేధిస్తూ అడిషనల్ జిల్లా మాజిస్ట్రేటు నేడు ఉత్తర్వులు జారీచేశారు.

ఈ మధ్య భూపాల్ పాకిస్తాన్‌లోను, కలకత్తాలోను జరిగిన అల్లర్లను పురస్కరించుకొని హిందూ మహాసభ సభలను, ప్రదర్శనలను యేర్పాటు చేయాలనినిర్ణయించుకున్న దృష్ట్యా ఈ నిషేధ ఉత్తర్వు జారీచేయబడింది.

గ్వాలియర్ పట్టణంలో కూడ నిన్న యిలాంటి ఉత్తర్వునే జారీచేశారు. ఇక్కడ 6 గురు హిందూమహాసభ కార్యకర్తలను కూడా నిర్బంధంలోకి తీసుకున్నారు.

హిందూ మహాసభ జరపబడుతున్న 'హిందువులను సంరక్షించండి' అనే దినోత్సవాన్ని జరిపేట్టడానికి అవసరమైన భద్రతలు తీసుకొన వలసినదిగా మధ్యప్రదేశ్ ప్రభుత్వం జిల్లా అధికారులకు ఉత్తర్వులు జారీచేసింది.

హజరత్‌బాల్ మసీదునుండి పవిత్ర శిరోజాన్ని దొంగిలించిన దోషులపై తీసుకునే చర్యపై ప్రభుత్వనిర్ణయాన్ని పక్షంరోజులలో వెలువరిస్తారు.

పన్నుల భారం

(1 వ పేజీ తరువాయి)

మూలంగా ఆర్థిక విధానంలో సంక్షోభస్థితి ఏర్పడిందనీ, ఋణాలు దొరకటం కష్టసాధ్యమైనందున వడ్డీ రేటు విపరీతంగా పెరిగిపోయిందనీ శ్రీ రావు తెలియజేశారు.

అయితే 1963 సంవత్సరంలో ధరలు పెరగటం ప్రారంభించేసరికి వ్యాపారవర్గాలలోని నిరుత్సాహం పోయిందనీ, జీవనవ్యయ ప్రమాణం సాధారణమూ విపరీతంగా పెరగిందనీ చెప్పారు. ధరలు విపరీతంగా పెరగటం కూడా 1963 సంవత్సరంలో ఒక ప్రత్యేక విషయమనికూడా చెప్పారు. ఇబేలలికాలంలో జీవనవ్యయ ప్రమాణం యింతవరుగులు పెరుగుతూ పెరగటం మరేప్పుడూ జరగలేదన్నాడు.

ఆర్థికరంగంలో యింత నిరుత్సాహ వాతావరణం ఉన్నప్పటికీ, 1963 సంవత్సరంలో అంతకుముందు సంవత్సరాలకంటే అభివృద్ధి పథకాలకు, రక్షణకు పెట్టిన ఖర్చు పెరిగినందుకు సంతోషం వ్యక్తపరిచారు.

మాజీ రక్షణ శాఖామంత్రి శ్రీ కృష్ణమేనన్ ప్రసంగిస్తూ, వాయిస్ ఆఫ్ అమెరికా పథకం నిరమించుకోవటం సరియైనదేనని, దీని మూలంగానే సరిహద్దు దేశాలలో మనదేశం పట్ల అపనమ్మకం ఏర్పడిందనీ తెలియజేశారు.

ఆకాశగోడుగు పథకాన్ని వ్యతిరేకించి, విమాన ప్రదర్శనలు అంగీకరించటం, విదేశాలతో మనదేశం వ్యవహరించే విధానాలలో కొత్త దృక్పథానికి చిహ్నమన్నారు.

వాయిస్ ఆఫ్ అమెరికా ఒడంబడికను అంగీకరించటమంటే మన దేశంలో సైనిక స్థావరంను ఏర్పాటుచేసిన దానితో సమానమనీ, భారతదేశ జాతీయ స్వాతంత్ర్యాన్ని అతిక్రమించటమే నన్నారు.

అధ్యక్షులు శ్రీ దాసప్ప మాట్లాడుతూ కామరాజ్ పథకం వలన మంచి జరిగిందే చేకూరిందన్నారు.

అస్సాంకు విజిలెన్సు కమిషన్

గౌహతి, జనవరి 20

కేంద్రవిజిలెన్సు కమిషన్ ఏర్పాటు చేసిన పద్ధతులపై రాష్ట్ర విజిలెన్సు కమిషన్‌ను ఏర్పాటుచేయటానికి అస్సాం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఈవిషయాన్ని పత్రికావిలేకరులకు చెబుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బి. పాలిహా, అధికార, అనధికార స్థానాలలో ఉన్న అవినీతిని గురించి యీ కమిషన్ విచారిస్తుందని చెప్పారు.

రాష్ట్ర అవినీతి నిరోధక సంఘాన్నికూడా విస్తృత పరుస్తామని శ్రీ పాలిహా చెప్పారు. రాష్ట్ర కమిషన్‌కు అధికత్వం వహించటానికి ఎదవీ విరమణచేసిన న్యాయాధిపతిని యివ్వమని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరిందనికూడా చెప్పారు.

కార్మిక వివాదాల పరిష్కారం

సత్వరం జరగాలి

కేరళ కమ్యూనిస్టు సమితి తీర్మానం

త్రిచూర్, జనవరి 20

కేరళ సీటి రవాణా కార్పొరేషన్‌లోని కార్మిక వివాదాన్ని పరిష్కరించేందుకై సత్వర చర్యలు తీసుకోవలసిందిగా ఇక్కడ సమావేశమవుతున్న కేరళ కమ్యూనిస్టుపార్టీ సమితి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

గ్రాట్యుటీ, బోనసు, మాజీ లేబరు కమిషనరు ఎన్నికను అమలుజరపవలసినదిగా జనవరి 13 నుండి ఇద్దరు కార్మికనాయకులు నిరాహార వ్రతం ప్రారంభించారు.

అదే విధంగా కన్నమూర్ జిల్లాలోని బీడీ పరిశ్రమలో వివాదాన్నికూడ ప్రభుత్వం జోక్యంచేసుకొని పరిష్కరించాలని మరొక తీర్మానంలో సమితి అభ్యర్థించింది. ఈ కార్మికుల సంఖ్య 25 వేలని, ఇందులో జి. ఎస్. టి. యు. సి., ఎ. ఐ. టి. యు. సి., హెచ్. ఎం. ఎస్. సంఘాలకు చెందిన కార్మికులు కూడ ఉన్నారని ఆ సమితి తెలిపింది. జనవరి 15 నుండి వేతనాల పెంపుదలకై వీరు సమ్మె చేస్తున్నారు.

మధ్య తిరువాన్కూర్‌లోని తిరువెళ్ళవద్ద విద్యార్థులపై పోలీసులు జరిపిన దాడికి సమితి తన తీవ్ర అభ్యంతరాన్ని తెలిపింది.

అకాలీగ్రూపుల సంప్రతింపుల వైఫల్యం

అమృతసర్, జనవరి 21

మాస్టర్ తారాసింగ్, సంత్ ఫతేసింగ్ నాయకత్వాన ప్రత్యర్థులుగా ఏర్పడి పనిచేస్తున్న ఉభయ అకాలీ గ్రూపులను సమైక్యపరచేటందుకు నిన్న ఇక్కడ జరిగిన సంప్రతింపులు విఫలమైనాయి.

ఉభయపక్షాల మధ్య నిన్న స్థానిక స్వర్ణదేవాలయంలో రెండుగంటలపాటు యీ సంప్రతింపులు జరిగాయి. పరస్పర ఆరోపణలతో సమావేశం ముగిసింది.

సమావేశం అనంతరం గూడా, ఉభయపక్షాల నాయకులు వేరు వేరుగా పత్రికలవారినీ తమ అనుచరులనూ సమావేశపరచి, సంప్రతింపుల విఫలతకు ఎదుటపక్షం వారిదే బాధ్యత అంటూ ప్రకటనలు చేశారు.

ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు సంస్థ

సభ్యుల నియామకం

హైదరాబాద్, జనవరి 21

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ సభ్యులుగా యీ క్రింది వారిని నియమిస్తూ నిన్న యిక్కడ అధికారదీక్షా ప్రకటించింది.

వైస్ అడ్మిరల్ ఆర్. డి. కటారి (చైర్మన్), ఆంధ్రప్రదేశ్ హైవేస్ చీఫ్ యింజనీర్, రాష్ట్ర ప్రభుత్వ హోంశాఖ (ట్రాన్స్‌పోర్టు) కార్యదర్శి అధికార సభ్యులు.

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శి శ్రీ కె. చొక్కారావు, శ్రీ దాసీనీడు (గాననసభ్యులు), శ్రీ కె. విజయభాస్కర్‌రెడ్డి (అడ్వకేట్), శ్రీ బి. కె. నెహ్రూ (వకీల్ సుల్తాన్ టుబాకోకంపెనీ), శ్రీ టి. యస్. గిజీలుజాన్.

రైల్వే కార్మికులకు తాత్కాలిక సహాయం

జీవనవ్యయానికి అనుగుణంగా లేని ప్రభుత్వ సూచనకు ఫెడరేషన్ తిరస్కృతి

న్యూఢిల్లీ, జనవరి 20

దేశంలో ధరల పెరుగుదల కనుగుణంగా పాక్షికనష్టదాటు చేయటానికి కేంద్ర ప్రభుత్వం చేసిన తాత్కాలికపు సహాయ సూచనను అఖిల భారత రైల్వే కార్మిక సమాఖ్య పూర్తిగా తిరస్కరించింది.

సమాఖ్య ప్రతినిధులు, యితర కార్మిక సంఘాల ప్రతినిధులు గతవారంలో కేంద్ర ప్రభుత్వ అధికారులతో సంప్రదింపులు జరిపారు. సమాఖ్య ప్రతినిధి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ప్రభుత్వం చేసిన సూచన, 1961 సంవత్సరపు వినిమయ వస్తువుల ధరల సూచికలో సర్దుబాటుకాని వస్తువులకే సంబంధించినదని చెప్పారు. అంతకుమించి మరే సూచనాలేదనీ, అధికజీవనవ్యయం విషయం ఆలోచించలేదని కూడా ప్రభుత్వం చెప్పిందని ఆ ప్రతినిధి తెలియజేశారు.

వినిమయ వస్తువుల ధరల సూచీ తయారు చేసే విధానం తప్పుదనీ, అందువలన దానిని పునః పరిశీలనచేయాలనీప్రభుత్వాన్ని కోరినట్లు ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీమతి మణిబెన్‌కారా తెలియజేశారు. ఈ విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వం ఒక కమిటీని వేసి పునఃపరిశీలన చేయించిందనీ, వినిమయ వస్తువుల ధర సూచిని సగటున 29 పాయింట్లు పెరిగినట్లు ఆ కమిటీ అందనా వేసిందనీ, అంటే దేశం మొత్తంమీద 8 పాయింట్లపెరుగుదలకు సమానమని ఆమె చెప్పారు.

ఫిబ్రవరి 10 వ తేదీ నుంచి 16 వ తేదీ వరకు "కరువు భత్యం వారం" జరపాలని పిలుపిచ్చి రైల్వే కార్మికులను కోరుతూ ఫెడరేషన్ కార్యవర్గం తీర్మానించింది. ఫిబ్రవరి 19 వ తేదీన పార్లమెంటు ఎదుట రైల్వే కార్మికుల ప్రదర్శనం జరపాలని కూడా నిర్ణయించింది.

చైనాతో ఫ్రాన్సు దౌత్య సంబంధాలు

మరో పదిరోజుల్లో

వాషింగ్టన్, జనవరి 20

ఫ్రాన్సు చైనాతో దౌత్య సంబంధాలను వచ్చే పది రోజుల్లోనే యేర్పాటు చేసుకుంటుదని నేడిక్కడదౌత్య వర్గాలు తెలియజేశాయి.

చైనాతో దౌత్య సంబంధాలు నెలకొల్పుకోవడం మంచిదిగాదని అమెరికా వ్యతిరేకించినప్పటికీ, ఫ్రాన్సు తీసుకున్న ఈ నిర్ణయంపై ఈ నెల 31 వ తేదీన జరగబోయే పత్రికా సమావేశంలో ప్రెంచి అధ్యక్షుడు డీగాల్ వ్యాఖ్యానిస్తారని కూడ ఈ వర్గాలు తెలియజేశాయి.

ఆందోళన

(2 వ పేజీ తరువాయి)

గంగాసింగ్, అబ్దుల్ హక్‌లు ఉపన్యసించారు.

జనవరి 12 నం సున్నపురాయి గని కార్మికులు ప్రదర్శన చేశారు. ఆ సాయంకాలం జరిగిన సభలో శ్రీ సి. ఆర్. కృష్ణ, శ్రీ ప్రకాష్ రాయ్, శ్రీ ఎస్. ఎస్. నాయర్, శ్రీ పందత్ దత్రప్పర్తి గారలు ప్రసంగించారు.

కోర్కెలదినాన్ని జయప్రదం కాకుండా నిరోధించేందుకుగాను ఆదివారం అయినప్పటికి జనవరి 13 న రాజనందగోన్ ఫ్యాక్టరీ యజమానులు తమ మిల్లులను తెరవాడు. అంతమాత్రమే కాదు, జనవరి 12 న బీడీకార్మికులు సమ్మెచేసి, పట్టణంలోని జపుళి కార్మికులు ఇతర కార్మిక సంఘాలతో కలసి జాతీయ కోర్కెలదినాన్ని జరిపారు.

రాయపూర్ : పట్టణంలో ఎ. ఐ. టి. యు. సి. కి అనుబంధించబడ్డ కార్మికసంఘాలన్నీ జనవరి 12 న పెద్దప్రదర్శన చేసాయి. ఆ తరువాత జరిగిన బహిరంగసభ శ్రీ ఎస్. కె. పట్కర్, శ్రీ మధులిమెయ్‌గుప్తాలు బహిరంగ సభలో ప్రసంగించారు.

పూనా : బొంబాయి కార్మిక మహాసభ నిర్ణయాలను వివరించేందుకు, కోర్కెల ప్రణాళికను అమోదింప చేసేందుకు పూనాలో జాతీయ కోర్కెల వారోత్సవం పెద్దఎత్తున జరిపారు. జనవరి 5 న జరిగిన ట్రేడ్‌యూనియన్ కార్యకర్తల మహాసభకు 500మంది హాజరయ